తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital


Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

2-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 90 పేజీలు: 10+4 వెల: 6.50











ఢిల్లీలో గురువారం ఎపిజె అబ్దుల్ కలాం వర్సిటీలో యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్ రచించిన 'చునౌతియా ముఝే పసంద్ హై' పుస్తకాన్ని ఆవిష్కరించి, బుక్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# సిఐడి కస్టడీకి రాజ్ కసిరెడ్డి

>> కసిరెడ్డి తప్పించుకుని తిరిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులోనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత అక్కడి నుంచి విజయవాడకు తీసుకువచ్చి రాత్రంతా కూడా సిట్ అధికారులు విచారణ జరిపారు. ఆపై తెల్లారి కూడా మరోసారి కసిరెడ్డిని విచారించారు సిట్ అధికారులు. ఈ సందర్భంగా పలు కీలక సమాచారం రాబట్టినట్లు సమాచారం. ఈ కేసులో సిట్ సేకరించిన పలు ఆధారాలు, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి విచారణలో చెప్పిన సమాచారంతో సిట్ అధికారులు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. అయితే తొలుత అధికారులకు కేసిరెడ్డి సహకరించలేదని తెలుస్తోంది.
రెండో విడత విచారణలో కొన్ని ఆధారాలతో సిట్ అధికారులు ప్రశ్నించగా.. కొన్నింటికి సమాధానాలు చెప్పగా.. మరి కొన్నింటికి తనకు సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. సిట్ విచారణ అనంతరం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో కసిరెడ్డి వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచారు. కసిరెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది కోర్టు. ఇక ఈకేసులో ముందస్తు బెయిల్ కోసం రాజ్ కసిరెడ్డి హైకోర్టును ఆశ్రయిం చారు. అయితే అక్కడ కూడా ఆయనకు నిరాశే ఎదురైంది. కసిరెడ్డి పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

# నిలిచిపోయిన మీ సేవలు

>> లరిగేలా ఈ సేవల చుట్టూ తిరుగుతున్నారుసమస్య ఏంటో తెలియదంటున్న నిర్వాహకులు బయోమెట్రిక్ సర్వర్‌లో లోపాలు తలెత్తాయని, అప్‌డేట్ చేసే పనిలో యంత్రాంగం నిమగ్నం అయినట్టుగా అంచనా వేసుకోవడం తప్ప ఎవరూ సమాచారం ఇవ్వడంలేదని దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతున్నారు. అప్లికేషన్ డేటా ఎంటర్ చేసిన తర్వాత ఎర్రర్ వస్తోందని ఒక్కొక్క అప్లికేషన్ ఎన్నిసార్లు డేటా ఎంట్రీ చేయమంటారని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సర్వీసును మీసేవకు అనుసంధానించిన అధికారులు సమస్య ఏమిటో చెప్పకపోవడంతో దరఖాస్తుదారులతో చీవాట్లు పడాల్సి వస్తోందని నిర్వాహకులు చెబుతున్నారు.

## మాజీమంత్రి విడదల రజని మరిదిపై ఎసిబి విచారణ

**విజయవాడ,మే 1,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి విడదల రజని మరిది గోపీని ఎసిబి అధికారులు కస్టడీకి తీసుకున్నారు. అంతకు ముందు విజయవాడ జిజిహెచ్‌లో ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం గొల్ల పూడిలోని ఎసిబి కార్యాలయంలో అధికారులు విచారిస్తున్నారు. జగన్‌ప్రభుత్వ హయాంలో పల్నాడు జిల్లా యడ్లపాడు లోని శ్రీలక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి డబ్బు వసూలు చేశారని ఆరోపిస్తూ ఆయన్ను హైదరాబాద్‌లో ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. ఈకేసుకు సంబంధించి గురు, శుక్రవారాల్లో వివిధ అంశాలపై ప్రశ్నించను న్నారు. గోపిని ఉదయం 8నుండి సాయంత్రం 6 గంటల వరకు విచారించేందుకు ఇటీవల ఎసిబి కోర్టు అనుమతినిచ్చింది. న్యాయవాదులతో 3,4 సార్లు మాట్లాడేందుకు అవకాశం కల్పించింది. ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లాజైలులో రిమాండ్‌ఖైదీగా ఉన్నారు.

## హబ్‌గా భారత్

>> సమ్మిట్ వేవ్స్‌ను మోడీ ప్రారంభిం చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రియేటర్లు, స్టార్టప్‌లు, ఇండస్ట్రీ లీడర్లు, పాలసీ మేకర్లను ఒకచోట చేర్చడం ద్వారా భారత్‌ను మీడియా, వినోదం డిజిటల్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఉంచడం వేవ్స్ లక్ష్యమని మోదీ చెప్పారు. సామాజిక మాధ్యమాలు, ఓటీటీల్లో అసభ్య కంటెంట్‌ను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని, సమాజంలో సృజనాత్మకమైన బాధ్య తలు కలిగి ఉండటం ముఖ్యమన్నారు. మనుషులు రోబోల్లా మారకూడదని హితవు పలికిన ప్రధాని, మానవ సమాజ సున్నిత త్వాన్ని కాపాడాల్సిన అవసరాన్ని నొక్కిచె ప్పారు. మారుతున్న సాంకేతికతతో స్క్రీన్ పరి మాణం మినీగా మారుతున్నప్పటికీ భారత దేశంకథలు మెగాగామారుతున్నాయని ఆయన అన్నారు. వందల కోట్లకు పైగా కథలకు నిలయం. గత శతాబ్ధకాలంగా ప్రపంచంలోని నలుమూలలా భారతదేశానికి ప్రాచుర్యాన్ని వ్యాప్తి చేయడంలో భారతీయ సినిమా విజయవంతమైంది.



మేడే సందర్భంగా ఢిల్లీలో మహిళా కార్మికులతో కలిసి నినాదాలు చేస్తున్న ఢిల్లీ సిఎం రేఖా గుప్తా, బిజెపి ఎంపి బాన్సురీ స్వరాజ్ తదితరులు

# ఓటర్ల జాబితా లింకు

>> వెల్లడించింది. దీని వల్ల మరణించిన వ్యక్తుల పేర్లను వెంటనే తొలగించడం ద్వారా ఓటర్ల జాబితా యొక్క సమగ్రతను గణనీయంగా పెంచుతుందని భావిస్తున్నారు. ఎన్నికల నింబధనలు 1960, జనన, మరణాల నమోదు చట్టం 1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది.

**ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా..!**

ఇది మాత్రమే కాకుండా ఓటింగ్ అనుభవాన్ని మెరుగు పరచడానికి, కమిషన్ ఓటరు సమాచార చీటీని మరింత ఫ్రెండ్లీగా మార్చడానికి పునఃరూపకల్పన చేసింది. ముఖ్యంగా ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్ ను మార్చాలని కూడా ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు కూడా తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతో పాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలు ఉంటుంది. దీంతోపాటు బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.

# ఆదాయం

>> 56కోట్ల రూపా యలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసుల వెంకన్నకు రానున్న మూడు నాలుగు నెలలు వేసవిసెలవుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందనేది కూడా కీలకమే. వేసవిసెలవులు ఆరంభంతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతో స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. గత నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.43లక్షల మంది వరకు చేరింది. ఏప్రిల్ నెల 20న 82,746మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 19న 78,821మందికి, 13న 79,100మందికి, ఏప్రిల్ 5న 78,496మంది, 6న 72,960మంది, 26న 82,811మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 70వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేసుకున్నారు. గతంకంటే ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ సాఫీగా ఉండటం, తోపులాట లేకుండా సామాన్యభక్తులకు జయవిజయుల వరకే ప్రశాంతంగా వెంకన్నను దర్శించుకునేలా ఆలయ అధికారులు చూస్తుండటం ప్రత్యేకత. కాగా గత ఏడాది ఏప్రిల్‌లో 101కోట్ల రూపాయలు హుండీ ఆదాయం లభించింది.

# పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

>> క్షలు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం ఎనిమిదిన్నర గంటలకే చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్ తో కలుపుకొని 9:45 నిమిషాలవరకు మాత్రమే అనుమతి ఇస్తారని అన్నారు. వారికి సంబంధించిన గుర్తింపు కార్డులతో హాజరు కావాలన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని,144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు.

# ప్రజలు గర్వపడేలా 'అమరావతి' నిర్మాణం

>> స్వయం ఆధారిత ప్రాజెక్టున్న సిఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పారు. సాక్షి మీడియాలో వచ్చేవి ఎప్పుడూ తప్పుడు వార్తలేనన్న చంద్రబాబు, వైఎస్సార్సీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు.
తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మే 2న జరగుతున్న అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజధానిలో చేపట్టే 49 వేల కోట్ల పనులకు మోడీ శంకుస్థాపన చేస్తారని ముఖ్యమంత్రి వెల్లడించారు. వీటితో పాటు వర్చువల్ విధానంలో రాష్ట్రంలో డిఆర్డీవో, డిప్లీట్, ఎన్‌హైఐ, రైల్వేస్‌కు సంబంధించి 57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మోడీ చేతుల మీదుగా జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర విజన్2047 రూపొందించుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించామన్న చంద్రబాబు, రాష్ట్ర భవిష్యత్ కోసం రైతులు భూములు ఇచ్చారని కొనియాడారు. కేంద్రం సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఎడిబి రుణం ఇచ్చాయని గుర్తు చేశారు. కర్నాటక వాళ్లు మా బెంగళూరు, తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, తమిళనాడు వాసులు మా చెన్నై అని అని ఎలా చెప్పుకుంటారో, మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిలో టిడిపి పాత్ర చెరగనిదన్న చంద్రబాబు, హైదరాబాద్ వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తోందని వివరించారు. కష్టపడ్డ కార్యకర్తలను గుర్తిస్తూ నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యానని గుర్తు చేశారు. పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్న ఆయన, ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. మెడ మీద కత్తి పెట్టినా పార్టీ జెండా వదలని కార్యకర్తలకే తన ప్రాధాన్యమని స్పష్టం చేశారు. కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఏ నాయకుడూ వ్యవహరించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. తాను ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, కార్యకర్తలకు కూడా అంతే ఇస్తానని స్పష్టం చేశారు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందామన్న చంద్రబాబు, ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలని పిలుపునిచ్చారు. రాజధాని పునఃప్రారంభ వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి రావాలంటూ భూములిచ్చిన అమరావతి రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఉండవల్లిలోని తన నివాసంలో అమరావతి అన్నదాతలతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశం వీరి మధ్య చర్చకు రాగా 2024 వరకు రెండు రాష్ట్రాలకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉందని, ఇప్పుడు ఆ ఇబ్బంది లేదని ముఖ్యమంత్రి అన్నట్టు రైతులు తెలిపారు.
అమరావతిలోనూ భవిష్యత్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియాల నిర్మాణాలకు మరికొంత భూమి అవసరమవుతుందని దీనికి అనుగుణంగా అదనంగా భూసమీకరణ చేస్తున్నట్టు సిఎం వారికి తెలిపారు. స్వచ్ఛందంగా భూములిచ్చిన రాజధాని రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదని చంద్రబాబు భరోసానిచ్చారు. అన్నదాతలకు తనకు మధ్య దూరం ఉండదని వారి ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదని హామీ ఇచ్చారు.
భవిష్యత్‌లో కృష్ణా నదిపై మరో మూడునాలుగు వంతెనలు, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయని చంద్రబాబు వివరించారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా ఓ స్మారకాన్ని నిర్మించాలని కోరగా శాతవాహనుల నుంచి అమరావతి ఉద్యమం వరకూ ప్రతి విషయాన్ని, పరిణామాన్ని క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధాని పరిధిలోని గ్రామాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలులేని వారికి పట్టాలివ్వాలని కోరగా త్వరలోనే ఇళ్ల పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టున్న సీఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చంద్రబాబు, చెప్పారు.ఎరాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్మని సీఎం స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని వెల్లడించారు. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయననారు. భోగాపురం విమానశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నామన్నారు. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ 5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుందని వివరించారు. విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరా భూమిని కోటి 50 లక్షలకు కేటాయిస్తే 99 పైసలకే ఇచ్చామని వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలిపి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. వైఎస్సార్సీపీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు. వైన్, మైన్, శాండ్, ల్యాండ్ ఇలా అన్నింటిలోనూ దోచుకున్నారని దుయ్యబట్టారు. అమరావతిలో అభివృద్ధి మొదలైంది, ఇక అమరావతి అన్‌స్టాపబుల్‌గా ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతితో పాటు ఏపీ అభివృద్ధిపైనా దృష్టి సారించామన్నారు. విశాఖలో ఆర్సెలర్ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. విశాఖ అత్యధిక ఉక్కు తయారు కేంద్రంగా మారుతుందన్నారు. తిరుపతిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతపురం, కర్నూలు జిల్లాలను కలిపి నాలెడ్జ్ హబ్‌గా మారుస్తామన్నారు. మేకిన్ ఇండియా ద్వారా 500 బిలియన్ డాలర్ల తయారీ పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. డ్రోన్ రంగం ప్రాధాన్యత గుర్తించి ఓర్వకల్లులో డ్రోన్ సిటి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లులో శాటిలైట్ లాంచింగ్ కోసం ఏర్పాట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# రామ్‌లల్లాను దర్శించుకున్న హనుమాన్‌గఢీ ప్రధాన పూజారి

**అయోధ్య,మే 1:** పురాతన సంప్రదాయాన్ని పక్కనపెట్టి అయోధ్యలో కొలువైన రాముడిని దర్శించుకున్నారు హనుమాన్ గఢీ ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్. బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా రాంలల్లాను దర్శించుకోవడానికి ఆయన ఊరేగింపుగా రామాలయానికి వెళ్లారు. ఈ వేడుకలో ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు భాగమయ్యాయి. ప్రధాన అర్చకుడి వెంట నాగ సాధువులు, వారి శిష్యులు, భక్తులు ఉన్నారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు సరయూ నది తీరానికి చేరుకుని, అక్కడ పుణ్యస్నానాలు ఆచరించిన మహంత్ ప్రేమ్ దాస్ నదిలో క్షీరాభిషేకం చేసి, 11 మీటర్ల పొడవైన వస్త్రాన్ని అందులో విడిచిపెట్టారు. అనంతరం అయోధ్యకు ఊరేగింపుగా చేరుకున్నారు. మహంత్ ప్రేమ్ దాస్ శోభా యాత్ర రామ్ పథ్ మీదుగా రామాలయ ప్రాంగణానికి చేరుకుని పూజలు చేశారు.
బాలరాముడికి 56 రకాల వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. అంతకుముందు సరయూ నదిలో పుణ్య స్నానమాచరించిన తర్వాత నాగ సాధువులతో కలిసి ఇటీవలే పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన పర్యటకుల మృతికి నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అదే సమయంలో బాబ్రీ మసీదుకు చెందిన ఇక్బాల్ అన్సారీ రామమందిరం గేటు నంబర్ 3 వద్ద మహంత్ ప్రేమ్ దాస్‌కు స్వాగతం పలికారు. చరిత్రలో తొలిసారిగా హనుమాన్ గఢీ ఆలయ మహంత్ అయోధ్య రామయ్య దర్శనానికి వస్తున్నారని తెలిపారు. అయోధ్యలో సంప్రదాయం ప్రకారం ఆయన్ను స్వాగతించామని వెల్లడించారు. హనుమాన్ గఢీ ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్ అయోధ్య పర్యటన నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.
జిల్లా మేజిస్ట్రేట్ నిఖిల్ కుమార్, ఎస్ ఎస్పీ రాజ్కరణ్ నయ్యర్, ఇతర అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు. సరయూ నదిలో మహంత్ పుణ్యస్నానమాచరించిన తర్వాత రామాలయానికి ఊరేగింపుగా వెళ్లారని, భక్తులను మరొక మార్గం గుండా తరలించామని ఎస్ఎస్పీ రాజ్ కరణ్ తెలిపారు. ఊరేగింపు కారణంగా ఎవరికీ ఇబ్బందులు తలెత్తుకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అయోధ్యలో ఉన్న హనుమాన్ గఢీ దేవాలయం దాదాపు 32 ఎకరాల్లో విస్తీర్ణంలో ఉంది. శతాబ్దాలుగా వస్తున్న ఆచారాల ప్రకారం ఆలయ అధిపతి (గద్దీ నషీన్) జీవితాంతం మందిర ప్రాంగణం నుంచి బయటకు వెళ్లరు. 18వ శతాబ్దంలో ఆలయ స్థాపనతో మొదలైన ఈ సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. అయితే ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్ ఇటీవల రామాలయాన్ని దర్శిం చాలనే కోరికను వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని నిర్వాణి అఖాడా దృష్టికి తీసుకెళ్లగా అక్కడి సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో మహంత్ ప్రేమ్ దాస్ 288 ఏళ్ల ఆచారాన్ని పక్కన పెట్టి అయోధ్య రామయ్యను దర్శించుకున్నారు

## వారం - వర్జ్యం

తేది : 02-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
పంచమి ఉ.9.18
ఆరుద్ర మ.1.09
వర్జ్యం రా.12.54-2.28
దు.ఉ.8.16-9.07, 2) మ.12.31-1.22
శుభసమయం : ఉ.6.10-6.55
రాహుకాలం - ఉ.10.30-12.00

## వారఫలం

మేషం: ఆత్మీయులతో ఉత్సాహంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. వస్తులాభం.

వృషభం: విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఉద్యోగాలలో పదోన్నతులు, హోదాలు పొందుతారు.

మిథునం: శుభకార్యాల రీత్యా ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందిస్తారు.

కర్కాటకం :పనులలో విజయం సాధిస్తారు. జీవితభాగస్వామి నుండి ధన లాభం పొందుతారు. విందు, వినోదాలు.

సింహం:వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో కొత్త ఆశలు పెరుగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

కన్య :సన్నిహితులతో ఏర్పడిన మాటపట్టింపులు పరిష్కరించు కుంటారు. పనుల్లో ప్రతిబంధకాలు ఏర్పడతాయి.

తుల : అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలలో లాభాలు.

వృశ్చికం:కుటుంబంలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

ధనుస్సు: వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణదాతల ఒత్తిడులు ఎక్కువౌతాయి.

మకరం:పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు తగదు.

కుంభం: అనుకోని అతిథుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

మీనం : వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిట్ అదుపులో రాజ్ కసిరెడ్డి పిఎ

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలోకేసులో మరో కీలక నిందితుడు రాజ్ కేసిరెడ్డి పిఎ పైలా దిలీప్‌ని సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు చెన్నై నుంచి విదేశాలకు పరారయ్యేందుకు ప్రయత్నించారు. దుబాయ్ పారిపోయేందుకు చెన్నై ఎయిర్ పోర్టుకు చేరుకున్న దిలీప్‌ను ముందస్తు సమాచారంతో సిట్ అధికారులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఎదుట హాజరుకావాలని పైలా దిలీప్‌కు ఇప్పటికే సిట్ బృందం నోటీసులు జారీ చేసింది. పైలా దిలీప్ పోలీసుల ముందు హాజరుకాకుండానే దేశం విడిచి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. డిజిటల్, ఫోన్ లొకేషన్ ద్వారా పీఏ కదలికలపై సిట్ బృందం నిఘా పెట్టింది. ఈ క్రమంలో దిలీప్‌ను చైన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే విజయవాడ నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిట్ అధికారులు దిలీప్‌ను అదుపులోకి తీసుకున్నారు. విజయవాడ నుంచి చెన్నై వెళ్లిన సిట్ బృందం.. పిఎ దిలీప్‌ను అదుపులోకి తీసుకుని ఈరోజు రాత్రికి విజయవాడకు తీసుకువస్తున్నట్లు సమాచారం. మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ కేసిరెడ్డి పిఎ వద్ద కీలక సమాచారం ఉన్నట్లు సిట్ బృందాలు భావిస్తున్నాయి.

# 'జిప్‌మెర్'కు ప్రభుత్వ సాయం

>> భత్యాల్ని పుదుచ్చేరి ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద యానాం కేంద్రాన్ని నెట్‌వర్క్ ఆసుపత్రిగా గుర్తించాలని డాక్టర్ నేగి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయానికి బదులుగా ప్రభుత్వ వైద్యుల్ని లెప్రోస్కోపీ, అయవ మార్పిడి చికిత్సలు, రోబోటిక్ సర్జరీల వంటి విభాగాల్లో పుదుచ్చేరిలోని యానాంలోని జిప్‌మెర్ లో శిక్షణ ఇస్తామని డాక్టర్ నేగి మంత్రికి వివరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జిప్‌మెర్ శిక్షణ వల్ల ఆంధ్రప్రదేశ్ వైద్యులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన వివరించారు. జిప్‌మెర్ యానాం కేంద్రం ద్వారా చుట్టుపక్కల ఉన్న తెలుగు ప్రజలకు కలిగే ప్రయోజనాలతో పాటు ప్రఖ్యాత జిప్‌మెర్ లో రాష్ట్ర ప్రభుత్వ వైద్యులకు లభించే ఆధునిక శిక్షణ మరియు సీనియర్ రెసిడెన్సీ, డిఆర్‌పి ప్రోగ్రాంల కింద రాష్ట్ర వైద్య విద్యార్థులకు జిప్‌మెర్ సర్టిఫికెట్ ద్వారా ఒనగూరే ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకుని జిప్మెర్‌కోరికమేరకు వివిధఅంశాలపై తగుసాయాన్ని అందించడానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ అంగీకరించారు. ఈ మేరకు నిర్దిష్ట ప్రతిపాదనల్ని అందజేయాలని మంత్రి సూచించారు.

# సింహగిరిపై కమిటీ దర్యాప్తు షురూ

>> ఈ నిర్మాణం ప్రసాద్ స్కీం పరిధిలో ఉన్నదా? లేదా? అన్న అంశం కీలక పాత్ర కానుంది. ఈ నిర్మాణం అధికారికంగా చేసిందేనా ? అలా అయితే ఇందుకు సంబంధించి లిఖితపూర్వకంగా ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. అదేవిధంగా నాణ్యత అంశం కూడా క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టనున్నారు. త్రిసభ్య కమిషన్ చైర్మన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సింహాచలం దేవస్థానంలో ప్రమాదం రాష్ట్ర ప్రజలను కలిసి వేసిందని అన్నారు. ఈరోజు దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులు, చందనోత్సవం కు ఏర్పాట్లు చేసిన అధికారులను, కాంట్రాక్టర్ ను విచారించామని, ప్రమాద స్థలాన్ని పరిశీలించి శాంపుల్స్‌ను సహకరించాము. నాసిరకంగా గోడ నిర్మించడం వలనే ప్రమాదం జరిగినట్టు కనిపించింది. వారం పది రోజుల వ్యవధిలోనే గోడ నిర్మాణం జరిగింది. చందనోత్సవం కోసం తాత్కాలికంగా గోడ నిర్మాణం చేసినట్లు చెబుతున్నారు. టెంపులు మాస్టర్ ప్లాన్ నిబంధనలకు అనుకూలంగా జరిగిందా లేదా అనేది నిర్ధారిస్తాం అని, కాంట్రాక్టర్‌తో పాటు అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరు.. వాళ్ళ ప్రమేయం పైన విచారణ జరుగుతుందని అన్నారు. విచారణ పూర్తి చేసి మూడు రోజులలో ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందిస్తాము. వైఫల్యాలు, లోపాలు, సూచనలతో నెలరోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని అన్నారు.

# మన సైనికుల ధైర్యాన్ని దెబ్బతీస్తారా?

## ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసినపిటిషనర్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై న్యాయ విచారణ జరపాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. సైనికుల మనోధైర్యాన్ని దెబ్బ తీయకండంటూ పిటిషనర్‌ను కోరింది. గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ ఈ పిటిషన్ విచారణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పిటీషన్ దాఖలు చేసే ముందు ఈఅంశంలోని సున్నితత్వాన్ని చూడాలని పిటీషనర్‌కు సూచించారు. ఈ తరహా ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసేందుకు బాధ్యతతో వ్యవహరించాలంటూ హితవు పలికింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు చేతులు కలిపి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అందులో మీ కర్తవ్యాన్ని సైతం నిర్వహించాలని పిటీషనర్‌తో పేర్కొన్నారు. అంతేకాదు న్యాయమూర్తుల పని వివాదాలపై నిర్ణయం తీసుకోవడమే తప్ప విచారణలు నిర్వహించడం కాదని జస్టిస్ సూర్యకాంత్ ఈసందర్భంగా స్పష్టంచేశారు. పహల్గాంలో ఉగ్రదాడి జరగడం వల్ల 26 మంది మృతిపై న్యాయ కమిషన్ ఏర్పాటు చేసి రిటైర్డ్ న్యాయమూర్తి చేత విచారణ జరపాలంటూ పిటీషనర్ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో న్యాయ మూర్తి పైవిధంగా స్పందించారు. మనం ఎప్పటినుండి దర్యాప్తులో నైపుణ్యాన్ని సంపాదించాం మీరు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని దర్యాప్తు చేయమని అడుగుతున్నారు. వారు తీర్పు మాత్రమే చెప్పగలరు. మమ్మల్ని ఆదేశాలు జారీ చేయమని అడగకండని పిటిషనర్‌ను న్యాయమూర్తి మందలించారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో కాకుండా బయట చదువుతోన్న విద్యార్థులపై జరుగుతోన్న దాడులను సైతం ఈ పిటీషన్‌లో స్పష్టం చేయడం పట్ల న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ జరుపుతోన్న సంగతి తెలిసిందే. సాయుధ దళాల దెబ్బతీసే చర్యలు మానుకోవాలని హెచ్చరించింది. ఈదేశంలోని ప్రతిపౌరుడు ఉగ్రవాదంపై పోరాడటానికి చేతులు కలిపిన కీలకమైన సమయం ఇది" అని జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. బాధ్యత వహించండి. మీరు దేశం పట్ల కొంత బాధ్యతతో మెలగాలి. ఇదేనా మార్గం దయచేసి ఇలా చేయకండి. పదవీ విరమణ చేసిన హైకోర్టు లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎప్పటినుండి ఇటువంటిఅంశాలను (ఉగ్రవాదం) దర్యాప్తు చేయడానికి నిపుణుడిగా మారారు మేము దేనినీ అంగీకరించడం లేదు. దయచేసి మీరు ఎక్కడికివెళ్లాలనుకుంటున్నారో అక్కడికి వెళ్లండి అని ధర్మా సనం వ్యాఖ్యానించింది. పిటిషనర్ ఫతేష్‌కుమార్‌సాహు వ్యక్తిగతంగా పిటి షన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతించింది. పహల్గాం ఘటనకు సంబం ధించి రిటైర్డ్ జడ్జి చేత విచారణ జరిపించాలంటూ పిటిషనర్లు దాఖలు చేసిన పిల్‌పై సుప్రీంపై ఘాటుగా స్పందించింది. ఇలాఉండగా, జమ్మూ కశ్మీర్‌కు చెందిన ముగ్గురు నివాసితులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఉగ్రవాద దాడిపై జవాబుదారీతనం నిర్ధారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయా ల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. పిటిషనర్లు ఫతేష్ కుమార్ షాహు, మొహమ్మద్‌జునైద్, విక్కీ కుమార్ ఈ పిటిషన్ దాఖలుచేశారు. కేంద్రపాలిత ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలలో పౌరుల భద్రతను నిర్ధారించడానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కేంద్రం, జమ్మూకాశ్మీర్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, జాతీయ దర్యాప్తు సంస్థలను ఆదేశించాలని వారు తమ పిటిషన్లో కోరారు. అయితే, సుప్రీం కోర్టు దీనిని కొట్టిపారేయడమే కాకుండా పిటిషనర్లకు, వాళ్ల తరపు న్యాయవాదికి చురకలంటించింది.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
2-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 90 పేజీలు: 10+4 వెల: 6.50

బంగ్లా బోర్డర్ వెంబడి నిరంతర పహారా

ఖనిజాల ఒప్పందంపై ఎట్టకేలకు ఉక్రెయిన్-రష్యా సంతకం

5లో

## ప్రజలు గర్వపడేలా 'అమరావతి' నిర్మాణం



### కృష్ణా నదిపై నాలుగు వంతెనలు, ఇన్నర్‌రింగ్ రోడ్లు

### రాష్ట్ర సమగ్రాభివృద్ధి కూటమి సర్కార్ లక్ష్యం: సీఎం చంద్రబాబు

**విజయవాడ.మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు ఇది మా రాజధాని అని గర్వంగా చెప్పుకునే రీతిలో అమరావతి నిర్మాణం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.స్వయం సంపద సృష్టితోనే అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. రాజధానితో పాటు అన్ని ప్రాంతాల సతమతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఉండవల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పామని గుర్తు చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నందున ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభించటంతో పాటు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తిచేస్తామని పునరు ద్ఘాటించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకాంక్ష తీరే విధంగా రాజధాని నిర్మాణం ఉంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరిన్ని చేపట్టవచ్చున్నారు. రాజధాని

>>2




## జననమరణాలతో ఓటర్ల జాబితా లింకు

### ఎన్నికల సంఘం తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ,మే 1 :** ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించింది. ముఖ్యంగా జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా లింక్ చేస్తున్నట్లుప్రకటించింది. ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు ప్రకటించింది. అయితే ఇందుకోసం జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జీఐ) నుంచి మరణాల సమాచారన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని పేర్కొంది. దీని ద్వారా అత్యంత కచ్చితత్వంతో ఓటరు జాబితాను నవీకరించే వీలు ఉంటుందని వెల్లడించింది.

ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించింది. మార్చిలో జరిగిన ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశం తర్వాత.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నాయకత్వంలో ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్ బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి సమక్షంలో ఈ సంస్కరణలను ప్రకటించారు. ముఖ్యంగా పత్రికా ప్రకటన ద్వారా గురువారం రోజు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు.

నమోదిత మరణాలకు సంబంధించి సమాచారాన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ) సకాలంలో పొందే వీలు ఉంటుంది. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంత వరకు వేచి చూడకుండా.. ఆర్జీఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి అధికారులు వారి గ్రామాల్లోకి వెళ్లి సమాచారాన్ని ధ్రువీకరించు కుంటారని ఎన్నికల సంఘం

>>2

## వినోదరంగ హబ్‌గా భారత్

### వేవ్స్ సదస్సు ప్రారంభించిన మోడీ



**ముంబయి, మే 1:** అంతర్జాతీయ ప్రతిభ, సృజనా త్మకతల కోసం ప్రపంచ వేదిక నిర్మాణానికి వేవ్స్ పునాది వేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారత్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిత్ర నిర్మాణం, డిజిటల్ కంటెంట్, గేమింగ్, ఫ్యాషన్, మ్యూజిక్, కాన్సర్ట్‌లకు భారతదేశం కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న వేళ ప్రపంచ ప్రతిభకు ఒక వేదికను అందించే సామర్థం వేవ్స్‌కు ఉంటుందని ప్రధాని తెలిపారు. ముంబయిలో తొలి గ్లోబల్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్మెంట్

>>2

## ప్రధాని మోడీ సభకు ఏర్పాట్లు పూర్తి

### మంత్రులు నారాయణ, పయ్యావుల, కొల్లు రవీంద్ర, నాదెండ్లలు సమీక్ష

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని మోదీ అమరాతి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసారు.పటిష్టమైన వేదిక నిర్మాణం చేసారు. సభాస్థలంలో మంత్రులు,ప్రముఖులు,ప్రజలు కూర్చుని వీక్షించడానికి ప్రత్యేక ఏర్పాటు చేసారు.మంచినీరు ఇతర అంశాల్లో పూర్తి స్థాయిలోచర్యలు తీసుకున్నారు.ఏపీ సచివాలయ వెనుక ఈ సభ జరుగుతుంది.అక్కడికి చేరుకోవడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు.వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసారు. అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉంచారు. ఏర్పాట్లపై వేదిక వద్ద మంత్రుల కమిటీ సమావేశమైంది. సమావేశానికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్ తదితరులు హాజరయ్యారు. శుక్రవారం ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లు, భద్రత, సభకు హాజరయ్యే ప్రజలకు సౌకర్యాలపై మంత్రులు సమీక్షించారు. సమావేశం అనంతరం మంత్రులు మాట్లాడుతూ రాజధాని కార్యక్రమం మనది అనే భావన అందరికీ వచ్చిందని అన్నారు. అమరావతి పునఃప్రారంభ కార్యక్రమం ఏర్పాట్లు 95 శాతం పూర్తయ్యాయని అంతే కాకుండా సభ కోసం ఏర్పాట్లు కూడా అన్ని బాగా జరిగాయని తెలిపారు. జిల్లాల నుంచి వచ్చేవారికి ఇబ్బందిలేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

**రైతుల త్యాగం మరువలేనిది:**

జగన్ మూడు రాజధానుల పేరుతో పెట్టిన హింస అందరూ చూసామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రులు, అధికారులు అందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 3.20 గంట లకు ప్రధాని వస్తారని తెలిపారు. 29 గ్రామాల ప్రజలను, రైతులను స్వయంగా సీఎం ఆహ్వానించారని అమరావతి నిర్మాణంలో రైతుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. సభా ప్రాంగణం రెడీ అయ్యిందని పార్కింగ్‌కు సంబం ధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

## యానాం 'జిప్‌మెర్'కు ప్రభుత్వ సాయం

### వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** యానాంలోని జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ వైద్య కేంద్రం సేవల్ని అందించడానికి అవసరమైన సహకారాన్ని సమకూర్చటానికి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అంగీకరించారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి (పాండిచ్చేరి)లో భాగమైన యానాంలో ప్రఖ్యాత జిప్‌మెర్ (జవహర్ లాల్ నెహ్రూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్) నిర్మించిన 100 పడకల సూపర్ స్పెషాలిటీ సెంటర్ ద్వారా ప్రజలకు సేవలందించడానికి రాష్ట్ర ప్రభుత్వ సాయాన్ని కోరింది.

ఈ విషయంపై యానాం మాజీ శాసన సభ్యుడు, పుదుచ్చేరి మాజీ ఆరోగ్య శాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు, పుదుచ్చేరి లోని జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ వి.యస్.నేగి ఉన్నతాధికారులు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, డిఎంఇ డాక్టర్ నరసింహం ఇతర ఉన్నతాధికారులతో సచివాలయంలో చర్చించారు.యానాంలో జిప్‌మెర్ సెంటర్ నిర్మాణం పూర్తయిందని, వివిధ మల్టీ స్పెషాలిటీ విభాగాల్లో సేవలందించడానికి అవసరమైన సిబ్బందిని సమకూర్చాలని కృష్ణారావు కోరారు. యానాం జనాభా 80 వేలు మాత్రమే అయినప్పటికీ ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ జిల్లాల నుంచి భారీ స్థాయిలో పలు అవసరాల కోసం ప్రతి రోజూ యానాంకు వస్తారని, జిప్ మెర్ కేంద్రం సేవలు తెలుగు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని, కనుక తగు సాయాన్ని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రూ.91 కోట్ల ఖర్చుతో యానాంలో నెలకొల్పిన జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ కేంద్రం అందించనున్న సేవలు, తద్వారా రాష్ట్ర ప్రజలకు ఒనగూరే మేలు, ఈ కేంద్రాన్ని నడపటానికి అవసర మైన డాక్టర్లు, నర్సులు, పారా టెక్నికల్ సిబ్బంది వివరాల్ని డైరెక్టర్ నేగి మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు వివరించారు.

ఈ కేంద్రం ద్వారా అందించే సేవల్ని పొందే వారిలో 75 శాతం మంది చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వస్తారు కనుక ఈ కేంద్రాన్ని నడపడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రసూతి సేవలు, పిల్లల వైద్యం, మత్తు వైద్యం, శస్త్ర చికిత్స వంటి వివిధ సూపర్‌స్పెషాలిటీ విభాగాల్లో నిపుణులైన డాక్టర్లను, నర్సులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డెప్యుటేషన్ పై నియమించాలని జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ నేగి కోరారు. అవసరాల మేరకు సీనియర్ రెసిడెంట్ డాక్టర్లను, డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం (డిఆర్‌పి)కింద పీజీవిద్యార్థుల్ని యానాం కేంద్రంలో పోస్ట్ చేయాలని కూడా కోరారు. వారికి తగు వసతి సదుపాయాల్ని కల్పించడంతో పాటు, డెప్యుటేషన్ అలవెన్స్‌తో కూడిన జీత

>>2

## సింహగిరిపై కమిటీ దర్యాప్తు షురూ

**సింహాచలం, మే 1, ప్రభాతవార్త :** శ్రీవరహాలక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో చందనోత్సవం సందర్భంగా జరిగిన దుర్ఘటనపై గురువారం దర్యాప్తు మొదలైంది. ప్రభుత్వ నియమించిన ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ గురువారం సింహగిరి వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. 72 గంటల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆనంద నిలయంలో విచారణ కొనసాగుతుంది. దేవాదాయశాఖ కమిషనర్, రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్, పలువురు అధికారులు సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణం జరిగిన తీరు అక్కడున్న శిథిలాలను పరిశీలించారు. అనంతరం విచారణ మొదలుపెట్టారు కేంద్ర ప్రభుత్వ ప్రసాద పథకంలో భాగంగా నిర్మాణ బాధ్యత తీసుకున్న పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులు సింహాచలం దేవస్థానంఇంజనీరింగ్ అధికారులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు.

>>2

## భానుడి భగభగలు




### రాష్ట్రంలో పెరిగిన ఉష్ణోగ్రతలు

**విజయవాడ, మే1,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో గురువారం గరిష్ట ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. ఉత్తరాంధ్ర, రాయలసీమ, ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడతో సహా పలు పట్టణాలో సగటు ఉష్ణోగ్రతలు 24 డిగ్రీలు ఉన్నాయి,అక్కడ్కడ చిన్నపాటి వానలు పడ్డాయి.దాదాపు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఉక్కపోత కొనసాగుతుంది.వడగాలు అధికంగా ఉన్నాయి. వడగాల్పులకు ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరు మృతి చెందారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం, చిత్తూరు జిల్లాలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా మే నెలలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ తెలిపింది. వర్షాలు కూడా సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని అంచనా వేస్తోంది. ఉత్తర కోస్తా మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో కోస్తాంధ్రలో ఆకాశం మేఘావృతమై, అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. శుక్రవారంలో కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. బుధవారం నంద్యాల జిల్లా దొర్నిపాడులో 42.7 ఉష్ణోగ్రత నమోదైంది. అనకాపల్లి, ప్రకాశం, నంద్యాల, కాకినాడ, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. ద్రోణి, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. భూమధ్య రేఖకు సమీపంలో పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నాయి. రాబోయే నెల రోజుల్లో ఎల్‌నినో తటస్థంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మే నెల మొదటి వారంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి అనంతపురం, చిత్తూరు, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో తేలికపాటి వానలకు అవకాశముందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో రాయలసీమలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. శని, ఆదివారాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. శుక్రవారం అంటే రేపు పార్వతీపురం మన్యంలో 8 మండలాలు, విజయనగరంలో 5, శ్రీకాకుళంలో 4 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 21 మండలాల్లో వడగాలులు వీయొచ్చన్నారు. గురువారం నంద్యాల జిల్లా దొర్నిపాడులో 43.8, పెద్దదోర్నాల (ప్రకాశం)లో 43.7, అట్లూరు (వైఎస్సార్)లో 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## రూ. 100 కోట్లు దాటిన వెంకన్న హుండీ ఆదాయం



**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నూతన ఏడాదిలో వరుసగా నాల్గవనెల ఏప్రిల్ లోనూ హుండీ ఆదాయం వందకోట్ల రూపాయలు పైగానే చేకూరింది. గత ఏప్రిల్‌నెలలో భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా 107.56కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. భక్తుల సంఖ్య తగ్గినా కానుకల రూపంలో ఆదాయం మాత్రం తగ్గలేదు. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవం శ్రీవేంకటేశ్వం స్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. పైగా రానున్న మూడు నెలలు వేసవి సెలవుల నేపథ్యంలో మరింతగా భక్తుల రద్దీ పెరిగే అవకాశంఉంది. తమ మొక్కు బడుల్లో భాగంగా భక్తులు కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకోవడం జరుగుతుంది. దీనికి నిదర్శనంగా ఏప్రిల్ నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే ఏప్రిల్ 1న 5.09కోట్లు రూపాయలు, 21వతేదీ హుండీకి 4.79కోట్లు రూపాయలు, 29న 4.35 కోట్లు, 3వతేదీ 4.51కోట్లు రూపాయలు, 7వతేదీ 4.16కోట్లు రూపాయలు, ఏప్రిల్ 8న 3.93కోట్లు, 14న 3.58కోట్లు వరకు ఆదాయం లభించింది.

ఇక నెలలో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయలవరకు ఆదాయం చేకూరింది. సరాసరి 30 రోజులకు సంబంధించి 107.

>>2

## రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన మీ సేవలు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ సేవలు నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కుల ధ్రువీకరణ పత్రం మొదలుకొని స్కాలర్ షిప్ వరకు ఇలా ప్రతి అవసరానికి దరఖాస్తు చేసుకోవాలంటే మీ సేవ కేంద్రానికి వెళ్లక తప్పదు. మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తరువాతే సంబంధిత కార్యాలయాల నుంచి ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతాయి. ఈ సర్టిఫికెట్లు కూడా మీ సేవ కార్యాలయాల నుంచే తీసుకోవాల్సి ఉంటుంది. ఈప్రక్రియ ప్రస్తుతం నిలిచి పోయింది. ధ్రువీకరణ పత్రాలకోసం ప్రజలు చెప్పు

>>2



## లిక్కర్ స్కాం కేసు

### సిఐడి కస్టడీకి రాజ్ కసిరెడ్డి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డికి బిగ్ షాక్ తగిలింది. రాజ్ కసిరెడ్డిని సిఐడి కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఏడు రోజుల పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు రాజ్ కసిరెడ్డి విచారణకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఈ విచారణ ద్వారా రాజ్ కసిరెడ్డి వెనుక ఉన్న సూత్రధారుల వివరాలను రాబట్టాలని సిఐడి అధికారులు చూస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డిని ఇటీవలే పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి కసిరెడ్డికి అనేక మార్లు సిఐడి అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరుకాకుండా

>>2

## ఎపిపిఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్సీ) గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలకు చేయవలసిన ఏర్పాట్లపై గురువారం డిఆర్వో యం. లక్ష్మీ నరసింహం నగరంలోని కలెక్టరేట్ ఆయన చాంబర్లో కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎపిపిఎస్సీ అధికారులు, లైజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో యం. లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ ఎపిపిఎస్సీ మెయిన్స్ పరీక్షలకు నగరంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కేవిఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల, పడమటలంక, బెంజ్ సర్కిల్. బిఎస్ఆర్కే మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్, బిఎస్ఆర్‌కే కాంప్లెక్స్,జమ్మి చెట్టు సెంటర్ మొగల్రాజపురం.గాంధీజీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్ పార్క్ రోడ్ ఎదురుగా వన్ టౌన్. సివిఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, గవర్నర్ పేట,బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల, రెడ్ సర్కిల్.కెవిఆర్ జూనియర్ కళాశాల, మసీద్ స్ట్రీట్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ భవానిపురంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈపరీక్షలకు 1801 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. పరీ

>>2

వార్త

ఏ పని అయినా తరచూ చేస్తుంటే అది ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.

-ఎడ్వర్డ్స్

# ప్రజారోగ్యానికి పొగబెడుతున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారు. కానీ ఇప్పటికీ అందరికి సంపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు. కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. మొన్న కరోనా సమయంలో మన వైద్యరంగం ఎంతటి దారుణ పరిస్థితుల్లో ఉందో బయటపడింది. కనీసం మనిషి బతకడానికి అవసరమైన ప్రాణవాయువు అందించలేకపోవడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇప్పటికీ ఆ పరిస్థితి నుంచి మన బయటపడినట్టు కన్పించడం లేదు. ప్రజారోగ్యంపై రోగాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని వ్యాధులు కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లుగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగిస్తున్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అనే తేడా లేకుండా బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు, చికిత్సలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. క్షయ, మలేరియా లాంటి వ్యాధులతోపాటు గుండె జబ్బులు, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా పెరిగిపోతున్నాయి. వాస్తవంగా మలేరియాను రూపుమాపుతామని ఏనాడో ప్రకటించారు. కానీ నేటికీ దాని నుండి విముక్తి కలగలేదు. అతి ప్రధానమైన ప్రజారోగ్య సమస్యల్లో మలేరియా ఒకటిగా చెప్పొచ్చు. 1947లో దాదాపు ఏడున్నర కోట్ల మంది దీని బారిన పడగా వారిలో ఎనిమిది లక్షలమంది మరణించారు. వైద్యనిపుణులు చేసిన కృషి కారణంగా రెండువేల నాటికి సగానికి పైగా తగ్గించగలిగారు. గత యేడాది దేశవ్యాప్తంగా రెండు లక్షల ఇరవైఏడువేల మంది ఈవ్యాధిబారిన పడితే ఎనభై మూడు మంది మరణించారు. పట్టణ ప్రాంతాల్లో కొంత మేరకు దీనిని నియంత్రించగలిగినా ఏజెన్సీ ప్రాంతాల్లో పెద్దఎత్తునే ఈవ్యాధి ప్రాణాలను కబళిస్తున్నది. మెదడులో వ్యాపించే పాల్సీఫారం మలేరియా మృతుల్లో డెబ్భైశాతం గిరిజనులే ఉన్నారు. కొండప్రాంతాల్లో అడవుల్లో తేమ,వాతావరణం దోమల వ్యాప్తికి కారణమవుతున్నది. మలేరియానే కాదు, దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. స్వైన్‌ఫ్లూ,ఎబోలా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధకశక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు, ఆయుర్వేదం,హోమియో తదితర అన్నివిభాగాల డాక్టర్లు, వైద్యనిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ప్రజలకు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధకశక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? ఈ రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు?తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్క రోజుల్లోనో, వారంలోనో, నెల రోజుల్లో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటిస్తున్నవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడ నుండి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది? కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రధానంగా వాయు, నీటికాలుష్యాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. భారతదేశంలో రాజధాని ఢిల్లీతోసహా దాదాపు వంద నగరాలకుపైగా వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నాయి. మరొకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది.ఇంకొకపక్క ధూమపానంకూడా ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నట్లు చెబుతున్నారు. భారత్‌లో ఇరవైకోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. సిగరెట్లు, బీడీలు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా ఈబీడీలకు అలవాటుపడుతున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకు పైగా విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి.మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న విషయం తెలియందికాదు. ఇవే కాదు కల్తీ కూడా ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. ఇలాంటి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. వీటిని కట్టడి చేయకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజారోగ్యాన్ని కాపాడడం సాధ్యమయ్యే పనికాదు.

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంతవరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

# పార్ట్‌టైం అధ్యాపకులు వెట్టిచాకిరి కూలీలేనా!

**1976లో భారత ప్రభుత్వం ఆమానవీయ వెట్టిచాకిరి నిర్మూలన కోసం చట్టం చేసినా అత్యున్నత విద్యాసంస్థ అయిన విశ్వవిద్యాలయాలలో వెట్టి చాకిరి ఆనవాళ్లు కనిపించటం ప్రజా ప్రభుత్వానికి మాయనిమచ్చగా మిగిలిపోతుంది. కాబట్టి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలి. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో ప్రస్తుతం పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్ స్కేల్‌తో ఉద్యోగ భద్రతను కల్పిస్తూ సుదీర్ఘ బోధనా అనుభవం, విషయ నిపుణత కలిగి ఉన్న పార్ట్ టైం అధ్యాపకులకి అధ్యాపక నియామకాలలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలి. విశ్వవిద్యాలయాలలో అత్యంత వివక్షతకి అన్యాయానికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యల పట్ల డిమాండ్ల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆశిద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

విద్యా నిలయాలుగా విరాజిల్లిన విశ్వవిద్యాలయాలు పాలకుల పట్టింపు లేని వైఖరితో నేడు సమస్యలకు నిలయాలుగా మారి తమ ప్రతిష్ఠను కోల్పోతున్నాయి. అనేక సామాజిక సమస్యలకు చర్చా వేదికలుగా, నూతన ఆవిష్కరణలకు పరిశోధనలకి ప్రయోగశాలలుగా,ప్రభుత్వ విధాన నిర్ణయాలలో భాగస్వాములుగా తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్న విశ్వవిద్యాలయాలు నేడు అనేక సమస్యలతో పూర్వవైభవాన్ని కోల్పోతున్నాయి.తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో అధ్యాపక నియామకాలు ఒకటి. విశ్వవిద్యాలయాల పరిపుష్టికి కొత్తగా నియామకాలు ఎలా చేపట్టాలి అనేది ఒక సమస్య అయితే, ఇప్పటికే దశాబ్దానికి పైగా విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్, పార్ట్ టైం ప్రాతిపదికన పనిచేస్తున్న వందలాదిమంది అధ్యాపకులను ఏమి చేయాలనేది ప్రభుత్వం ముందున్న ఒక సంక్లిష్ట సమస్య.విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్.21 ద్వారా మార్గదర్శకాలు విడుదల చేసిన నేపథ్యంలో మా ఉద్యోగ భద్రతకి ఎలాంటి హామీ ఇవ్వకుండా, మా సమస్యలకు పరిష్కారం చూపించకుండా జీవోని ఎలా విడుదల చేస్తారని కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులుజీవోకి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన బాటపట్టారు. విశ్వవిద్యాలయాలలో బోధన కోసం రెగ్యులర్, కాంట్రాక్ట్ పార్ట్ టైం ప్రాతిపదికన అధ్యాపక నియామకాలు చేపడతారు. ముగ్గురికి ఒకే పని భారం కానీ వేతనాల చెల్లింపులో మాత్రం భారీ వ్యత్యాసం ఉంటుంది. ఉన్నత విద్యార్హతలు, అత్యున్నత డిగ్రీలు, జాతీయ, రాష్ట్ర స్థాయి అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులై అన్నిఅర్హతలు ఉన్నవారిని రోస్టర్ పాయింట్‌తో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ పర్యవేక్షణలో వైస్ ఛాన్సలర్ నామినీ చేత ఇంటర్వ్యూలను నిర్వహించి యుజిసి మార్గదర్శకాలతో పార్ట్‌టైం అధ్యాపకులను నియమించుకొని బోధనతో పాటు పరీక్షల,ల్యాబ్‌లనిర్వహణ, మూల్యాంకనం లాంటి అన్ని రకాలైన సేవలకి వారిని ఉపయోగించుకుంటూ సంవత్సరంలో ఆరు నెలలకు మాత్రమే వేతనాలు చెల్లిస్తూ వెట్టిచాకిరీ చేసే ఒక బాండెడ్ లేబర్‌గా పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు మారినా అటు విశ్వవిద్యాలయ అధికారులు కానీ ఇటు ప్రభుత్వంకానీ పట్టించుకోవడం లేదు. తెలంగాణరాష్ట్ర ఏర్పాటుకు ముందు విశ్వ విద్యాలయాలలో ఫుల్‌వర్క్ లోడ్‌తో పనిచేసే పార్ట్ టైం అధ్యాపకులను ఆటోమేటిక్‌గా కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్ గ్రేడ్ చేయటం వలన కొంత ఉద్యోగ భద్రతతో పాటు ప్రతినెలా ఒక నిర్దిష్ట పరిమాణంలో వేతనం లభించేది కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి కొత్త నియామకాలు చేపట్టరాదని ఒక సర్క్యులర్ విడుదలచేసింది. ప్రభుత్వం విడుదల చేసిన ఆ సర్క్యులర్‌ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వఅధికారులు, విశ్వవిద్యాలయ అధికారులు పార్ట్‌టైం అధ్యాపకులకి న్యాయంగా రావలసిన కాంట్రాక్ట్ అప్ గ్రేడేషన్‌ని నిలిపివేయడం వలన విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకి మరింత అన్యాయం జరిగింది. అతి తక్కువ వేతనాలతో విశ్వవిద్యాలయాలలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న పార్ట్ టైమ్ అధ్యాపకులు నాలుగు పదుల వయసు దాటిన వారే, చేస్తున్న ఉద్యోగంతో వస్తున్న వేతనంతో కుటుంబాల



ను పోషించలేక పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వలేక పోతున్నామనే ఆందోళన భవిష్యత్తుపై బెంగతో వస్తున్న కన్నీళ్లను కనురెప్పల మాటునే అదిమి తన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూ వేలాదిమంది విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యాబోధన అందిస్తున్నారు. భద్రత లేని ఉద్యోగం, సంవత్సరంలో 6 నెలలు అది కూడా నెలనెలా రాని చాలీచాలని జీతం వచ్చినా తీరని అవసరాలతో పార్ట్‌టైం అధ్యాపకుల జీవితాలను కదిలిస్తే కన్నీటి గాథలే కనిపిస్తున్నాయి. ఒక పార్ట్ టైం అధ్యాపకుడి పసిబిడ్డ అనారోగ్యం పాలైతే లక్షల రూపాయలు పెట్టి బిడ్డను బ్రతికించుకోలేక అతను పడిన బాధ వర్ణనాతీతం. మరొక పార్ట్‌టైం అధ్యాపకురాలు భర్త చనిపోతే వస్తున్న జీతంతో తన బిడ్డలను పోషించలేక పనిచేస్తున్న విద్యాసంస్థకే ఫినాయిల్ అమ్ముతూ బ్రతుకునీడుస్తున్న ఉదంతం, కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఒక పేద పార్ట్ టైం అధ్యాపకుడు విధులు నిర్వహించి ఇంటికి వచ్చి మరణిస్తే విశ్వవిద్యాలయం కానీ ప్రభుత్వం కానీ ఎలాంటి సహాయం ఆ కుటుంబానికి చేయకపోవటం చూస్తుంటే పార్ట్‌టైం అధ్యాపకుల జీవితాలు వ్యవస్థ మిగిల్చిన ఒక విషాదంగానే కనిపిస్తున్నాయి. పనిచేయటానికి (విద్యాబోధన) పనికివస్తున్న మేము అవకాశాలకు పనికిరామా అనే ఆవేదన పార్ట్ టైం అధ్యాపకుల మనసుని కలిచివేస్తుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాల కోసం విడుదల చేసిన జీవో నెంబర్. 21 మార్గదర్శకాలలో పార్ట్‌టైం అధ్యాపకుల సర్వీసెస్ కూడా పరిగణలోకి తీసుకోకపోవడం పార్ట్ టైం అధ్యాపకులను మరింత ఆవేదనకి,ఆందోళనకి గురిచేస్తుంది. విశ్వవిద్యాలయాలలో వివక్షతకి అత్యంత శ్రమ దోపిడికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల పట్ల విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఉదాసీన వైఖరి భారత రాజ్యాంగ స్ఫూర్తికి, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కనిపిస్తుంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హార్వర్డ్ విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తిని తన చేతులలోకి తీసుకోవాలని ప్రయత్నించినప్పుడు హార్వర్డ్ విశ్వవిద్యాలయ అధ్యక్షులు అలెన్‌గార్బర్ వ్యవహరించిన స్ఫూర్తితో తమ స్వయం ప్రతిపత్తి కలిగిన అధికారాలతో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్లు పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించే చొరవ తీసుకోవాలి. విశ్వవిద్యాలయాలను ప్రక్షాళన చేయటమంటే ఉద్యోగాల భర్తీ మాత్రమే కాదు విద్యాబోధన చేస్తున్నఅధ్యాపకులకి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దటం కూడా అని ప్రభుత్వాలు గుర్తించకపోవడం శోచనీయం. రెగ్యులర్ అధ్యాపకుల రిటైర్మెంట్ వయోపరిమితిని 60నుండి 65 సంవత్సరాలకు పెంచిన ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో శ్రమ దోపిడీకి గురవుతున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పట్ల స్పందించకపోవడం ప్రజాపాలన అనిపించుకుంటుందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన నష్టపోయిన పార్ట్‌టైం అధ్యాపకులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రభుత్వానిదే. 1976లో భారత ప్రభుత్వం ఆమానవీయ వెట్టిచాకిరి నిర్మూలన కోసం చట్టం చేసినా అత్యున్నత విద్యాసంస్థ అయిన విశ్వవిద్యాలయాలలో వెట్టి చాకిరి ఆనవాళ్లు కనిపించటం ప్రజా ప్రభుత్వానికి మాయని మచ్చగా మిగిలిపోతుంది. కాబట్టి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలి. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో ప్రస్తుతం పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్ స్కేల్‌తో ఉద్యోగ భద్రతను కల్పిస్తూ సుదీర్ఘ బోధనా అనుభవం, విషయ నిపుణత కలిగి ఉన్న పార్ట్ టైం అధ్యాపకులకి అధ్యాపక నియామకాలలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలి. విశ్వవిద్యాలయాలలో అత్యంత వివక్షతకి అన్యాయానికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యల పట్ల డిమాండ్ల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆశిద్దాం. •

# అడవితల్లి బాటతో ఆదివాసీల డోలీ మోతలకు ముగింపు

ఎస్.సీతారామయ్య

కట్టుబాట్లతో జీవనం, విల క్షణమైన ఆహారం, గొప్ప ఐక్యత, అడవితల్లి ఒడిలో నిత్యం ఒదిగిసాగే పయనం. ఇలా ప్రత్యేక జీవనశైలి ఆది వాసీల సొంతం, వాళ్లే దేశానికి మూలవాసులు పచ్చని ప్రకృతి ఒడిలోఅడవి తల్లినే నమ్ముకొని, తరతరాలుగా జీవనం సాగిస్తున్న అడవి బిడ్డలే ఆదివాసీలు, ప్రపంచ వ్యాప్తంగా 90దేశాల్లో 37కోట్ల మంది ఆదివాసీలు నివసిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. మన దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 8.6 శాతం ఆదివాసీలు న్నారు. ఆంధ్రప్రదేశ్లో అటు శ్రీకాకుళం నుంచి ఇటు చిత్తూరు వరకూ విస్తరించిన తూర్పు కనుమల్లోనూ, వాటి సాణువుల్లోనూ ఆదివాసీలు జీవిస్తున్నారు. అల్లూరిసీతారామ రాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వీరి సంఖ్య ఎక్కువ. గత జనాభా లెక్కల ప్రకారం వీరు 27.39 లక్షలుగా ఉన్నారు. పాలకుల తీరుతో ఆదివాసీలు నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు. చాలా గ్రామాలకు నేటికీ సరైన రోడ్డు సదుపాయం లేదు. వైద్య సదుపాయాలు మృగ్యం. ఏదైనా రోగమొస్తే డోలీ మోతలే దిక్కవుతున్నాయి. మార్గం మధ్య లోనే తనువు చాలిస్తున్న ఘటనలు కోకొల్లలు. చిన్నారులు చదువుకునేందుకు కిలోమీటర్ల దూరం పొలాల గట్లపైనా, కొండకోనల వెంబడి నడిచి వెళ్లాల్సిన దుస్థితి. ఇటువంటి దుస్థితి నుంచి ఆదివాసిలను భవ్య ప్రపంచం వైపు నడిపించడానికి ఆదాయం, రాజకీయ ప్రయోజనాలు వంటివి ఆశించకుండా గిరిజన బిడ్డలకు మేలుచేయాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది వారి బాధలు తీర్చడానికి పెట్టిన గొప్ప కార్యక్రమం 'అడవితల్లి బాట'. ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం క్రింద 206 రహదారులు, 612.72 కిలోమీటర్ల మేరరోడ్లు, 239అనుసంధాన గ్రామాలు, రూ.555.61కోట్ల నిధులు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం 343 రోడ్లు,367 అనుసంధాన గ్రామాలు, 471.63 కిలోమీటర్ల రోడ్లు, రూ.399.66 కోట్ల నిధులు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నిధులు 9 రోడ్లు, 19 అనుసంధాన పంచాయతీలు, 48.85 కిలోమీటర్లమేర రోడ్లు, రూ.49.73 కోట్ల నిధులను సమకూర్చుకుని ఈ కార్యక్రమం ద్వారా ఆదివాసి గ్రామాల్లో ఎన్నాడు లేనివిధంగా అభివృద్ధిని పరుగులు పెట్టించాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉంది. అడవితల్లి బాట కార్యక్రమం గిరిజన గ్రామాల రూపురేఖలు మార్చే వరకు నిరంతరం కొనసాగించే విధంగా కార్యాచరణ చేయడం చూస్తే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి కనిపిస్తుంది. గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన రోడ్లు ఉండాలి. గిరిజన గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో తక్కువ మంది జనాభాతో ఉంటాయి. వాటిని అనుసంధించాలనే గొప్ప సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్‌మన్ కార్యక్రమం తీసుకు వచ్చింది. 500 జనాభాలోపు ఉన్న గ్రామాలకు కూడా అనుసంధాన రహదారులు వేయాలంటే ప్రధాన మంత్రి జన్‌మన్ ఎంతగానో ఉపయోగపడుతున్నది. ప్రభుత్వంలో నిధులు లేని సమయంలో కూడా గత ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా వాడేశారు. లెక్కా పత్రం లేకుండా నిధులను పక్కదోవ పట్టించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చూస్తే నిధులు లేకపోయినా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనుల గ్రామాల అభి వృద్ధికి రోడ్లు వేయాడానికి రూ.49 కోట్లు కేటాయించడం చూస్తే అతనికి గిరిజన గ్రామాలంటే ఎంత అభిమానమో అర్థం అవుతున్నది. అడివితల్లికి ఏదో చేయాలన్న ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమమే అడవితల్లి బాట కార్యక్రమం. గిరిజన ప్రాంతం ఒక అద్భుతం. టూరిజం పూర్తి స్థాయిలో ఇక్కడ అభివృద్ధి చెందితే, దేశం మొత్తం గిరిజన ప్రాంతాల వైపుచూస్తాయి. ప్రభుత్వలెక్కల ప్రకారం నేడు మన రాష్ట్రం లో 2,605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1,177 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటిలేదు. ప్రస్తుతం మొదటి విడత అడవితల్లిబాట కార్యక్రమంలో 1,069 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ చేస్తున్నారు. మిగిలిన గ్రామాలకు కూడా సమీప కాలంలో పూర్తిచేస్తాం అని, ఆదివాసిల బిడ్డల బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వానికి అవసరం. ఆదివాసి ప్రజల మనసులు గెలుచుకోవాలంటే వారికి వారి అవసరాలు, సౌక ర్యాలు, వసతులు తీర్చేప్రభుత్వం కావాలి. అలాంటి ప్రభు త్వమే కూటమి ప్రభుత్వం అన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం అడవితల్లి బాట కార్యక్రమం ద్వారా రోడ్లు వేసి ఆదివాసిలకు డోలీ మోతల కష్టలు,మరణాలు నుంచి విముక్తికి ఆదివాసీ ప్రాంతంలో పట్టిపీడిస్తున్న అనేక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఈ ప్రభుత్వ కృషికి ఆదివాసి సమాజం ఎప్పుడు రుణపడి ఉంటుంది. •

# కులగణన సామాజిక న్యాయానికి తొలి అడుగా?

డి జె మోహన రావు

స్వాతంత్ర్యం అనంతరం సమగ్ర కులగణన జరుగుతుంది. భారతదేశంలో కులగణన ఒక సంక్లిష్టమైన సామాజిక రాజకీయ చర్చాంశం. స్వాతంత్ర్యం అనంతరం ఇతరకులాల సమగ్ర గణన జరగకపోయినా, 2025లో జరగనున్న జనాభా లెక్కల్లో కులగణన ఉంటుందని ప్రభుత్వం ప్రకటించడం ఈ అంశానికి మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది. కులగణన ఆవశ్యకత, దాని అమలులో ఎదురయ్యే సవాళ్ల ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లోతైన విశ్లేషణ అవసరం. కులగణన ప్రాముఖ్యతను ఎవరూ కాదనలేరు. ఇది ముఖ్యంగా సామాజిక న్యాయం సమానత్వం సాధించే దిశలో ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం విద్యా ఉద్యోగరంగాల్లో అమలవుతున్న రిజర్వేషన్ల విధానం పాత జనాభా అంచనాలపై ఆధారపడి ఉంది. కులగణన ద్వారా ప్రతి కులం ఖచ్చితమైన జనాభా సంఖ్యతెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని మరింత సమర్థవంతంగా న్యాయంగా పునఃపరిశీలించే అవకాశం ఉంటుంది. ఏయే కులాలకు ఎంత ప్రాతినిధ్యం అవసరమో గుర్తించి ప్రస్తుతం సమాజంలో నెలకొన్న అసమానతలను తగ్గించవచ్చు. అంతే కాకుండా కులగణన వివిధ కులాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులపై సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వం ప్రతి కులం ప్రత్యేక అవసరాలను గుర్తించి వారికి లక్షిత అభివృద్ధి పథకాలు సంక్షేమ కార్యక్రమాలు రూపొందించవచ్చు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన కులాలను గుర్తించడం సులభమవుతుంది. ఇది వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరింత దోహదపడుతుంది. కులగణన వెనుకబడిన కులాల వాస్తవ పరిస్థితిని సమాజానికి తెలియజేస్తుంది. ఇది సమాజంలో వారి స్థానాన్ని మెరుగుపరచడానికి వారు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి వారి సాధికారతను పెంపొందించడానికి అవసరమైన చర్యలు అడుగుగా పరిగణించవచ్చు. వనరుల కేటాయింపులో కూడా కులగణన కీలక పాత్ర పోషిస్తుంది. వివిధ కులాల జనాభా నిష్పత్తి వారి అవసరాలపై ఖచ్చితమైన సమాచారం ఉంటే ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటిరంగాలకు నిధులను మరింత సమర్థవంతంగా కేటాయించగలదు.ఇది ప్రాంతీయంగా కులాల వారీగా ఉన్న అభివృద్ధి అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. చివరగా కులగణన డేటా సామాజిక శాస్త్రవేత్తలు ఆర్థికవేత్తలు ఇతర పరిశోధకులకు



కుల వ్యవస్థ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడానికి వివక్ష మూలాలను గుర్తించడానికి సమర్థవంతమైన పరిష్కారాలను సూచించడానికి ఒక విలువైన వనరుగాఉపయోగపడుతుంది. ఇది విధాన రూపకర్తలకు ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది.భారతదేశంలో విశాలజనాభా భౌగోళిక వైవిధ్యం కారణంగా సమగ్రమైన కులగణన నిర్వహించడం ఒక పెద్దసవాలు. దేశంలో వేలసంఖ్యలో కులాలు ఉపకులాలు ఉన్నాయి. వాటిని కచ్చితంగా వర్గీకరించడం ఒక పెద్ద సమస్య. ఒకే పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు సామాజిక స్థానాలు కలిగిన కులాలు ఉండవచ్చు. కాలక్రమేణా వ్యక్తులు సమూహాలు తమ కులగుర్తింపును మార్చుకునే అవకాశం ఉంది. డేటా సేకరణలో పక్షపాతం సామాజిక రాజకీయ ఒత్తిడులు లాజిస్టికల్ సమస్యలు ప్రజల్లో అవగాహన లేమి సేకరించిన డేటా గోప్యత భద్రత వంటి అనేక సవాళ్లు ఈ ప్రక్రియలో ఎదురవుతాయి. సాంకేతికత సమగ్ర ప్రణాళిక ఈ సవాళ్లను అధిగమించడానికి సమగ్రమైన వ్యూహాలు అవసరం. కులాల వర్గీకరణ కోసం స్పష్టమైన మార్గదర్శకాలు సాంకేతికత వినియోగం కీలకం. ప్రజల స్వీయ గుర్తింపును ప్రామాణికంగా తీసుకోవడం గణన సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వడం పక్షపాతాన్ని తగ్గించగలదు. పారదర్శక ప్రక్రియలు స్వతంత్ర పర్యవేక్షణ రాజకీయ జోక్యాన్ని నివారిస్తాయి. ఆధునిక సాంకేతికత డేటా సేకరణ నిర్వహణను సమర్థవంతం చేస్తుంది. విస్తృత అవగాహన కార్యక్రమాలు ప్రజల సహకారాన్ని పెంచుతాయి. కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లు డేటా గోప్యతను కాపాడతాయి. కులగణన విజయవంతం కావాలంటే ప్రభుత్వం అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. స్పష్టమైన లక్ష్యాలు పరిధిని నిర్దేశించడం సమగ్రమైన ప్రణాళికవ్యూహం రూపొందించడం కచ్చితమైన వర్గీకరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, పారదర్శకత పాటించడం, డేటా గోప్యతను నిర్ధారించడం ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, రాజకీయ జోక్యాన్ని నివారించడం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం క్రమానుగత పర్యవేక్షణ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. కులగణన భారతదేశ సామాజిక రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు. ఇది కేవలం సంఖ్యల లెక్కకాదు సమానత్వం సామాజిక న్యాయంవైపు ఒక చారిత్రాత్మక అడుగు. ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించి సరైన జాగ్రత్తలు తీసుకుంటే కులగణన వెనుకబడినవర్గాల సాధికారతకు ఒక శక్తివంతమైన సాధనంగా మారగలదు. ఇది లక్షిత విధా నాల రూపకల్పనకు వనరుల సరైన కేటాయింపునకు అంతి మంగా ఒక సమగ్రమైన న్యాయమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. ఈ చారిత్రాత్మక ప్రక్రియను విజయ వంతం చేయడం మనందరి బాధ్యత. •

# ప్రజావాక్కు



## ఎస్జీటీ టీచర్లను కేటాయించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్కూళ్లలో రీస్ట్రక్చర్‌లో భాగంగా విద్యార్థి,ఉపాధ్యాయుల నిష్పత్తిలో ఫౌండేషన్ పాఠశాలలకు బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు తీవ్ర అన్యాయం జరిగింది. ఫౌండేషన్ స్కూల్‌లకు 30లోపు విద్యార్థులకు ఒక ఎస్జీటీ టీచర్, బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు 20 లోపు విద్యార్థులకు ఒక ఎస్జిటి టీచర్ కేటాయిస్తుండగా హైస్కూల్లోని బేసిక్ ప్రైమరీస్కూళ్లలో మాత్రమే10మంది విద్యార్థులకు ఇద్దరు ఎస్జీటీలను, 11నుంచి 30 మంది విద్యార్థులకు ముగ్గురు ఎస్జీటీ కేటాయించడం ఎంతవరకు సమంజసం. వివిధ రకాల ప్రైమరీ స్కూళ్లకు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిలో వ్యత్యాసాలు ఉండటం సరికాదు. దీనివల్ల బేసిక్ ప్రైమరీ స్కూళ్లలో, ఫౌండేషన్ స్కూల్‌లలో అధిక శాతం స్కూళ్లు ఏకోపాధ్యాయపాఠశాలలుగా మారుతాయి.ఆయా స్కూళ్లలో మెరుగైన గుణాత్మక విద్య అందుబాటులో ఉండదు. ఆ ఆలోచనను వెనక్కుతీసుకుని మిగులుటీచర్లను స్కూళ్లకు కేటాయించాలి. ప్రతిబేసిక్ ప్రైమరీస్కూలు, ఫౌండేషన్ స్కూల్స్ లోరెండోటీచరుగాఎస్జీటీటీచరును కేటాయించాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని యూనివర్సిటీకే అప్పగించాలని కోరుతూ విద్యావ్యవస్థ బలోపేతంలో భాగంగా యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ అభివృద్ధికే ఉపయోగించాలని తెలుపుతూభవిష్యత్తు తరాలకు సంపూర్ణ విద్యనుఅందించాలి అంటే యూనివర్సిటీలలో ఉన్న భూములను ఉద్యమ వనములు, క్రీడా మైదానాలకు గాను ల్యాబ్ లకు, నూతన కోర్సులు ప్రవేశపెట్టి భవన నిర్మాణాలు చెప్పట్టి ఉన్నత నాణ్యమైన విద్య పేద విద్యార్థులకు అందే విధంగా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## నవ్వుతూ బతకాలి

**పరిశోధకుల** లాఫర్ స్టడీ ప్రకారం రక్తప్రసరణ బాగుండాల్నా, గుండె సమస్యల బారిన పడినా, మందుల కన్నా నవ్వటమే మేలు అని తేల్చి చెప్పారు. కాబట్టి నవ్వుకు అందరూ ప్రాధాన్యం ఇవ్వాలి. నవ్వించే పుస్తకాలు చదవాలి. నవ్వించే సినిమాలు చూడాలి. అందరూ నవ్వుతూ బతకాలి. అందరిని నవ్విస్తూ ఉండాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పథకాలతో ప్రయోజనాలు

**ఇటీవల** తెలంగాణ ప్రభుత్వము తెస్తున్న రెండు పథకాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇది భూమిలేని నిరుపేదల పాలిట వరం. ఎందుకంటే రాజ్యగంలో ప్రస్తావించిన అధికరణ 41 ద్వారా పౌరులపనికి హక్కునుకల్పిస్తూ మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా పౌరులను కనీస సమయం పనిలో కచ్చితంగా భాగాస్వాములను చేస్తూ మీవెంట మేమున్నాం అనే భరోసాను కల్పిస్తుంది. మరొకవైపు వడ్డీలేని రుణాలను మహిళలకు పెద్ద మొత్తంలో అందిస్తూ మహిళలలో నాయకత్వ బాధ్యతను సమిష్టితనాన్ని పెంచుతూ మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగాస్వాములను చేస్తూ బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఇలాగే ఈ పథకాలు కొనసాగాలి.

-భారత అవినాష్, జనగామ

## తల్లిదండ్రులను గౌరవించండి

**తమ** జీవితాంతం పిల్లలకోసం బతికిన తల్లిదండ్రులను చివరకు వృద్ధాశ్రమంలో,రోడ్లపైనావదిలేస్తున్నారు కొందరు.తల్లిగా ప్రేమను పంచిన అమ్మ, కష్టపడి సంపాదించి చదువు చెప్పించి బిడ్డల ఉన్నతికి కారణమైన తండ్రి,రోడ్డుపై , వృద్ధాశ్రమంలో జీవిత చరమాంకంలో ఒంటరిగా,అనాథలా కాలం గడపాల్సివస్తుంది. అదెంత బాధాకరం అనే విషయాన్ని పిల్లలు తెలుసుకోవాలి. రేపు తమ బిడ్డలు కూడా అలాగే చేస్తే అని ఒక్కసారి ఊహించుకుంటే ఇంకెప్పుడు అలాంటి తప్పు చెయ్యరు. పిల్లలు వృద్ధ తల్లిదండ్రులకు అండగాఉంటే, సమాజం మరింత సంతోషకరంగా మారుతుంది. కాబట్టి తల్లిదండ్రులను గౌరవించండి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## పోస్టులను భర్తీ చేయాలి

**తెలంగాణ** రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీబీసీ మైనారిటీ గురుకులాలలో ఉపాధ్యాయులు మరియు లెక్చరర్స్ సాంక్షన్ పోస్టులు ఉండి ఆయా సబ్జెక్టులకు సంబంధించిన కోర్సులను కూడా ఆయా విద్యా సంస్థలలో 2025-2026 వచ్చే విద్యాసంవత్సరం 12 జూన్ 2025 నాటికి ఆయా సబ్జెక్టులను విద్యా సంస్థలలో ప్రారంభించాలి. సంబంధిత అధికారుల చేత ఆదేశాలు జారి చేసి ఎక్కడ సాంక్షన్ అయిన పోస్టులను అక్కడనే సంబంధిత కోర్సులను కూడా ప్రవేశపెట్టాలి. పేద విద్యార్థులు గ్రామీణ విద్యార్థులు చదువుకు దూరం కాకుండా విద్యార్థుల విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పహల్గాంకు ముందు 3 ప్రాంతాలు టార్గెట్



**శ్రీనగర్, మే 1:** పహల్గాం దాడికి రెండు రోజుల ముందు నుంచే బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని తెలుస్తోంది. వాస్తవానికి ఉగ్రవాదులు వేరే మూడు చోట్ల మారణకాండ సృష్టించాలని నిర్ణయించుకున్నారు. అసలు దాడి చేయాలనుకున్నది ఈ మూడు చోట్ల.. 2 రోజుల ముందే పహల్గాంకు ఏప్రిల్ 22న, జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై సాయుధ ఉగ్రవాదులు కాల్పులు జరిపిన ఘటనకు సంబంధించి సంచలన విషయాలు ఒక్కక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డ పహల్గాంలోని బైసరన్ లోయకు రెండు రోజుల ముందే చేరుకున్నట్టు తెలుస్తోంది. ఏప్రిల్ 22 దాడికి రెండు రోజుల ముందు బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని కూడా నివేదిక పేర్కొంది. అంతేకాదు, వాస్తవానికి ఉగ్రవాదులు మరో మూడు చోట్ల మారణకాండ సృష్టించాలని భావించినట్టు తెలుస్తోంది. అరు వ్యాలీ, ఎమ్యూజ్ మెంట్ పార్క్, బేతాబ్ వ్యాలీ ప్రదేశాలపై దాడి చేయాలని ఉగ్రవాదులు మొదట ప్రణాళిక వేసుకున్నారని నిఘా వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ ప్రదేశాలలో భద్రతా దళాలు ఉండటం వల్ల వారి ప్రణాళిక విఫలమైందని సమాచారం. బైసరన్ లోయ దాడికి సంబంధించి ఉగ్రవాదులకు నలుగురు భూగర్భ కార్మికులు సహాయం చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించి అధికారులు దాదాపు 20 మంది ఉగ్రవాదులను గుర్తించగా, మరికొందరిని కూడా అరెస్టుచేశారు. దాడికి సంబంధించి మొత్తం 186 మందిని విచారిస్తున్నారు. బైసరాన్ వ్యాలీలో నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదులు ఇంకా జమ్ము కశ్మీర్‌లోనే ఎన్ఐఏ అధికారులు అనుమానిస్తున్నారు. ఉగ్రఘటన జరిగి వారం రోజులు గడిచినా దాడికి పాల్పడిన

## భద్రతా దళాలతో వెనుకంజవేసిన ముష్కరులు

ముష్కరులు మాత్రం ఇంకా కశ్మీర్‌లోనే దాగి ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు ఎన్ఐఏ వర్గాలు తాజాగా వెల్లడించాయి. ముష్కరులు దక్షిణ కశ్మీర్‌లో తలదాచుకున్నట్లు ఎన్ఐఏ వర్గాలు భావిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలు ఉన్నట్లు తాజాగా వెల్లడించాయి. ఒకవేళ భద్రతా బలగాలు వారిని గుర్తించి కాల్పులు జరిపితే.. కవర్ ఫైర్ చేసేలా మరింతమంది ముష్కరులను వీరికి బ్యాకప్‌గా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ ఉనికి బయటపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు సదరు వర్గాలు గుర్తించాయి. ఆహార సామగ్రితోపాటు ఇతర ముఖ్యమైన వస్తువులను తమవెంట తీసుకెళ్లినట్లు గుర్తించామని ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. అటవీ ప్రాంతంలో ఎక్కువ కాలం గడిపినా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లూ చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. అంతేకాదు దక్షిణ కశ్మీర్ ప్రాంతంలో మరింత మంది ఉగ్రవాదులు దాక్కొని ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**మరో ఉగ్రకుట్ర గుట్టురట్టు**

దేశంలో మరో ఉగ్రదాడి గుట్టు చేసారు. పంజాబ్ పోలీసులు జాయింట్ ఆపరేషన్తో ఈ ముప్పు తప్పింది. పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లోని భరోపాల్ గ్రామంలో ఈ ఉగ్రమూక బాగోతం బట్టబయలైంది. దుండగులు ఆయుధాల అక్రమ రవాణాకు ఉపక్రమిస్తోన్న తరుణంలో బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు చాకచక్యంగా ఉగ్రమూక ఉనికిని పసిగట్టి పెద్ద ముప్పును తప్పించారు. సరిహద్దు భద్రతా దళం, పంజాబ్ పోలీసుల సంయుక్త ఆపరేషన్లో భాగంగా అమృత్‌సర్ జిల్లాలోని సదరు గ్రామం నుండి రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఇవాళ బిఎస్ఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. భరోపాల్ గ్రామం సమీపంలో ఈ ఆపరేషన్ జరిగింది. స్వాధీనం చేసుకున్న వస్తువులలో రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఆరు మ్యాగజైన్‌లతో మూడు పిస్టళ్లు ఇంకా 50 లైవ్ రౌండ్లు ఉన్నాయి. పంజాబ్ పోలీసులతో వేగంగా సమన్వయం చేసుకోవడం వల్లే ఒక పెద్ద ఉగ్రవాద ఘటన జరగకుండా నిరోధించాం" అని బిఎస్ఎఫ్ అధికారి తెలిపారు. గత వారం రోజుల్లో భారత అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో భారీగా పట్టుబడ్డ ఆయుధాలు, పేలుడు పదార్థాల రికవరీలలో ఇది ఒకటి. కొన్ని రోజుల క్రితం, అమృత్‌సర్‌లోని సహోవాల్ గ్రామంలో ఇలాంటి ఉమ్మడి ఆపరేషన్‌లో ఐదు హ్యాండ్ గ్రెనేడ్‌లు, 4.50 కిలోల ఆర్‌డిఎక్స్, నాలుగు పిస్టళ్లు, 220 రౌండ్లు, రెండు రిమోట్ కంట్రోల్‌లు, బ్యాటరీ ఛార్జర్ స్వాధీనం చేసుకున్నారు.



## బంగ్లా బోర్డర్ వెంబడి
# నిరంతర పహారా
## మరింత భద్రతాకార్యాచరణ పెంచిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మరిన్ని అలజడులు సృష్టించేందుకు పాకిస్థాన్ ప్రయత్నించే అవకాశాలున్నాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆక్రమంలో పొరుగునున్న బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల వద్ద సైతం భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. బంగ్లాదేశ్‌లో కొలువు తీరిన మహ్మద్ యూనస్ సర్కార్ పాకిస్థాన్‌తో స్నేహ సంబంధాలను కొనసాగిస్తోంది. అదీకాక బంగ్లాదేశ్‌లోని తీవ్రవాద వర్గాలతో సంబంధాలు బలోపేతం చేసుకొనేందుకు పాకిస్థాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని స్పష్టం చేశాయి. దీంతో బంగ్లాదేశ్‌ను స్థావరంగా చేసుకొని ఈతీవ్రవాద గ్రూప్‌ల ద్వారా భారత్‌లో అలజడులు రేపే అవకాశ ముందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ సరిహద్దు ప్రాంతంలో గస్తీని మరింతపెంచాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు సూచించాయి. అదీకాక భారత్‌లో వక్ఫ్ సవరణ బిల్లు ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందింది. సదరు బిల్లు ఆమోదాన్ని పొందడాన్ని వ్యతిరే కిస్తూ.. భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు.. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షీదాబాద్ జిల్లాలో పలు హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ముగ్గురు మరణించగా.. వంద లాది మంది తీవ్రంగాగాయపడ్డారు. మర్షీదాబాద్ జిల్లాలో ఈ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోవడానికి బంగ్లాదేశ్‌లోని దుండగులుకారణమంటూ కేంద్రానికి నిఘా వర్గాలు ఇప్పటికే నివేదిక అందించింది. ఇదే విషయాన్ని ఆర్మీ అధికారులకు నిఘా వర్గాలు తాజాగా వివరించాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మళ్లీ అలజడులు జరిగే అవకాశముందని అభిప్రాయం వ్యక్త మవుతోంది. దీంతో బంగ్లాదేశ్, మయన్మార్ దేశాలతో సరిహద్దులుగా ఉన్న భారత్ భూభాగంగా మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా దాడికిముందు మిలిటెంట్లలో ఒకరితో బంగ్లాదేశ్ కేర్‌టేకర్ ప్రధాని మహ్మద్ యూనస్‌మాట్లాడారన్న వార్తలు గుప్పుమన్నాయి. ఈపరిణామాల నేపథ్యంలో ఇపుడు బంగ్లాదేశ్ భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతోంది. అటుచైనా, ఇటు పాకిస్థాన్‌లు బంగ్లాకు చేరు వయ్యేందుకు తహతహలాడుతున్న క్రమంలో భారత్ సరిహద్దు మొత్తం గస్తీని, భద్రతను మరింతపెంచాలని ఆదేశాలు జారీ అయ్యాయి.



## పహల్గాంలో మళ్లీ పర్యాటకుల సందడి

**శ్రీనగర్, మే 1:** జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్‌లో గల మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడితో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ముష్కరులు సృష్టించిన నరమేధంలో 26 మంది బలయ్యారు. అయితే, ఈ దాడి తర్వాత జనం ఆ ప్లేస్‌కు వెళ్లేందుకు కాస్త వెనకడుగు వేసినప్పటికీ.. మళ్లీ పెహల్‌గామ్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతానికి పర్యాటకులు క్యూ కడుతున్నారు. దాడి అనంతరం రెండు మూడు రోజులు నిర్మానుష్యంగా మారిపోయినపెహల్‌గామ్ ప్రాంతం.. ప్రస్తుతం టూరిస్టులతో కళకళలాడుతోంది. వేసవిలో కశ్మీర్ అందాలను ఆస్వాదించేందుకు టూరిస్టులు మళ్లీ పహల్‌గామ్ బాటపడుతున్నారు. అక్కడ అందమైన ప్రదేశాల్లో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఫ్యామిలీతో కలిసి వ్యాలీని చుట్టేస్తున్నారు. ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

మరోవైపు కశ్మీర్ లోయలో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో జమ్ము కశ్మీర్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను మూసివేసింది. లోయలో మొత్తం 87 పర్యాటక ప్రాంతాలుండగా.. అందులో 48 ప్రాంతాలను మూసివేసింది. ఆ ప్రాంతాల్లో సాయుధ బలగాలతో భద్రత కల్పించిన తర్వాతే వాటిని తిరిగి ఓపెన్ చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న టూరిస్ట్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

## అక్కను ప్రేమిస్తున్నాడని తమ్ముళ్ల ఘాతుకం

**న్యూఢిల్లీ, మే 1:** తమ అక్కను ప్రేమిస్తున్నాడన్న కోపంతో ఇద్దరు మైనర్లు దారుణానికి ఒడిగట్టారు. వార్నింగ్ ఇచ్చినా వినకపోవడంతో అక్క ప్రియుడ్ని చంపడానికి సిద్ధమయ్యారు. స్నేహితుడితో కలిసి ప్లాన్ వేశారు. అక్క ప్రియుడ్ని దొరకబుచ్చుకుని నడిరోడ్డుపై కత్తులతో దాడి చేశారు. ఇష్టం వచ్చినట్లు పొడిచారు. తీవ్రంగా గాయపడ్డ బాధితుడు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నాడు. ఈ సంఘటన ఢిల్లీలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే ఢిల్లీకి చెందిన లావిష్ తన కటుంబంతో కలిసి రానా పార్క్‌లోని లిబాస్‌పూర్‌లో ఉంటున్నారు. లావిష్ బదార్ పూర్‌కు చెందిన ఓ బిల్డర్ దగ్గర పని చేస్తున్నాడు. షాలీమార్ భాగ్‌లోని లయన్ బ్లడ్ సెంటర్‌లో పని చేస్తున్న ఓ యువతితో అతడికి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఈ ప్రేమ విషయం యువతి ఇద్దరు తమ్ముళ్లకు తెలిసింది. వారు ఈ ప్రేమను వ్యతిరేకించారు. తమ అక్కకు దూరంగా ఉండాలంటూ గతంలో కొన్నిసార్లు లావిష్‌కు వార్నింగ్ ఇచ్చారు. అయితే, లావిష్‌మాత్రం వారి వార్నింగ్ పట్టించుకోలేదు. దీంతో అతడ్ని చంపాలని నిశ్చయించుకున్నారు. మరో మిత్రుడి సాయం తీసుకున్నారు. మంగళవారం నాలుగు గంటల సమయంలో అతడిపై దాడికి తెగబడ్డారు. పట్ట పగలు నడిరోడ్డుపై అతడ్ని కత్తులతో పొడిచారు. లావీష్‌కు వారి నుంచి తప్పించుకోవడానికి పరుగులు పెట్టాడు. ఒంటి నిండా గాయాలతో ఉన్న అతడ్ని చూసిన పాదచారులు.. వెంటనే దగ్గరలోని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

# భారత్‌లోని పాకిస్తానీలకు కేంద్రం గుడ్‌న్యూస్!



**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థానీయులంతా స్వదేశానికి వెళ్లిపోవాలంటూ కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 30వ తేదీ లోపు వారంతా భారత్ విడిచి వెళ్లాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అయితే ఈ ఆదేశాలపై భారత్ కాస్తా వెనక్కి తగ్గింది. ఆ క్రమంలో పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లాలంటూ జారీ చేసిన ఆదేశాలను కేంద్రం గురువారం కొంతమేర సవరించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు.. వాఘా అట్టారీ సరిహద్దు నుంచి పాకిస్థానీలు స్వదేశానికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులోభాగంగా సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. సరిహద్దులోని అట్టారీ, వాఘా సరిహద్దును సైతం మూసివేస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు ఏప్రిల్ 30వ తేదీ తుది గడువుగా నిర్ణయించింది. ఇక న్యూఢిల్లీలోని పాక్ రాయబారిని సైతం భారత్ వీడి వెళ్లాలని స్పష్టంచేసింది. అందుకు వారం రోజులు గడువు విధించింది. దీంతో చాలా వరకు భారత్‌లోని పాకిస్థానీలు దేశం వీడి స్వదేశానికి పయనమయ్యారు. అలాగే వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీల ఆచూకీ కనుగొని వారి వివరాలను సైతం కేంద్రానికి ఇవ్వాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశంలోని సీఎంలకు ఫోన్ చేసి మరి స్పష్టం చేశారు.

# భారత్‌తో యుద్ధమంటే పాక్‌కు వణుకే



## 1993లో సిఐఎ పత్రం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో భారత్ 36 గంటల్లో తమపై దాడి చేస్తుందని పాకిస్థాన్ సమాచార మంత్రి అలావుల్లా తరార్ పేర్కొనడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ పరిస్థితుల్లో 1993లో భారత్-పాక్ సంబంధాలపై అమెరికా నిఘా సంస్థ ఓ రహస్య అంచనాలు ప్రచురించింది. ఇస్లామాబాద్‌కు న్యూఢిల్లీ అంటే లోలోపల ఉన్న భయాలను దీనిలో వెల్లడించింది. నేషనల్ ఇంటెలిజెన్స్ ఎస్టిమేట్ (ఎన్ఐఇ) ఇరు దేశాల సంబంధాలను పరిశీలించి ఈ పత్రాన్ని తయారుచేసింది. ఒకవేళ యుద్ధం మొదలైతే.. దానికి కశ్మీర్ కారణం ఉంటుందని అంచనా వేసింది. పాకిస్థాన్ ఆ సమయంలో కచ్చితంగా వెనుకంజ వేస్తుందని తెలిపింది.

**1993 అంచనాలు ఇవి..**

నాడు ఎన్ఐఇ సిఐఎకు పనిచేసే బ్రూస్ రీడెల్ నేతృత్వంలో పత్రాన్ని సిద్ధం చేశారు. నాటికి భారత్‌లో బాబ్రీ మసీద్ ఘటన చోటుచేసుకోగా.. పాక్ అంతర్గత కలహాలతో సతమతమవుతోంది. అణ్వాయుధాల విషయం ఇంకా బాహ్య ప్రపంచానికి తెలియలేదు. నాడు సిఐఎ అంచనా ప్రకారం ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి యుద్ధం జరగడానికి 20 శాతం అవకాశం ఉంది. దీనికి తప్పుడు అంచనాలు, కవ్వింపు చర్యలు, ప్రతిచర్య, పెద్ద ఉగ్రదాడి, సైనిక విన్యాసాలపై అపోహలు, హఠాత్తుగా చెలరేగే మత విద్వేషాలు వంటివి కాణం కావచ్చని పేర్కొంది.

ఇక ఇటు భారత్ కానీ అటు పాకిస్థాన్ కానీ యుద్ధం కోరుకోవడం లేదని ఆ పత్రం వెల్లడించింది. కానీ, భారత్ ఎదుగుదలను చూసి పాక్ నిర్ఘాంతపోయి.. కశ్మీర్‌లో వేర్పాటువాద శక్తులతో చేతులు కలపడం, ఉగ్రవాదులతో జట్టు కట్టడం వంటివి చేసే అవకాశం ఉందని వెల్లడించింది. కశ్మీర్‌ను వేరు చేసేందుకు సాయుధ ఉగ్రమూకలకు శిక్షణ, ఆయుధాలు సమకూర్చడం వంటివి చేస్తుందని పేర్కొంది.

**పాక్ వ్యూహాత్మక భయం..**

అప్పటికే ఆధిపత్యం భారత్‌వైపు మొగ్గిందని పేర్కొంది. ఆర్థికంగా, సైనిక పరంగా, దౌత్యపరంగా న్యూఢిల్లీ వేగంగా ఎదుగుతోందని అభివర్ణించింది. ఇరు దేశాల మధ్య ఆ అంతరాన్ని పాక్ అందుకోలేదని వెల్లడించింది. ఆ సమయంలో భారత్‌కు కేవలం అంతర్గత సమస్యలు, ఆర్థిక వృద్ధి సవాలుగా ఉంది. నాడు పివి నరసింహారావు ప్రధానిగా, మన్మోహన్‌సింగ్ ఆర్థిక మంత్రి ఉన్నారు. ఇక పాకిస్థాన్ మాత్రం సైనిక పాలన, రాజకీయ అస్థిరత, ఆర్థిక పతనం మధ్య ఊగిసలాడుతోంది. ఆ దేశంలో భయంతోనే.. కశ్మీర్‌లో విద్వేషాలను మరింత ఎగదోసింది. ఇక ఈపత్రం కేవలం సిఐఎ మాత్రమే విశ్లేషించకుండా శ్వేతసౌధం, విదేశాంగ శాఖకు బ్రీఫింగ్ ఇచ్చేందుకు వినియోగిస్తారు. బిల్ క్లింటన్ హయాం నుంచి దక్షిణాసియాకు ప్రాధాన్యం పెరిగింది.

# రాణా నమూనాలు సేకరణకు కోర్టు అనుమతి



**న్యూఢిల్లీ, మే 1:** ముంబయి ఉగ్రదాడి కేసులో ప్రధాన సూత్రధారి తహవ్వుర్ హుస్సేన్ రాణా వాయిస్, చేతిరాత నమూనాలను సేకరించేందుకు దిల్లీ కోర్టు అనుమతి ఇచ్చింది. నమూనాలను సేకరించాలని బుధవారం ఎన్ఐఏ అభ్యర్థించగా, ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి చందర్ జిత్ సింగ్ ఈ మేరకు ఆమోదం తెలిపారు. ఇక సోమవారమే రాణా ఎన్ఐఏ కస్టడీని దిల్లీ కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన 18రోజుల కస్టడీ గడువు ముగియడం వల్ల రాణాను కోర్టు ముందు హాజరుపర్చారు. ఈ క్రమంలోనే ప్రత్యేక కోర్టు మరో 12 రోజులపాటు కస్టడీకి పొడిగించింది. ఇక ఎన్ఐఏ కస్టడీలో ఉన్న రాణాను ఇటీవల ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారించగా, తప్పించుకునే విధంగా సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. విచారణకు ఏ మాత్రం సహకరించలేదని సమాచారం. 26/11 ముంబయి ఉగ్రదాడులతో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో రాణా వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇక తహవ్వుర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడులకు ముందు ఆకుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి తహవూర్ రాణా సహకరించినట్లు ఆరోపణలున్నాయి. 15ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహి స్తున్నపుడు అతడికి హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబయిలో ఉగ్రదాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉన్నట్లు తెలియడం వల్ల రాణా, హెడ్లీపై ఉగ్రదాడులు, కుట్ర కేసులు నమోదు చేశారు.

26/11 దాడులు జరిగిన ఏడాది తర్వాత షికాగో ఎఫ్‌బీఐ అధికారులు రాణాను అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 14 ఏళ్ల పాటు అమెరికా జైల్లో శిక్ష అనుభవించిన అతడిని అప్పగింత ప్రక్రియలోభాగంగా భారత్ తీసుకొచ్చారు. అయితే అంతకుముందు విచారణలో పలువు కీలక విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ఆర్మీ వైద్యదళంలో కొంత కాలం పనిచేసి బయటికొచ్చినట్లు, ఆ తర్వాత కూడా లష్కరే ఉగ్రవాదులు, పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ సంబంధీకులను కలిసేటప్పుడు ఆర్మీ యూనిఫాంనే రాణా ధరించేవాడని సమాచారం.

## ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు.. జెరూసలెంను అలుముకున్న పొగ

**జెరూసలెం, మే 1:** ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు చెలరేగింది. జెరూసలెం శివారులోని అడవుల్లో మంటలు ఎగసిపడుతున్నాయి. ఆ నగరంలో దట్టమైన పొగ అలముకుంది. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. 24 గంటల్లో వేలాది మంది స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. దేశ చరిత్రలో అతిపెద్ద అగ్నిప్రమాదాల్లో ఒకటిగా దీనిని అధికారులు అభివర్ణిస్తున్నారు. కార్చిచ్చు కారణంగా 13 మంది గాయపడ్డారు. అయితే ప్రాణనష్టం ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం ఈ కార్చిచ్చు దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వాతావరణం పొడిగా ఉండటం, బలమైన గాలుల వల్ల ఈ మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ అగ్ని కీలలు జెరూసలెం నగరానికి చేరుకోవచ్చని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. ఇది జాతీయ అత్యవసర పరిస్థితి అని అన్నారు. జెరూసలెంను రక్షించుకోవడం ప్రస్తుత ప్రాధాన్యం అని పిలుపునిచ్చారు. టెల్ అవీవ్, జెరూసలెంను కలిపే రోడ్డును మూసివేశారు. రహదారులు మొత్తం దట్టమైన పొగ కమ్ముకుంది. రోడ్డు మార్గంలో మంటలు చుట్టుముట్టడంతో, పలువురు తమ వాహనాలు విడిచిపెట్టి పెరుగెడుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సహాయక చర్యల కోసం సైన్యం కూడా రంగంలోకి దిగింది. అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు.

# అయోధ్య శిఖరంపై బంగారు కలశం



**అయోధ్య, మే 1:** అయోధ్య రామాలయ శిఖరంపై బంగారు తాపడంతో చేసిన కలశాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. 20 గేజ్ రాగి షీట్‌కు బంగారు పూత వేసి దాన్నే ఆలయ శిఖరంపై ప్రతిష్ఠించనున్నారు. మరోవైపు, ఆలయ మొదటి అంతస్తులోని రామ దర్బార్‌లో బంగారు తలుపును ఏర్పాటు చేయనున్నారు. రామ భక్తులు కోరుకున్నట్లుగానే ఆలయ శిఖరంపై కలశాన్ని ఏర్పాటు చేయబోతున్నామని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ అనిల్ మిశ్రా తెలిపారు. భక్తుల కల త్వరలో నెరవేరబోతోందని చెప్పారు. కలశంపై బంగారు పూత పూసే పని జరుగుతోందని వెల్లడించారు. ప్రాకార నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. బంగారు తాపడం చేయనున్న కలశం శరవేగంగా రామాలయ నిర్మాణ పనులు మరోవైపు, రామ దర్బార్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. రామ దర్బార్‌లో బంగారు తలుపును త్వరలో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రామమందిరంలో ఏడు మండపాల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్నట్లు వెల్లడించారు. రామ్ దర్బార్‌లోని విగ్రహాలు ఈ నెలలో వచ్చే అవకాశం ఉందన్నారు. ఆలయ ఈశాన్యంలో శివాలయం నిర్మాణం జరుగుతోంది. నైరుతిలో సూర్యదేవుని ఆలయం నిర్మితమవుతోంది. రామమందిరంలో ఏడు మండపాల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్నాయి. అన్ని విగ్రహామూర్తులు ఆలయ సముదాయానికి చేరుకున్నాయి.

## ఖనిజాల ఒప్పందంపై ఎట్టకేలకు
# ఉక్రెయిన్-యుఎస్ సంతకం

**వాషింగ్టన్, మే 1:** ఉక్రెయిన్-అమెరికా మధ్య ఎట్టకేలకు అరుదైనఖనిజాల తవ్వకాల ఒప్పందం కుదరింది. యుఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బీసెంట్, ఉక్రెయిన్ ఫస్ట్ డిప్యూటీ ప్రధాని యులియా సిర్దెంకో ఈ ఒప్పందంపై సంతకం చేశారు. దీంతో ఉక్రెయిన్‌లో అరుదైన సహజ వనరులు అయిన అల్యూమినియం, గ్రాఫైట్, చమురు, సహజవాయువు, ఇతర ఖనిజాలను తవ్వకునేందుకు అమెరికాకు అనుమతి లభించినట్టయింది.

ఈ ఒప్పందం కుదరడం వల్ల ఉక్రెయిన్‌లో అమెరికా సంయుక్త నిధిని ఏర్పాటు చేయనుంది. ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి చేపట్టాల్సి పలు అభివృద్ధి ప్రాజెక్టుల్లో యుఎస్ పెట్టుబడిదారులకు ప్రాధాన్యత లభించనుంది. ఈ ఒప్పందం కుదరడంపై అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఎక్స్‌లో పోస్టు చేసింది. 'ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి కావాల్సిన ఉమ్మడి పెట్టుబడి నిధిని స్థాపించడానికి ఉక్రెయిన్, అమెరికాలు సంతకం చేశాయి. స్వేచ్ఛాయుత, సార్వభౌమ, సంపన్నమైన ఉక్రెయిన్ కోసం ట్రంప్ నిబద్ధతను ఈ చరిత్రాత్మక ఆర్థిక భాగస్వామ్యం సూచిస్తుంది' అని తెలిపింది.


రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు తాము చొరవ తీసుకుంటామని, అందుకు బదులుగా ఉక్రెయిన్‌లో ఖనిజాల తవ్వకానికి తమను అనుమతించాలని యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ గతంలో ప్రతిపాదించిన విషయం విదితమే. ఈ యేడాది ఫిబ్రవరిలోనే ఈ ఒప్పందంపై ఇరు దేశాలుసంతకం చేయాల్సి ఉండగా, ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రంప్, జెలెన్‌స్కీ మధ్య మీడియా ముందే మాటల యుద్ధం జరిగింది. దీంతో అప్పటి నుంచి ఇది అలాగే ఉండిపోయింది. అయితే ఈ ఒప్పందం కోసం ఇరుదేశాలు చాలా రోజులుగా తెరవెనుక ప్రయత్నాలు సాగించాయి.

## ఐదు బాటిళ్ల లిక్కర్‌తాగి ప్రాణం తీసుకున్న యువకుడు

**కోలార్, మే 1:** మద్యం ఆరోగ్యానికి హానికరం అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రెగ్యులర్‌గా తాగితే లివర్ డామేజ్ అవ్వడంతో పాటు, హార్ట్ ఫెయిల్ అవుతుందని తెలిసినా కూడా కొంతమంది తాగేవాళ్లు ఉన్నారు. ఇక, స్పీడుగా మద్యం తాగితే ఉన్నపళంగా ప్రాణాలే పోతాయి. అయితే, ఈ విషయం తెలియక కర్నాటకలోని కోలార్ జిల్లా పూజారహళి గ్రామానికి చెందిన ఓ యువకుడు తన ప్రాణం కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే.. కార్తీక్ అనే 21 ఏళ్ల యువకుడు నీళ్లు కలపకుండా 5 క్వార్టర్ల మద్యం బాటిల్లు తాగుతానంటూ తన స్నేహితులతో పందెం వేశాడు. ఓడిపోతే తాను రూ. 10 వేలు ఇస్తానని వెంకట రెడ్డి అనే వ్యక్తితో సవాలు కూడా చేసినట్లు తెలుస్తోంది. పందెం కుదరడంతో కార్తీక్ తన దగ్గర ఉన్న డబ్బుతో ఐదు బాటిళ్ల మద్యాన్ని తెచ్చుకున్నాడు. ఒక్క చుక్క నీరు కూడా కలపకుండా ఏకంగా 5 బాటిళ్ల మద్యాన్ని గడగడా తాగేశాడు. ఆ ఆల్కహాల్ అతని శరీరంలోకి చేరడంతో కార్తీక్ ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. వెంటనే అతడిని కోలార్ జిల్లాలోని ముల్బాగల్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ కార్తీక్ చికిత్స పొందుతూ తన ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంకట రెడ్డి సహా ఆరుగురు వ్యక్తులపై నంగలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# మండలంలో నాలుగు పశువైద్యశాలలు - పశు వైద్యాధికారి ఒక్కరూ లేరు



**ప్రభాతవార్త చాట్రాయి :**
చాట్రాయి మండలంలో నాలుగు ప్రభుత్వ పశువైద్యశాలలో ఉన్నప్పటికీ ఒక పశు వైద్యాధికారి కూడా లేకపోవడంపై రైతులు పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో చాట్రాయి, చనుబండ, చిత్తపూరు, పోలవరం గ్రామాలలో పశు వైద్యశాలలో ఉన్నాయి.గత నాలుగు సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ ఉన్నతాధికారులు గాని పాలకులు గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో పశుపోషకుల ఇబ్బందులు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా తెలుగుదేశం పార్టీ నాయకులు పశువైద్యను నియమించాలని పలుమార్లు ఉన్నతాధికారులకు అర్జీలు కూడా సమర్పించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తయినప్పటికీ ఏనాడు నాయకులు పశు వైద్యాధికారి నియమించడంపై మంత్రి పార్థసారథి దృష్టికి తీసుకెళ్లిన దాఖలాలు లేవు. నూజివీడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు కావడంతో ఈ నియోజకవర్గంలో అన్ని శాఖల అధికారులు పుష్కలంగా ఉంటారని అందరూ భావించారు. కానీ రైతులకు ఉపయోగపడే ప్రధానమైన పశు వైద్యానికే నోచుకోకపోవటంపై పలువురు ఆందోళన చెందుతున్నారు. మెట్ట ప్రాంతమైన చాట్రాయి మండలంలో ఎక్కువమంది పశు పోషణ చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. పశువుల నుండి వచ్చే ఆదాయం మీదే వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నారంటే సందేహం లేదు. చాట్రాయి మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉండగా అన్ని గ్రామాలలో కలిపి ఆవులు, దూడలు
2500పైగా ఉండగా, పాడి గేదలు 25 వేలకు పైగా ఉన్నాయి. ఇక మేకలు 20 వేల వరకు ఉండగా గొర్రెలు 12 వేల వరకు ఉన్నాయి. ఈ విధంగా పాడి సంపద ఎక్కువ ఉన్న ఈ మండలంలో పశు వైద్యాధికారి లేకపోవడంపై పలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువులకు ఎటువంటి అనారోగ్యం వచ్చినా గ్రామాలలో ఉన్న చిన్నపాటి వైద్యులతో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాట్రాయి మండలానికి ఇన్చార్జి పశువైద్యాధికారిని చింతలపూడి నుండి నియమించినప్పటికీ ఇన్ని గ్రామాలకు న్యాయం చేసే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో పశుపోషకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. ఇప్పటికైనా మంత్రి పార్థసారథి స్పందించి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి చాట్రాయి మండలంలో పశువైద్యాధికారులను నియమించాలని పలువురు కోరుతున్నారు.

# చంద్రబాబు ఒకే రోజు ఫించన్ పెంపు చారిత్రాత్మక నిర్ణయం

## వృద్ధులకు ఫించన్ సొమ్ము అందజేసిన మంత్రి రామానాయుడు.



**ప్రభాతవార్త పాలకొల్లు :**
ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకే రోజున పెద్ద ఎత్తున ఫించన్ సొమ్ము పెంచి అందిస్తున్నారని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పూలపల్లి లో గురువారం వృద్ధులకుఆయన ఫించన్ సొమ్మును అందజేశారు. ఇంటి అరుగు మీద కూర్చున్న వృద్ధురాలిని పేరు అడిగి టిఫిన్ చేసావా... ఆరోగ్యం బాగుందా అంటూ పలకరించి చంద్రబాబు పంపారని నాలుగు వేలును ఆమెకు మంత్రి రామానాయుడు అందజేశారు. మరో ఇద్దరికి మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ తో కలిసి ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులకు రూ 3వేలు నుంచి 4వేలుకు, దివ్యాంగులకు 3 వేలు నుంచి 6 వేలుకు, మంచం మీద ఉన్న వారికి 5 వేలు నుంచి 10 వేలు, 15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామన్నారు. జగన్కు వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని పనిచేసే ప్రభుత్వానికి , పనిచేయని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. చంద్రబాబుకు ఏ ఆదరణ లేక నిరాధారణకు గురైన వృద్ధులు, వితంతువులు,దివ్యాంగుల పట్ల ప్రేమ, మానవత్వం ఉందన్నారు.నాడు జగన్ రంగుల మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు వితంతువులు దివ్యాంగులపై పెట్టలేదు అన్నారుదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీకి నెలకు మూడు వేల కోట్లు చొప్పున చొప్పున ఐదేళ్లకు ?1,80,000 కోట్లు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదవాడి ఇంటి గుమ్మం దగ్గరకు వెళ్లి పెన్షన్ సొమ్మును స్వయంగా అందిస్తున్నారని గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదని మంత్రి రామానాయుడు తెలిపారు. చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగో లేకపోయినా కూటమి ప్రభుత్వాన్ని దీవించిన అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమం దిశగా మంచి పాలన అందిస్తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కోడి విజయ భాస్కర్ ఎండిఓ ఉమామహేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ పాలసీను, ఎలక్ట్రికల్ ఏఈ విగేస్న శ్రీహరి రాజు,గుబ్బల హరిప్రసాద్, ఉ నికల నాగేశ్వరరావు, పాలపర్తి చాంద్ రాజు, గోనేడ రామకృష్ణ, గబ్బిడి నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల హక్కులు సంక్షేమంపై అవగాహన



**ప్రభాతవార్త నరసాపురం :**
అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా నరసాపురం మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎన్.టి. ఆర్ కాలనీ లో ఉన్న గృహ నిర్మాణ పనివారల సంఘం భవనం నందు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు స్థానిక సీనియర్ సివిల్ జడ్జి జి. గంగరాజు ముఖ్య అధితి గా పాల్గొని అందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులందరూ వారికి సంభంధించిన చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని, నల్సా రూపొందించిన అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయసేవలు పథకం పై అవగాహన కల్పించారు. అసంఘటిత రంగాలలోని కార్మికుల ప్రయోజనాల కోసం చాలా పథకాలు మరియు సంక్షేమ చట్టాలు బోర్డులు మరియు కార్పొరేషన్ల సంస్థాగత యంత్రాంగాల ద్వారా అమలు చేయబడతాయి. ఇటువంటి పథకాలు మరియు చట్టాలు సామాజిక భద్రతా చర్యల స్వభావం కలిగి ఉంటాయి. కార్మిక శాఖ ద్వారా అందే రాష్ట్ర సంక్షేమ పథకాలు అందరూ తెలుసుకోవాలన్నారు. కార్మికుల ఉచిత న్యాయ సహాయాన్ని పొందే హక్కు న్యాయ సేవాదికార చట్టం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. యాదగిరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి . హెచ్.బాలాజీ, లీగల్ సర్వీసెస్ నామినేట్ సభ్యులు సి . హెచ్ దానయ్య నాయుడు, వై. డి ఫణికర్,



భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి, ట్రెజరర్, లేబర్ ఆఫీసర్ కె.బి.ఆర్ శర్మ, కోర్టు లైజన్ అధికారి సూర్య భాస్కర్, పి.ఎల్.వి లు ప్రభాకర్, రాంబాబు, ప్రతిభ, తాపీ వర్కర్స్ పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమం పై యాజమాన్యం దృష్టి పెట్టాలి

**జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త:** యాజమాన్యాలు కార్మిక సంక్షేమం పై పూర్తిస్థాయి దృష్టి పెట్టాలని జంగారెడ్డిగూడెం జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ సిహెచ్ కిషోర్ కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మారుతి గ్యారేజీ నందు మే డే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంస్థ చైర్మన్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు తమ వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలని హితవు పలికారు. మారుతున్న సమాజం ప్రకారం కార్మికులు వృత్తి నైపుణ్యం ను




పెంపొందించుకోవాలని హితవు పలికారు. జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె ఎస్ ఆర్ తేజస్విని మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో పనిచేసే ప్రతి కార్మికుడికి అవసరమైనప్పుడు న్యాయ సహాయం కోసం మండల న్యాయ సేవధికారి సంస్థను సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి ఎస్ ఆర్ మూర్తి, న్యాయవాదులు అచ్యుత శ్రీనివాసరావు, పి.వీ కృష్ణారెడ్డి, జువ్వల బాబ్జి,టీ మణిదీప్,వర్క్ షాప్ మేనేజర్ భాష,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభించిన నాయకర్



**ప్రభాతవార్త నరసాపురం :**
నరసాపురం పట్టణంలోని పలు వార్డుల్లో పాత కాలనీ, కొత్త కాలనీ, హౌసింగ్ బోర్డ్, కోర్టు ప్రాంతాలలో నూతన విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లను ప్రభుత్వం విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సరఫరా నిరవధికంగా అందించేందుకు ఈ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. తరువాత ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు జరిపిన మేడే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్మికుల హక్కులు, సేవలు అమూల్యమైనవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కోటిపల్లి





వెంకటేశ్వరరావు కోటిపల్లి సురేష్ వలవల నాని ఆకన చంద్రశేఖర్ గంట కృష్ణ వాతాడి కనకరాజు గుబ్బల మారాజు నిప్పులేటి తారక రామారావు కౌన్సిలర్లు తోట అరుణ కొప్పాడ కృష్ణవేణి బొమ్మిడి సూర్యకుమారి భారతి సురేష్ వట్టిప్రోలు సతీష్ మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతి పరమేశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహణ

**మొగల్తూరు మే 1(ప్రభాతవార్త)**
సీతారాంపురం సౌత్ గ్రామపంచాయతీ పరిధిలో మంగళ గుంట పాలెం వెళ్లే రహదారి ప్రక్కన నర్సాపురం వాస్తవ్యులు డాక్టర్ కొప్పర్తి వేణుగోపాలరావు-రాజేశ్వరి మరియు వారి కుమారుడు డాక్టర్ కొప్పర్తి నరేంద్రనాథ్-వినీల దంపతుల ఆర్థిక సహాయంతో నిర్మించిన శ్రీ పార్వతీ పరమేశ్వర ఆలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్త పల్లి సుబ్బరాయుడు పాల్గొని స్వామి దర్శించుకున్నారు ఆలయ అర్చకులు కొత్త పల్లి సుబ్బారాయుడిని వేద ఆశీర్వాదం అందించి సత్కరించారు వారితో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు



### సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహణ

కాళీపట్నం పడమర పంచాయతీలో జ్ఞాన సాయి ఆలయమునందు గురువారం సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాశ్వత అన్నదాతలు ఆస్ట్రేలియా చెందిన పి నందకిషోర్ రజిని కుమారి దంపతుల కుమార్తె ఆద్య పుట్టినరోజు సందర్భంగా మరియు భీమవరం వాస్తవ్యులు సాయిరాజు కిషోర్ గోపాలకృష్ణంరాజు సుజాత దంపతుల పెళ్లిరోజు సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారి ఆర్థిక సహాయంతో భారీ అఖండ అన్న సమారాధన నిర్వహించారు కావున భక్తులు పలు గ్రామాలు నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్న సమారాధన స్వీకరించారు కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యముల కలగకుండా దగ్గరుండి చూసుకున్నారు



# రామానుజుల వారికి రథోత్సవం

**ప్రభాతవార్త నరసాపురం :**
పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో శ్రీ ఆదికేశవ ఎంబర్ మన్నారు స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు తిరు నక్షత్ర ఉత్సవాలలో భాగంగా ఈరోజు అంగరంగ వైభవంగా రథోత్సవం జరిగింది. రథోత్సవంపై శ్రీ భగవత్ రామానుజ స్వామివారిని భారీ భక్తుల మధ్య ఊరేగింపు జరిగింది. రామానుజుల వారిని దర్శించుకుంటే సర్వపాపాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. నరసాపురం పురవీధుల్లో రథోత్సవం లో భక్తులు జై రామానుజ జై జై రామానుజ నామస్మరణలతో మారు మోగింది. భక్తులు వందలాదిగా ఏర్పడి రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పుప్పాల వెంకటకృష్ణ రావు, పుప్పల ఆదినారాయణ, కార్య నిర్వహణ అధికారి ఆర్ వి వి ఎస్ రామచంద్ర కుమార్, స్థానచార్యులు %ఖ% వెంకటాచార్యులు, ప్రధాన అర్చకులు రామ్మోహనాచార్యులు, శేషు, కృష్ణ,మోహన్, జగన్నాథం ఆచార్యులు, అర్చకులు సిబ్బంది టీ వెంకటేశ్వరరావు, వంట స్వామి రామానుజాచార్య మరియు భక్తులు పాల్గొన్నారు.



# శవ రాజకీయాలు తగదు

## -తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ధ్వజం

**తణుకు, మే 1( ప్రభాత వార్త )**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శవరాజకీయాలు మానుకోవాలని ఎక్కడైనా అనుకోని దుర్ఘటన జరిగితే శవాలపై పేలాలు ఏరుకునే చందంగా వ్యవహరించడం సిగ్గుచేటని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే జగన్‌మోహన్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు తాపత్రయపడుతున్నారని ఎద్దేవా చేశారు. గురువారం తణుకు కూటమి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా సింహాచలం దేవాలయం ప్రాంగణంలో జరిగిన దుర్ఘటనను రాజకీయ లబ్ధి కోసం వాడుకుని చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లపై ఆరోపణలు చేస్తూ బురద జల్లే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కుల, మత, వర్గ రాజకీయాలు చేస్తూ



పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చందనోత్సవం రోజున 16 వేల మందికి వీఐపీ పాసులు జారీ చేస్తే కూటమి ప్రభుత్వం సాధారణ భక్తులకు దర్శన భాగ్యం కలిగించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# అంగన్వాడి ఆకస్మిక సందర్శన

**భీమవరం మే 1 ప్రభాతవార్త:**
భీమవరం మండలం చిన్నఅమీరం సెంటర్ -3 అంగన్వాడి కేంద్రాన్ని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ సెక్రెటరీ పశ్చిమగోదావరి జిల్లా ప్రత్యేక అధికారి ఎ. సూర్య కుమారి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించారు. వారి పేర్లును అడిగి తెలుసుకొని పాటలు పాడించి సరదాగా గడిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు నేర్పిస్తున్న విద్యా బోధనలు పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల హాజరు పట్టి పరిశీలించారు. 15 మంది పిల్లలకు 9 మంది ఉండటం గమనించి పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంకు పంపేలా తల్లులను ప్రోత్సహించాలన్నారు. వారికి అందిస్తున్న ఆహారం మెనూ, ఆరోగ్య వివరాలను రిజిస్టర్ పరిశీలించి పిల్లలు బరువు, ఎత్తును స్వయంగా పరిశీలించారు. చిన్నారుల పోషణ యాప్ లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను, పరిసరాలను పరిశీలించి ఖాళీగా ఉన్న స్థలంలో ఆకుకూరలు పండించి ఆకుకూరలను వండి పిల్లలకు



పెట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆమె అంగన్వాడి కేంద్రాల్లో కార్యకర్తలు ఆయాలను ఉద్దేశించి మాట్లాడుతు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ మీ సొంత బిడ్డల్లా ఆదరించాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటించాలన్నారు. చిన్నారులను మంచిగా చూసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్శనలో సిడిపిఓ టి.కె.వి సూర్యకాంతం, సూపర్వైజర్ డి.అనిల్ కుమార్, అంగన్వాడి హెల్పర్లు, ఆయాలు, తదితరులు ఉన్నారు.

# ఐదు లీటర్ల సారా స్వాధీనం

**చాట్రాయి, మే 1, ప్రభాతవార్త :**
చాట్రాయి మండలం జనార్దనవరం గ్రామములో జరిపిన దాడులలో పామర్తి వీరయ్య ను అదుపులోకి తీసుకోని 05 లీటర్ల నాటు సారాయి ని స్వాదిన పరచుకొని ఇతనికి సారా సరఫరా చేస్తున్నపోతనపల్లి పెద్ద తండా కు చెందిన ధారవతు శోభనాద్రి పై కేసు నమోదు చేసినట్లు ఏలూరు జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.పాండు రంగారావు తెలిపారు. ఈ దాడులలో ఈ.యస్.టి.యఫ్ సబ్-ఇన్స్పెక్టర్ కే.యండి. అరీఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి.

అత్తిలి - మే 1 ( ప్రభాత వార్త ):ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. అత్తిలి పట్టణంలో పెన్షన్లు పంపిణీ చేసి అనంతరం బల్లిపాడు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణతో పాటు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు పి4 విధానంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. సమాజంలోని ఉన్నత కుటుంబాలు పేదలైన కుటుంబాలను దత్తత తీసుకుని పి4 విధానంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతినెల మొదటి రోజే రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేస్తున్నట్లు చెప్పారు. తణుకు నియోజకవర్గంలో 36 వేల పెన్షన్లు సుమారు రూ. 15 కోట్లు



మేర అందజేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ తణుకు నియోజకవర్గంలో 36 వేల పెన్షన్లు ఉదయం 9 గంటల సమయానికి 50 శాతం పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మండలంలోని సీతారాంపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్ గా ఉన్న జివిఎల్ఎన్ మూర్తి డాక్టరేట్ సాధించారు. ఆయన కృషిని అభినందిస్తూ కొండవీటి సత్యనారాయణ కొండవీటి త్రినాధ స్వామి అద్దాల శ్రీహరి ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ తదితరులు అభినందించారు.
ప్రభాతవార్త నరసాపురం రూరల్

## వనమాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కి పాలాభిషేకం.



ప్రభాతవార్త నరసాపురం : జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు వనమాల శ్రీనివాసరావు ఈరోజు కేంద్ర క్యాబినెట్ జనగణన తో పాటు కులగణన చేయాలని ఎన్నో సంవత్సరాలనుండి చేస్తున్న పోరాటాలకి ఈ రోజు కేంద్ర ప్రభుత్వం స్పందించి మా పోరాటం న్యాయభద్ధమైనది గా భావించి జనగణనతో పాటు సమగ్ర కుల గణన చేసేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కెబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్వాగతీస్తూ, ఇంత మంచి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుండి జనగణ లో సమగ్ర కుల గణన చెయ్యాలని, బిసి ల చట్ట సభలలో 50% రాజకీయ రిజర్వేషన్స్ కల్పించాలని, కేంద్రంలో బిసిలకోసం బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యాలని, ఓబీసీ క్రిమిలేయర్ తీసివేయ్యాలని, బిసి అట్రాసిటీ చట్టం తీసుకురావాలని ఈ ఐదు అంశాల మీద గల్లీ నుండి ఢిల్లీ వరకు చేసిన పోరాటాలకు ఈ రోజు ఫలితం కనబడిందని ఇది ప్రతి బీసీ గర్వించదగ్గ విషయం అన్నారు. కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే మా బిసిలా సమస్యలు అర్ధం చేసుకుని మోడీ సారాధ్యములో కెబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, మా బిసిలా సంపూర్ణ మద్దత్తు భారతీయ జనతాపార్టీకి ఉ ఒటుందని, అదేవిదంగా మిగిలిన న్యాయభద్ధమైన డిమాండ్స్ కూడ కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ మోడీ ప్రభుత్వం లో సాధించగలమనే ఆశభావాన్ని శ్రీనివాస్ వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో జాతీయ బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు సందక రామకృష్ణ,నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వాక వరలక్ష్మి,నియోజకవర్గం యువజన అధ్యక్షులు మోకా శంకర్, జిల్లా ప్రధానకార్యదర్శి దొంగ మురళి, నియోజకవర్గం ప్రధానకార్యదర్శి కోరాడ పాపారావు, పట్టణ యువజన అధ్యక్షులు కొల్లటి సాంబ మూర్తి రాజు,నియోజకవర్గం ఉపాధ్యక్షులు అద్దంకి భాస్కర్, నియోజకవర్గం యువజన అధ్యక్షులు రాజులపూడి సుధీర్ కుమార్, నియోజకవర్గం కార్యదర్శి కోలా కనకరాజు, నియోజకవర్గం కార్యనిర్వాహక అధ్యక్షులు కట్టుంగ నరేష్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు పట్నాల రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు మన్నెం గోవిందరాజు, వరద రామలింగేశ్వర రావు, కోలా శ్రీనివాస్, కొమ్ము వెంకట్రావు, గొర్ల దుర్గా ప్రసాద్, కోపనతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పునః నిర్మాణానికి యువత పెద్ద ఎత్తున తరలి వెళ్లాలి.

ముదినేపల్లి. మే 1( ప్రభాతవార్త). రాష్ట్ర రాజధాని అమరావతి పునః నిర్మాణానికి అందరూ తరలి వెళ్లాలని కైకలూరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు దావు నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం అల్లూరు గ్రామంలో పెద్ద ఎత్తున పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 100% పూర్తిచేసి అనంతరం గ్రామ యువతతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు అమరావతి రాజధాని నిర్మాణం తోనే సాధ్యమని శుక్రవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదగా అమరావతి రాజధాని పునః నిర్మాణం అంగరంగ వైభవంగా అతిరథ మహారథులతో జరగబోతుందని మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని నియోజకవర్గం ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ



చింతలపూడి.. ప్రభాత వార్త: చింతలపూడి పట్టణం మరియు ప్రగడవరం కార్యాలయం వద్ద, శివాపురం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాలను కార్మికవర్గం మేడే ప్రదర్శనలు జరిపి జెండా అవిష్కరణలు కార్మికవర్గం ఉత్సాహంగా జరుపుకొన్నారు. మేడే వర్ధిల్లాలని, నష్టపరిచే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని నినాదాలు చేసారు. మున్సిపల్ ఆఫీస్ వద్ద యుటిఎఫ్ జిల్లా నాయకులు పూరేటి శ్రీనివాస్, సిటీ మెడికల్ వద్ద సీనియర్ నాయకులు ఎస్. సూర్యకుమార్, ప్రజా సంఘాలు కార్యాలయం వద్ద సిఐటియు మండల కార్యదర్శి ఎం. బాలరాజు, ప్రభుత్వాసుపత్రి వద్ద సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరరావు, అంగన్వాడీ కార్యాలయం వద్ద యూనియన్ నాయకులు ఎన్. సరోజిని, టి. మాణిక్యం, జి సరళ దేవి, ఫైర్ స్టేషన్ సెంటర్ లో పుష్పరాణి, లక్ష్మీ రాజ్యం,ప్రగడవరం పంచాయతీ కార్యాలయం వద్ద కె. చంద్రశేఖర్ రెడ్డి, శివాపురంలో ఎన్. సువర్ణ రాజు, సిపిఎం కార్యాలయం వద్ద పి. పాండురంగారావు జెండా ఆవిష్కరణలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండల అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## రేషన్ ద్వారా బియ్యం సక్రమంగా ఇవ్వాలని ఎంపీటీసీ డిమాండ్



మొగల్తూరు మే 1 (ప్రభాతవార్త) వార్త గ్రామపంచాయతీ లో మూడు నెలల నుండి చౌక డిపో ద్వారా అందిస్తున్న బియ్యం ప్రజలకు సక్రమంగా సరఫరా చేయలేకపోతున్నారని వారతిప్ప ఎంపిటిసి తిరుమని వరలక్ష్మి శివ నాగరాజు అన్నారు గురువారం ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల నుండి చౌక డిపో ద్వారా ప్రజలకు బియ్యం పూర్తిగా అందించలేకపోతున్నారని దీనిపై మండల సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని శివ నాగరాజు ఆవేదన చెందారు వీఆర్వో సమక్షంలో చౌక డిపో కి వెళ్లి అడగ్గాడీలర్ ప్రభుత్వం నుండి సరుకు తక్కువగా రావడం వల్ల ఈ సమస్య ఏర్పడిందని డీలర్ సమాధానం ఇచ్చారు దీనిని వెంటనే మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ ప్రత్యేక దృష్టి పెట్టి మూడు నెలలు నుండి వారతిప్ప గ్రామంలో వినియోగదారులకు రైస్ తరుగుదల సమస్యపై విచారించి రేషన్ వినియోగదారులకు రేషన్ బియ్యం పూర్తిగా అందించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు

## బార్ అసోసియేషన్ అధ్యక్షునికి సత్కారం



అత్తిలి – మే 1 ( ప్రభాత వార్త ): తణుకు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మూడోసారి ఎన్నికైన సూరంపూడి కామేష్ ను అడివికొలను చారిటబుల్ ట్రస్ట్ తరఫున అధ్యక్షుడు అడవికొలను వేణుగోపాల కృష్ణ సత్కరించారు. సంఘ కార్యదర్శి చోడే గోపాలకృష్ణ ను, ఉపాధ్యక్షురాలు కలిదిండి పద్మావతి ని సత్కరించారు. ఈ కార్యక్రమం లో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు. .



అత్తిలి – మే 1 ( ప్రభాత వార్త ):కార్మికుల ఐక్యతను చాటే మే డే అత్తిలి మండల కేంద్రంలో లో ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల ఆఫీస్ వద్ద నుండి మార్కెట్ మీద గా బస్ స్టాప్ వరకు ర్యాలీ కార్మికుల ఆధ్వర్యంలో జరిగింది. కార్మిక జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడే ను ఉద్దేశించి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మామిడి శెట్టి రామాంజనేయులు మే డే విశిష్టత ను తెలియజేశారు. అనేక పెట్టుబడి దారి దేశాల్లో ఆర్థిక సంక్షోభాలు వెలువడుతున్న వేళ కార్మికులపై ప్రజలపై వారాలు మోపుతున్నారని అన్నారు. దేశంలోని సహజ వనరులను ప్రభుత్వం ఆస్తులను ఒక పథకం ప్రకారం బడా పెట్టుబడిదారులకు ధారాధత్వం చేయడానికి తోడ్పడేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని మండిపడ్డారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయకుమార్ మాట్లాడుతూ సామాన్యులను దోచుకుని కార్పొరేట్లకు బడా పెట్టుబడిదారులకు లాభపడేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు. ఈ నెల 20న జరగబోయే సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం రమేష్ ఈ శీను దాసం కృష్ణ గాజుల గణేష్ వై సుబ్బారావు మల్లెపూడు నాగేశ్వరరావు డీ.తులసి బొంతు శ్రీను బొంతు నాగరాజు దానాలదుర్గారావు తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయంలో విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పై అవగాహన



పెనుమంట్ర, మే-01, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా 4 వ రోజు గురువారం శాఖా గ్రంధాలయంలో మానవత పెనుమంట్ర మండలం అధ్యక్షులు కర్రీ కృష్ణా రెడ్డి పిల్లలకు జనరల్ నాలెడ్జ్ మీద అవగాహన కార్యక్రమం, పి. సువర్ణ గౌరి పిల్లలకు ఇంగ్లీష్ సంబంధించిన కథలు మరీయు తెలుగు నీతి కథలు చెప్పడం జరిగిందని గ్రంథ పాలకుడు పి టి ఎస్ కుమార్ గురువారం తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో పి ఝాన్సీ, కే తరుణ్, యు రేష్మ, కే సాహితి, ఎం లోకేష్, జి సాయి సాకేత్ రెడ్డి, కార్తీక రెడ్డి, ఎం ఎం ప్రదీప్ రెడ్డి, సహస్ర,.జశ్వంత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మానవత మరియు గ్రంథాలయ సిబ్బంది కలసి నిర్వహించడం జరిగిందని కుమార్ తెలిపారు.

## 4 లేబర్ కోడ్ లు రద్దుకు ఐక్యంగా పోరాడాలి

భీమవరం మే 1 ప్రభాతవార్త : కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లు రద్దుకు ఐక్యంగా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్ లు రద్దుకు, కనీస వేతనం రూ 26 వేలు, 8 గంటలు పని సమయం అమలకు మేడే సాక్షిగా కార్మికుల ప్రతిభ బోనాలని చెప్పారు. ఈనెల 25వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె వీటన్నిటికీ దిక్సూచిగా మారనుందని తెలిపారు

## కేంద్ర నిర్ణయం చరిత్రాత్మకం




జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: దశాబ్దాలుగా బలహీన వర్గాలు కోరుకుంటున్న కుల గణనకు నేడు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ సమగ్ర జనాభా సర్వేలో కుల గణన చేరుస్తూ నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి బీసీ నాయకుల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ నాయకులు రాజాన సత్యనారాయణ (పండు) మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ న్యాయకత్వంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం చరిత్రత్మక నిర్ణయం అంటూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బిసి సాధికారక డైరెక్టర్ చేను ప్రసాద్ , పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము,సొసైటీ ప్రెసిడెంట్ మానికల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## టీ బి నియంత్రణకు వైద్య శిబిరములు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి,డి ఎం అండ్ హెచ్ ఓ ఆర్ మాలిని, జిల్లా టీ బి నియంత్రణ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు ఆదేశాల ప్రకారం నేషనల్ టీ బి సర్వేలో భాగంగా గురువారం స్థానిక 4వ వార్డులో వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని కౌన్సిలర్ వలవల తాతాజీ ప్రారంభించారు.డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ ఈ సర్వేలో టీ బి లక్షణాలు ఉంటే క్యాంపులో పరీక్షలు చేస్తారని తెలిపారు. డిజిటల్ ఎక్సరే కూడా అందుబాటులో ఉందని,బిపి, షుగర్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. టీ బి నిర్ధారణ అయితే జంగారెడ్డిగూడెం టీబి నియంత్రణ యూనిట్ వారికి సమాచారం ఇచ్చి మందులు అందిస్తామని తెలిపారు. ఈ సర్వేలో డాక్టర్ శ్రావణి వారి బృందం సుమారు 23 మంది పాల్గొంటున్నారు. టీ బి నియంత్రణ పర్యవేక్షకులు అంబేద్కర్ ఆధ్వర్యం లో ఈ సర్వే జరుగుతుంది.

## సామాజిక పెన్షన్లు పంపిణీ



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని 12,13,14 వార్డులలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు సచివాలయం సిబ్బందితో ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ నాయకులు పంపిణీ చేయించారు. పెన్షన్ అందుకున్న పెన్షనర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కు,కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు,పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ ,పాకనాటి అంజయ్య, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. చక్రదేవరపల్లి లో మండల టిడిపి అధ్యక్షులు సర్పంచ్ సాయిల సత్యనారాయణ, ఎంపీటీసీ సాయిల రాంబాబు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైట్ల ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే .



అత్తిలి – మే 1 ( ప్రభాత వార్త ):అత్తిలి కి చెందిన కమ్యూనిస్ట్ నాయకుడు పోలిశెట్టి అప్పారావు, సత్యవతి జ్ఞాపకార్థం కుమారులు చంటి , బాబ్జి , రంగారావు ల సహకారం తో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని తణుకు శాసన సభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రారంభించారు .బాటసారుల దాహార్తిని తీర్చటం కోసం గత 4 సంవత్సరాలుగా చలివేంద్రం నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో అప్పారావు మనుమలు చందు ,గోపి దాసం బాబ్జి , నల్లూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు .

## దేశ నాయకుల చరిత్ర తెలుసుకోండి.



అత్తిలి – మే 1 ( ప్రభాత వార్త ) విద్యార్థులు దేశనాయకుల చరిత్రను తెలుసుకోవాలని రిటైర్డ్ ఉపాధ్యాయుడు కె . వెంకట్రావు అన్నారు. అత్తిలి శాఖ గ్రంధాలయంలో వేసవి శిక్షణలో భాగంగా విద్యార్థులకు దేశానాయకుల చరిత్రపై అవగాహనా కల్పించారు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .రిటైర్డ్ గ్రంధాలయాధికారి గంధం సేశవేంద్రరావు, డేవిడ్ రాజు , వి. లక్ష్మణరావు జి. వీర బాబు , గ్రంధాలయాధికారి డి . కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



వేలేరుపాడు, మే 1, ప్రభాత వార్త :భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 139వ మేడే వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వేలేరుపాడు సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్ జెండా ఆవిష్కరించగా మిగిలిన అన్ని శాఖలలో ఆయా శాఖ ప్రతినిధులు జెండా ఆవిష్కరణ చేసి మేడే విశిష్టతను తెలియజేశారు. కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యర్రా మధు, నాయకులు పిట్టా వీరయ్య, బంధం నాగేశ్వరరావు, కురిమల వెంకటేశ్వర్లు, కరటం వెంకటేశ్వర్లు, మడివి కామయ్య, కంగాల గంగరాజు, కాకా ముత్యాలరావు, మడకం దేశమ్మ, పాయం చుక్కమ్మ, మచ్చ చందర్రావు, చందా రామాదేవి, కరక ముత్యాలు, మడకం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ



చాట్రాయి, మే 1, ప్రభాతవార్త : చనుబండ పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం గురువారం పూర్తి చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నక్కా రాము ఆధ్వర్యంలో సూరం పాలెం గ్రామంలో టిడిపి కార్యకర్తల ఇంటికి తిరుగుతూ సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త అని గర్వంగా చెప్పుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటామని మన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే ఒక చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమన్నారు. తెలుగుదేశం కార్యకర్త గురించి ఆలోచించిన నాయకుడు మన రాష్ట్ర భవిష్యత్తు తీర్చిదిద్దడం కోసం అమరావతి పున ప్రారంభం కార్యక్రమంలో .ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొన్నాలని పార్టీ శ్రేణులకు తెలుగుదేశం పార్టీ నాయకులకు నక్కా రాము పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం ఉపాధ్యక్షులు గుడిమల్ల బ్రహ్మయ్య .నీటి సంఘం మెంబర్ బలువురి జయరాజు. దార్ల సురేష్ కుమార్ .నక్క రవి. మారాజు వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## పాకా సత్యనారాయణ కు గాదిరాజు బాబు అభినందనలు



భీమవరం మే 1 ప్రభాతవార్త :బీజేపీ తరుపున ఆ పార్టీ నేత పాకా వెంకట సత్యనారాయణ రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భం గా డి ఎన్ ఆర్ కళాశాల అసోసియేషన్ పాలకవర్గ కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు ,ఉపాధ్యక్షులు గోకరాజు పాండురంగ రాజు ఆయన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా గాదిరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ పాకా వెంకట సత్యనారాయణ గతంలో తమతో కలిసి భీమవరం కౌన్సిలర్గా పని చేశారని ఆయన తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## రైల్వే కార్మికులు సేవలు అద్వితీయం



భీమవరం మే 1 ప్రభాతవార్త : రైల్వే స్టేషన్ లో రైల్వే కార్మికులు సేవలు అద్వితీయమని, నిరంతరం హమాలీలు, కూలీలు అందిస్తున్న సేవలు అమోఘమని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ జీ శ్రీనివాస్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ లో కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హమాలీలు, కూలీలకు నూతన వస్త్రాలను, రగ్గులు, చీరలు అందించారు. రైల్వే సిఐ దస్తగిరి, రైల్వే టిసి వివేక్ మాట్లాడుతూ రైల్వే ప్రయాణికులకు అందుబాటులో ఉంటూ హమాలీలు, కూలీలు ఎంతో సేవలు అందిస్తున్నారని, కార్మిక శక్తి మహాశక్తి అని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 30 మంది హమాలీలు, కూలీలకు నూతన వస్త్రాలు, చీరలు, రగ్గులను అందించామని అన్నారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రమణ్యం, మేస్త్రి దుర్గ ప్రసాద్, రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఘనంగా మేడే కార్యక్రమం



చాట్రాయి, మే 1, ప్రభాతవార్త : మేడే కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరలో ఏర్పాటు చేసిన సి ఐ టి యు మరియు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ పతాకాలను యునైటెడ్ మెడికల్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీవి రమణ ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్య శాఖ లో ఖాళీ పోస్టు లన్నిటిని శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని, తొలగించిన మేల్ హెల్త్ అసిస్టెంట్ లను తిరిగి విధుల లోనికి తీసుకోవాలని, మే 20 వ తేదీన జరుగ నున్న సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఆషా వర్కర్స్ యూనియన్ జిల్లా సభ్యరాలు యస్. పుల్లమ్మ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆషాలు పాల్గొన్నారు. చాట్రాయి సెంటర్ లో సిపిఐ నాయకుడు ఇవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నంపేటలో మండల సిపిఐ కార్యదర్శి, మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు కొమ్ము ఆనందం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమక్షంలో మేడే పండుగను ఘనంగా నిర్వహించారు.

## మొగల్తూరు గ్రామంలో మేడే వేడుకలు నిర్వహణ



మొగల్తూరు మే 1 (ప్రభాతవార్త) సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు పలు సెంటర్లలో సిపిఎం పార్టీ జెండాలను ఆవిష్కరించారు మేడే వేడుకలు సందర్భంగా కార్మికులు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు వివిధ రకాల కార్మిక సంఘాల ప్రతినిధులు భారీ ప్రదర్శన నిర్వహించి ప్రపంచ కార్మికులారా ఏకంకండి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి మేడే జిందాబాద్ అంటూ వినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో స్థానికులు ప్రజలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే



వేలేరుపాడు ప్రభాత వార్త : కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజు మేడే ఈ రోజు ఈ మేడేను ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యులు, కార్మికులు,నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి మేడే ను ఘనంగా నిర్వహించారు. కార్మికులు ఎదుర్కొనే సమస్యల గురించి మేడే విశిష్టత గురించి నాయకులు వివరిస్తూ కార్మికుల సమస్యలపై పోరాడే పోరాటంలో అందరూ కలిసికట్టుకు ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.మొత్తం మండలంలో సిఐటియు అధ్వర్యంలో 5 కేంద్రాల్లో జెండాలు ఎగురవేసారు. తదుపరి భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ లో 120 ఆటోలతో 375 మంది కార్మికులు పాల్గొన్నారు.

## జన గణనలో కులగణన చేర్చడం హర్షణీయం



పెనుమంట్ర, మే-01, ప్రభాతవార్త:కేంద్ర ప్రభుత్వం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గున్నేపల్లి పుల్లాజీ మాట్లాడుతూ జనగణనలో కులగణన చేర్చడంపై తెలియజేస్తున్నట్లు తెలిపారు. జాతీయ జనగననలో స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం పారదర్శక వచ్చిన తరువాత ఈ నిర్ణయం కోసం యువత, బిసి బలహీన వర్గాలు, వివిధ కులాలు ఈ నిర్ణయం కోసం జన గణనలో కులగణన చేర్చడం హర్షణీయం అని అన్నారు. గురువారం పెనుమంట్రలో ఆయన ప్రధాని నరేంద్రమోడీ కి ప్రత్యేక ధన్యవాదములు కుల గణన చేరుస్తూ కాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని మైనదని, చారిత్రాత్మకమైనదని, దేశ స్వాతంత్ర్యం సమాజం ఓబీసీ సమాజం, అన్ని వర్గాలు, బడుగు ఎదురు చూస్తున్నాయన్నారు.దేశం అన్ని వర్గాలు కు అభివృద్ధి ఫలాలు అభవృద్ధి తో పాటు సంక్షేమన్ని అందించే అవకాశం దక్కుతుందన్నారు.

# '6జర్నీ' విడుదలకు రెడీ

పాల్యం శేషమ్మ, బసిరెడ్డి సమర్పణలో అరుణ కుమారి ఫిలింస్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం 6జర్నీ. రవి ప్రకాష్ రెడ్డి, సమీర్ దత్త, టేస్టీ తేజ, పల్లవి, రమ్యా రెడ్డి తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బసీర్ ఆలూరి దర్శకత్వంలో పాల్యం రవి ప్రకాష్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే9న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు బసీర్ ఆలూరి మాట్లాడుతూ, హీరో సమీర్ దత్, పల్లవి రాథోడ్ మెయిన్ లీడ్స్‌గా టేస్టీ తేజ, రవిప్రకాష్ రెడ్డి, రమ్యా రెడ్డి ప్రధాన పాత్రల్లో



నటించిన మా 6జర్నీ మూవీని మే 9న విడుదల చేస్తున్నాం. సస్పెన్స్, యాక్షన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు దేశభక్తి ప్రధానంగా ఉండే కథాంశంతో సినిమాను రూపొందించాం. సినిమా తప్పకుండా మెప్పిస్తుంద్ధి అని అన్నారు. హీరో సమీర్ దత్త మాట్లాడుతూ, డిఫరెంట్ లవ్, యాక్షన్ థ్రిల్లర్‌గా 6జర్నీ తెరకెక్కింది. ఎంటైర్ టీమ్ ఎంతో కష్టపడ్డాం. బసీర్‌గారు సినిమాను బాగా తెరకెక్కించారు. నిర్మాత పాల్యం రవిప్రకాష్‌రెడ్డికి థాంక్స్. మే9 రిలీజ్ కాబోతున్న మా సినిమాను ఆశీర్వదించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానుఅన్నారు. హీరోయిన్ పల్లవి రాథోడ్ మాట్లాడుతూ, బసీర్, రవిప్రకాష్‌గారి సపోర్ట్‌తో సినిమాను ఎంతో బాగా తెరకెక్కించారు. సినిమాలో అన్నీ ఎలిమెంట్స్ ఉన్నాయి. మే9న మూవీ రిలీజ్ అవుతుంది. తప్పకుండా సినిమా అందిరికీ నచ్చుతుంది అన్నారు. నటి సాహితి మాట్లాడుతూ, 6 జర్నీ మూవీలో సరస్వతి అనే మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ బసీర్‌గారికి థాంక్స్. అలాగే నిర్మాత రవి చాలా కంఫర్ట్ జోన్ ఇచ్చి మాతో కలిసి ఆయన కూడా నటించారు. షూటింగ్‌ను అను కున్న సమయంలో పూర్తి చేశారు. సినిమాటోగ్రఫీ సురేందర్ రెడ్డికి థాంక్స్. నాతో పాటు నటించిన సమీర్, పల్లవి, తేజ సహా అందరికీ థాంక్స్. మే9న సినిమాను చూసి ఎంజాయ్ చేయండి అన్నారు. నిర్మాత పాల్యం రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, లవ్, యాక్షన్, మిస్టరీ ఇలా అన్ని ఎలిమెంట్స్‌తో 6జర్నీ మూవీని రూపొందించాం.

# 'హిట్: ది థర్డ్ కేస్' సూపర్ హిట్

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్'. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 'హిట్: ది థర్డ్ కేస్' మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నేచురల్ స్టార్ నాని విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. **హిట్ 3 కోసం దేశం అంత తిరిగారు కదా.. ఎలా ఉంది రెస్పాన్స్?** బ్రహ్మాండంగా ఉంది. షూటింగ్ కోసం అలాగే ప్రమోషన్స్ కోసం దేశ మొత్తం తిరిగాం. ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ ఉంది. ఆడియన్స్ సినిమాని చూడాలని ఫిక్స్ అయిపోయారు. సినిమా రాకముందే అలాంటి ఒక పాజిటివ్ వైబ్ రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. **హిట్ 3 టీజర్ ట్రైలర్‌లో చాలా వైలెన్స్ కనిపిస్తుంది ..ఇది ఎలాంటి సినిమా?** హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన రెండు సినిమాలు కూడా ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్స్. హిట్ 3 వచ్చేసరికి యాక్షన్ వైలెన్స్ కథ డిమాండ్‌ని బట్టి వచ్చింది. ఇది రెగ్యులర్ సినిమాల ఉండదు. చాలా రిలేటబుల్, స్టైలిష్‌గా ఉంటుంది. ఆర్గానిక్‌గా కుదిరిన కొన్ని ఎలిమెంట్స్ వల్ల సినిమాలో చూస్తున్నప్పుడే విజల్ వర్తీ మూమెంట్స్ చాలా ఉంటాయి. ఈ సినిమాని వైలెన్స్ కోసం తీయలేదు. కథలో ఆర్గానిక్‌గా వైలెన్స్ ఉంది. అది సినిమా చూస్తున్నప్పుడు మీకే అర్థమవుతుంది. **మీ సినిమాలకి ఫ్యామిలీ ఆడియన్స్ చాలా ఎక్కువగా వస్తుంటారు కదా.. ఈ సినిమా వైలెన్స్ కారణంగా ఏమైనా ఎఫెక్ట్ ఉంటుందా?** అడ్వాన్స్ బుకింగ్స్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఇది ఒక డిఫరెంట్ జోనర్ సినిమా. టార్గెట్ ఆడియన్స్‌ని మెప్పిస్తే ఖచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. ఈ సినిమా టార్గెట్ ఆడియన్స్‌ని ఖచ్చితంగా మెప్పిస్తుంది.



**మీరు బాయ్ నెక్స్ట్ డోర్ ఇమేజ్‌తో స్టార్ట్ చేసి తర్వాత నేచురల్ స్టార్‌గా.. ఇప్పుడు చాలా వైలెంట్ సినిమాలు చేస్తున్నారు.. ఈ ట్రాన్స్ఫర్మేషన్‌ని ఎలా చూస్తారు?** నేను దీన్ని ట్రాన్స్ఫర్మేషన్‌గా చూడటం లేదు. ప్రతి సినిమాని ఒక కొత్త జోనర్ లో చేయాలని ప్రయత్నం చేస్తాను. హాయ్ నాన్న, జెర్సీ, దసరా, ఇప్పుడు హిట్ 3 ఇలా డిఫరెంట్ జోనల్లో చేసిన సినిమాలే. **డిఓపి షాన్ వర్గీస్ గురించి?** షాన్ అద్భుతమైన కెమెరామెన్. ఆయన విజువల్‌తో ఒక స్టోరీ చెప్పాలని ప్రయత్నిస్తారు. ఆయన పెట్టే ప్రతి ఫ్రేమ్ వెనక ఒక మంచి ఉద్దేశం ఉంటుంది. ఆయన ఒక షాట్ పెడితే అది ఆడియన్స్‌ని ఏం ఫీలయ్యాలా చేస్తుందో అనే క్లారిటీతోనే పెడతారు. ఆయన విజువల్స్ ఎమోషన్‌ని ఎన్హాన్స్ చేస్తాయి. **మిక్కి జే మేయర్‌ని మ్యూజిక్ కోసం తీసుకోవడానికి కారణం ఏమిటి?** మిక్కి మంచి క్రాఫ్ట్‌మ్యాన్, ఇప్పటివరకు మంచి ఫీల్‌గుడ్ సినిమాలు చేశారు. ఆయనఎప్పుడు కూడా థ్రిల్లర్ చేయలేదు. ఆయన ఒకవేళ థ్రిల్లర్ చేస్తే ఆ సౌండ్ వేరే ఉంటుంది.

# వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్



అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను ముంబయిలో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం మే1 నుంచి 4 వరకు ముంబయి అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఇండియన్ సినిమాల గురించి మాత్రమే కాదు. ఓటీటీలు, కామిక్స్, డిజిటల్ మీడియా, యానిమేషన్, వీఎఫ్ ఎక్స్ ఇలా సినీ పరిశ్రమకు సంబంధించిన ఎన్నో విషయాలపై చర్చించనున్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రధాని నరేంద్ర మోదీప్రారంభించారు. మారుతున్న సాంకేతికత నుంచి యంగ్ జనరేషన్‌ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఎంతో ఉందన్నారు. ఇదిలా ఉంటే ఈ కార్యక్రమంలో ఓ అరుదైన సన్నివేశం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రజనీకాంత్, చిరంజీవి, మోహన్‌లాల్ ముంబయికి వెళ్లిన విషయం తెలిసిందే. ఉత్తరాదికి చెందిన నటీనటులు కూడా పాల్గొన్నారు. నేటి యువతపై రజనీ క్రేజీ కామెంట్స్ ఒకనాటి డ్రీమ్ గర్ల్, రాజకీయ నేత హేమామాలిని, మిథున్ చక్రవర్తి, అక్షయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేవ్స్ వేడుక సమయంలో మోహనల్ లాల్, రజనీకాంత్, హేమామాలిని, చిరంజీవి, అక్షయ్‌కుమార్, మిథున్ చక్రవర్తి ఒకే దగ్గర కలిసి ఫోటోలకు పోజులిచ్చారు. ఈ లెజెండ్స్ అరుదైన కలయికకు సంబంధించిన ఫొటోలని మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ సోషల్‌మీడియాఎక్స్‌లో పంచుకున్నారు.

# 'దేత్తడి' మాస్ అప్పీలింగ్ ఫస్ట్ లుక్

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ తమ ఫ్రైడ్ ప్రాజెక్ట్‌ను ఇటీవల ప్రకటించారు. రౌడీ బాయ్స్, లవ్ మీ సినిమాలతో అలరించిన యంగ్ స్టార్ ఆశిష్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రంతో నూతన దర్శకుడైన ఆదిత్య రావు గంగసాని తన క్రియేటివ్ విజన్‌ను తెరపైకి తీసుకురానున్నారు. ఈ చిత్రం హైదరాబాద్ వీధుల్లో చోటుచేసుకునే కల్చర్‌తో నిండిన, భావోద్వేగంతో కూడిన అనుభూతిని ప్రేక్షకులకు అందించనుంది. ఆశిష్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను అధికారికంగా విడుదల చేసింది. మాస్‌కు నచ్చే స్టైల్లో "దేత్తడి" అనే టైటిల్ పెట్టారు. ఇది హై ఎనర్జీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను ప్రామిస్ చేస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ఆశిష్ హైదరాబాద్ వీధుల్లో కనిపించే డప్పు వాద్యకారుడి గెటప్‌లో ఉత్సాహంగా కనిపిస్తున్నారు. భుజాలపై డప్పు తగిలించుకుని రెండు స్టిక్స్‌తో బలంగా మోగిస్తుండగా, మూడో స్టిక్‌ను పళ్ల మధ్యలో పట్టుకుని, అతని ముఖం మొత్తం జోష్‌తో నిండిపోయి ఉంది. అతని దుస్తులు కూడా అతని క్యారెక్టర్‌ను ప్రజెంట్ చేస్తూ మాస్ ఫీల్‌ను ఇస్తున్నాయి. బ్యాక్‌డ్రాప్‌లో డప్పులు మోగుతున్న గుంపు చుట్టూ జనం ఉత్సాహంగా డాన్స్ చేస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. ఇది సినిమాకు ఎంత ఎనర్జీగా ఉంటుందో సూచిస్తోంది. ఈ సినిమాలో మాస్ మేకోవర్‌లో కనిపించనున్న ఆశిష్, హైదరాబాదీ స్లాంగ్‌లో డైలాగులు చెప్పడం సినిమాకు మరో హైలైట్ కానుంది. ఈ సినిమాకు సంగీ తం మరో ప్రధాన బలంగా నిలవనుంది. దర్శకుడు స్వయంగా మ్యూజికల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవాడు కావడంతో సినిమాలో సౌండింగ్ ఇన్నోవేటివ్‌గా ఉండ బోతుంది. ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని



ఇస్తుంది. ఈ చిత్రం త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. తారాగణం: ఆశిష్, టెక్నికల్ టీమ్: దర్శకత్వం: ఆదిత్య రావు గంగసాని, నిర్మాతలు: దిల్ రాజు, శిరీష్, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, ఇన్ అసోసియేషన్ విత్ రుతమ్ స్టోరి ల్యాబ్, సమర్పణ: శ్రీమతి అనిత, క్రియేటివ్ నిర్మాత: రుతమ్ సమర్, పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్ పార్ట్‌నర్: హ్యాష్ ట్యాగ్ మీడియా.




# హిందీలో బాలయ్య మాస్ స్పీచ్ వైరల్!

నందమూరి నటసింహం బాలకృష్ణ తాజాగా గౌరవ పద్మ అవార్డుతో పురస్కరించబడిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే బాలయ్య ఇపుడు అఖండ 2 చేస్తున్న నేపథ్యంలో ఈ అత్యున్నత పురస్కారం రావడంలో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా బాలయ్య మరియు తన కుటుంబంపై పలు బ్యూటిఫుల్ ఫోటోలు కూడా మంచి వైరల్‌గా మారగా వీటితో పాటుగా ఓ క్రేజీ క్లిప్ ఇపుడు వైరల్‌గా మారుతుంది. మరి ఇందులో బాలయ్య తన హిందీ స్పీచ్‌తో అదరగొట్టారని చెప్పాలి. నార్త్ ఆడియెన్స్‌కి రీచ్ అయ్యేలా పద్మ పురస్కారం అందుకున్న నేపథ్యంలో ముచ్చ



టించిన బాలయ్య తన ఇటీవల సినిమాలు అలాగే తన కుటుంబ నేపథ్యం ఇంకా తన సేవా కార్యక్రమాల కోసం కూడా చెప్పడం జరిగింది. దీనితో ఈ వీడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక మళ్ళీ బాలయ్య ఇపుడు యథా విధిగా అఖండ 2లో బిజీగా మారనున్నారు.

# 'కిల్లర్' గ్లింప్స్ రిలీజ్

"శుక్ర", "మాటరాని మౌనమిది", "ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ "కిల్లర్" అనే సెన్సేషనల్ సైఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా పాత్రలో నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా నటిస్తుండగా... విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏయు అండ్ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డి ఈ కొలాబ్రేషన్‌లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. "కిల్లర్" మూవీ గ్లింప్స్ తెలుగుతో పాటు కన్నడ భాషల్లో రిలీజ్ చేశారు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో.. ఇలాంటి ఎలిమెంట్స్‌తో గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. "కిల్లర్" మూవీ గ్లింప్స్ ఎలా ఉందో చూస్తే ప్రాచీన వైమానిక శాస్త్రంలో ఆశ్చర్యపరిచే మానవ మేథస్సు రహస్యాలు వెల్లడించారు. ఆత్మ కలిగిన యంత్రాలు చూస్తారంటూ వైమానిక శాస్త్రంలో చెప్పిందే నిజం కాబోతోందా అంటూ ఈ గ్లింప్స్ ప్రారంభమైంది. డి బౌండ్ అనే డిజార్డర్‌తో బాధపడుతున్న హీరోయిన్ రాయ్, పూర్తిగా కోలుకుంటే పునర్జన్మ ఎత్తినట్లే అని, అప్పుడు ఆమెకు ఎదురు నిలవడం ఎవరి వల్లా కాదని గ్లింప్స్‌లో చూపించారు. సూపర్ షీ క్యారెక్టర్‌లో జ్యోతి రాయ్ చేసిన స్టన్నింగ్ యాక్షన్, సెటిల్డ్ పర్ ఫార్మెన్స్ హైలైట్ గా నిలుస్తోంది. లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలతో ఈ సినిమా రూపొందించినట్లు గ్లింప్స్‌తో తెలుస్తోంది. మొదలెడదామా అంటూ గ్లింప్స్ చివరలో హీరో, డైరెక్టర్ పూర్వాజ్ పవర్ ఫుల్ డైలాగ్‌తో ఆకట్టుకున్నారు. హై క్వాలిటీ మేకింగ్, వీఎఫ్ఎక్స్ గ్లింప్స్‌కు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం చిత్రీకరణ తుది



దశకు చేరుకుంటున్న "కిల్లర్" సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. నటీనటులు: జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్, తదితరులు, టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: జగదీశ్ బొమ్మిశెట్టి, మ్యూజిక్: ఆశీర్వాద్, సుమన్ జీవ, వీఎఫ్ఎక్స్, వర్చువల్ ప్రొడక్షన్: మెర్జ్ ఎక్స్‌ఆర్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), లైన్ ప్రొడ్యూసర్: దశరథ, బ్యానర్స్: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్‌ఆర్, ఏయుఅండ్ఐ. నిర్మాతలు: పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభరెడ్డి.

# 'కింగ్‌డమ్' నుంచి ప్రోమో

కథా నాయకుడు విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి, సంగీత దర్శకుడు అనిరుధ్ త్రయం చేతులు కలిపితే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ అంచనాలకు ఏ మాత్రం తగ్గకుండా ప్రోమో ఉంది. ప్రోమోలో విజయ్, భాగ్యశ్రీ బోర్సే జోడీ చూడ ముచ్చటగా ఉంది. ఇద్దరి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరింది. పూర్తి గీతం మే 2వ తేదీన విడుదల కానుంది. వారు బ్రతకడానికి ప్రేమను నటిస్తారు, కానీ త్వరలోనే అది నిజమనిపిస్తుంది. అనే వాక్యాన్ని నిర్మాతలు జోడించారు. దానిని బట్టి చూస్తే, ప్రధాన పాత్రలు మొదట ప్రేమలో ఉన్నట్లు నటిస్తాయి, కానీ చివరికి నిజంగానే ప్రేమలో పడిపోతాయని అర్థమవుతోంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. సినిమా పట్ల ఆసక్తిని, అంచనాలను రెట్టింపు చేస్తున్నాయి. జోమోన్ టి. జాన్ మరియు గిరీష్ గంగాధరన్ ఛాయాగ్రహణం అత్యున్నత స్థాయిలో ఉంది. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్ర ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

మే 2న విడుదల కానున్న హృదయం లోపల గీతం ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రోమోలో అనిరుధ్ సంగీతం కట్టిపడేసింది. అలాగే అనిరుధ్, అనుమిత నదేశన్ తమదైన గాత్రంతో మెప్పించారు. ఈ మనోహరమైన గీతానికి కెకె సాహిత్యం అందించారు. దార్ గైతన కొరియోగ్రఫీతో ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి అద్భుతమైన కథను, అంతే అద్భుతంగా తెరకెక్కిస్తూ కింగ్‌డమ్‌తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకరా స్టూడియోస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# 'కెజెక్యూ' గ్రిప్పింగ్ టీజర్

సుధాకర్ చెరుకూరి నేతృత్వంలోని ప్రతిష్టాత్మక ఎస్ఎల్‌వి సినిమాస్, అనేక బ్లాక్ బస్టర్లు, సంచలనాత్మక చిత్రాలను అందించింది. ఈ నిర్మాణ సంస్థ ప్రస్తుతం 1990ల నేపథ్యంలో సాగే ఒక పీరియాడిక్ క్రైమ్ డ్రామా నిర్మిస్తోంది. "కెజెక్యూ కింగ్ జాకీ క్వీన్" అనే టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రంలో బ్లాక్ బస్టర్ దసరా చిత్రంలో తన అద్భుతమైన నటనతో గుర్తింపు పొందిన దీక్షిత్ శెట్టితో పాటు శశి ఒడెల, యుక్తి తరేజ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి కె.కె. దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్, కాన్సెప్ట్ గ్లింప్స్‌తో సంచలనాన్ని సృష్టించింది. నేచురల్ స్టార్ నాని లాంచ్ చేసిన టీజర్, రాజు పాత్రను పోషించిన దీక్షిత్ శెట్టి చెప్పిన డైలాగ్‌తో ప్రారంభమవుతుంది. నగరం, తుపాకీ రెండూ ఒకటే అవి వాటిని పట్టుకున్న వ్యక్తి మాట వింటాయి. శశి ఒడెల జాకీ పాత్రలో పరిచయం కాగా తనది గొప్పతనాన్ని సాధించడానికి పెద్ద రిస్కులు తీసుకోవడంలో నమ్మకం ఉన్న పాత్ర. యుక్తి తరేజా రాణి పాత్రలో కనిపించింది టీజర్ కత్తితో జీవించేవాడు కత్తితో చనిపోతాడు మత్తయి 26:52. అనే బైబిల్ నోట్‌తో ముగుస్తుంది. టీజర్ కేవలం పాత్ర పరిచయం కాకుండా, సినిమాటోన్ ప్రిమైజ్‌ని సెట్ చేస్తుంది. ఆకట్టుకునే విజువల్స్, ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌లు, ఎక్సయిటింగ్ రైటింగ్‌తో మంచి బజ్‌ని క్రియేట్ చేసింది. దీక్షిత్ శెట్టి ఫెరోషియస్ పెర్ఫార్మెన్స్, శశి ఓదె, యుక్తి తరేజా వారి స్క్రీన్ ప్రెజెన్స్‌తో శాశ్వత ముద్ర వేశారు. నగేష్ బానెల్ ఆకట్టుకునే సినిమాటోగ్రఫీ, పూర్ణచంద్ర తేజస్వి ఇంటెన్స్ మ్యూజిక్ ఈ చిత్రానికి మరోస్థాయికి తీసుకెల్తాయి. శ్రావణ్ కటికనేని ఎడిటర్, శ్రీకాంత్ రామిశెట్టి ప్రొడక్షన్ డిజైనర్. ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. దసరా తర్వాత మిమ్మల్ని కలవడం ఆనందంగా వుంది. రెండేళ్ల తర్వాత అదే ప్రొడక్షన్ హౌస్‌లో సినిమా చేయడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమాలో నాకు ఇంత మంచి క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్‌కి థాంక్యూ. ఈ సినిమా కోసం టీమంతా చాలా ఎఫర్ట్ పెట్టాం. సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తెలుగు ఆడియన్స్ నాలో ఉన్న టాలెంట్‌ని అప్రిషియేట్ చేసి నన్ను ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. మా టీజర్‌ని లాంచ్ చేసిన నానికి హృదయ పూర్వక ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. హీరోయిన్ యుక్తి తరేజా మాట్లాడుతూ, అందరికి నమస్కారం ఈ సినిమాలో ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. నిర్మాత సుధాకర్‌కి థాంక్యూ వారి నిర్మాణంలో మరెన్నో సినిమాలు చేయాలని ఉంది. యాక్టర్స్ దీక్షిత్ శశి చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యారు. ఈ సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరో శశి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. టీజర్‌ని లాంచ్ చేసిన నానికి థాంక్యూ. ఈ సినిమా చాలా ఎక్సైటింగ్‌గా ఉంటుంది. ఇంత మంచి క్యారెక్టర్ రాసి కొత్త వాడినైనా నేను చేయగలరని నమ్మిన డైరెక్టర్‌కి నిర్మాతకి థాంక్యూ. అందరం 100 ఎఫర్ట్ పెట్టి ఈ సినిమా చేసాం. మీ అందరికీ తప్పకుండా నచ్చుతుందని నమ్ముతున్నాను అన్నారు.



# పారిశ్రామికనోడ్‌ల అభివృద్ధికి రూ.3035 కోట్లతో టెండర్లు

**రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవార్త** రాష్ట్రంలో వైజాగ్ చెన్నై, హైదరాబాద్‌బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిలో ముందడుగు పడింది. ఈ రెండు కారిడార్ల పరిధిలోని ఉమ్మడి కడప జిల్లాలోని కొప్పర్తి, కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు నోడ్ ల అభివృద్ధికి రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) టెండర్లను ఆహ్వానిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వైజాగ్ చెన్నై కేంద్ర పారిశ్రామిక కారిడార్ అభివృద్ధిలో భాగంగా కొప్పర్తిలో పారిశ్రామిక నోడ్ ను 2596 ఎకరాలలో 1264.44 కోట్లతో అభివృద్ధి పనులు చేపడతారు. హైదరాబాద్‌బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ లో భాగంగా ఓర్వకల్ పారిశ్రామిక కారిడార్ను 2624 ఎకరాల విస్తీర్ణంలో 1771.19 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేపడతారు.

ఈ రెండు పారిశ్రామిక రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఏపీఐఐసీ టెండర్లు పిలిచింది. ఈ రెండు పార్కుల అభివృద్ధి కోసం డిజైన్లు, నిర్మాణం, మౌలిక సదుపాయాలు, నిర్వహణ కోసం టెండర్లు పిలవడం జరిగింది. బిడ్లు సమర్పించేందుకు జూన్ 12 చివరి గడువుగా నిర్ణయించింది. ఈపీసీ పద్ధతిలో పనులు చేపట్టాల్సి ఉంది.

# రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు

## ఇక నుంచి ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుస్తాం

### ఉపాధి హామీ పథకం రాష్ట్రానికి, దేశానికి ఒక వరం : డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైన పరిస్థితుల్లో పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయువు అయ్యాయని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందని తెలిపారు. దాదాపు 46 లక్షల 94 వేల కుటుంబాలు 75 లక్షల 23 వేలమంది శ్రామికులు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారని వెల్లడించారు. సి.కె.కన్వెన్షన్ హాలులో మేడే ఉత్సవాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. ఉపాధి హామీ శ్రామికులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరం. గత ఆర్థిక సంవత్సరంలోనే రూ.10,669 కోట్లు ఖర్చు చేశాం. కేవలం వేతనాలకే రూ.6,194 కోట్లు ఖర్చు చేశాం. మెటీరియల్ కింద రూ.4,023 కోట్లు ఖర్చు చేశాం. పల్లెపండుగలో భాగంగా ఇప్పటికి రూ.377.37 కోట్లతో 21,564 గోకులాలు పూర్తి చేశాం. గోకులాల వల్ల ప్రతి రైతుకు నెలకు రూ.4,200 అదనపు ఆదాయం వస్తుంది. రూ.60.75 కోట్లు ఖర్చు పెట్టి 13,500 పశువుల తొట్టెలు పూర్తి చేయగలిగామంటే శ్రామికులకు జై అనాల్సిందే. రూ.317.91 కోట్లతో 63,582 ఎకరాల్లో పండ్ల తోటలు వేశాం. ఉపాధి శ్రామికుల సంక్షేమం మాకు చాలా ముఖ్యం" అని పవన్ కల్యాణ్ తెలిపారు. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు. ఇప్పటి నుంచి ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుస్తాం. మిగతా వృత్తుల్లో ఉన్నవారిలాగా శ్రామికులు కూడా గొప్పవారే. వైఎస్సార్సీపీ హయాంలో ఆంధ్రప్రదేశ్ ను అప్పుల పాలు చేశారు. మద్యనిషేధం పేరు చెప్పి గత ప్రభుత్వం వ్యాపారం చేసింది. మద్యం కుంభకోణానికి పాల్పడి రూ.3,200 కోట్లు కొల్లగొట్టారు. పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయివు అయ్యాయి" అని పవన్ కల్యాణ్ తెలిపారు.ఈ ఏడాది లక్షా 55 వేల ఫాం పాండ్లు నిర్మిస్తాం. లక్ష ఎకరాల్లో పండ్లతోటలు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 5 వేల కిలోమీటర్ల డ్రెయిన్లు నిర్మిస్తాం. పనిచేసే వారికి తగిన గౌరవం ఇవ్వాల్సిందే. వేసవిలో నీటి కొరత పరిష్కారం కోసం వార్ రూం ఏర్పాటు చేస్తాం. వర్షపు నీటిని వృథా చేయొద్దు. ఇంటింటా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయాలి. గత ప్రభుత్వంలో గ్రామీణ నీటి సరఫరా పథకాల ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదు. ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల నిర్వహణ సరిగా లేక నాణ్యమైన నీరు రావటం లేదు. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించి అధికారులు శుద్ధమైన నీరు అందించాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. జనసేన కార్యకర్తల బీమా పరిహారం సొమ్ము పెంచాలని ఆలోచిస్తున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తెలిపారు. అంతకుముందు మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో సభ్యత్వ కిట్ల పంపిణీలో సేవలు అందించిన వాలంటీర్లతో ఆయన సమావేశమయ్యారు. జన సైనికులు, వీర మహిళల ప్రేరణే జనసేన పార్టీకి శ్వాస అని పవన్ తెలిపారు. కార్యకర్తల బలమే తనకూ ప్రధాన శక్తి అని, వారంతా తన ఆత్మ బంధువులని వ్యాఖ్యానించారు. ఉపాధి శ్రామికులకు బీమా అందించడం వెనక జనసేన స్ఫూర్తి ఉందని చెప్పారు.

# ఎన్టీఆర్ టౌన్‌షిప్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఫీజుల్లో రాయితీ

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్‌లలో (ఎంఐజీ లేఅవుట్లు) ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఫీజులపై ప్రభుత్వం రాయితీ ప్రకటించింది. కొనుగోలుదారులపై ఫీజు భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ప్లాట్ మొత్తం విలువపై 7.5% రిజిస్ట్రేషన్ ఫీజు మధ్య ఆదాయ వర్గాలకు భారం కావడంతో...వారిలో ఆందోళన వ్యక్తమైంది. దాంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నూతన విధానం ప్రకారం ఒకే ప్లాట్ రెండు దస్తావేజుల క్రింద రెండు రకాల ఫీజులతో రిజిస్ట్రేషన్ చేయించుకునే వెసులుబాటు ఉంటుంది. మొత్తం అమ్మకం ధరలో బేస్ ప్రైస్ క్రింద 60%,డెవలప్‌మెంట్ ఛార్జీల క్రింద మిగిలిన 40 శాతం మొత్తానికి రెండు దస్తావేజులు రాసుకోవచ్చు. 60% మొత్తంపై 7.5%,మిగలిన 40% మొత్తానికి 0.5% చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజులను సర్కారు వసూలు చేయనుంది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా మధ్య ఆదాయ వర్గాల (ఎంఐజీ) కోసం రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ(సిఆర్‌డీఎ),విశాఖ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ తదితర పరిధిల్లో ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్‌లు ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే లాటరీ ద్వారా ప్రజలకు ప్లాట్లు కేటాయించారు.

# చీకటి పనులకు నిలయంగా మార్కెటింగ్ కమిటి ఆవరణ

## పాలకమండలి లేక గాడితప్పుతున్న పాలన!

## బూజుపట్టిన చైర్మెన్ ఛాంబర్: ఆవరణలో మద్యం బాటిల్స్

**శ్రీకాళహస్తి, మే 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మార్కెటింగ్ కమిటికి ఏడాదిన్నరగా పాలకమండలి లేదు.దాంతో చైర్మెన్ ఛాంబర్ బూజుపట్టింది. ఇక్కడి అధికారి పట్టించుకోక పోవటంతో చాంబర్‌లోని చైర్మెన్ కుర్చిలో చెత్తా చెదారం దర్శనమిస్తుంది. ఇక ఆవరణలో ఎక్కడ పడితే అక్కడ మద్దం సీసాలు దర్శనమిస్తున్నాయి.వీటిని శుభ్రం చేసుకునే తీరిక కూడా కమిటి సిబ్బందికి ఉన్నట్టు లేదు. ఇక నిబంధనలకు నీళ్ళొదలి ఇష్టారాజ్యం చెక్‌పోస్టులు ఏర్పాటు చేసుకొని మామూళ్ల వసూళ్ళు చేసుకుంటూ గడుపుతున్నట్లు ఆరోపణలు న్నాయి. శ్రీకాళహస్తి వ్యవసాయ కమిటికి ఏడాదిన్నరగా పాలకమండలి లేదు.గత ప్రభుత్వ హయాంలో సుమారు పది నెలల పాటు పాలకమండలి లేకుండానే సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు కమిటి నియామకం ఓ కొలిక్కి రాలేదు. అధికారుల పర్యవేక్షణలోనే సాగుతుంది.పాలకమండలి లేకపోవటంతో పరిపాలన అధికారుల ఇష్టారాజ్యంగా మారింది. మార్కెట్ కమిటికి వ్యాపారులు, రైతులు సెస్ రూపంలో ఆదాయ వనరులను కల్పిస్తారు.గతంలో మార్కెట్ కమిటి సారధ్యంలో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే వారు. నేడు ఆ వాతావరణం లేదు.సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో మార్కెట్ కమిటి పరిపాలనా భవనాలు, పక్కనే ఆర్‌డిఓ కార్యాలయం,సంత మార్కెట్, గోదాములు న్నాయి. అయితే మార్కెట్ కమిటి కార్యాలయం పక్కన కొంత స్థలం ఖాళీగా ఉంది. ఇక్కడ పరిస్థితి పరిశీలిస్తే మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. మరి ఇక్కడ మద్యం సీసాలుఎలా వచ్చాయన్నది ప్రశ్నార్థకం. ఏ వ్యవసాయమార్కెట్ కమిటి అధ్వర్యంలో అయినా 25 కిలో మీటర్లకు ఒక చెక్‌పోస్టును ఏర్పాటు చేసుకోవాలి. అయితే శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి అధికారులు నియోజకవర్గం చుట్టూ 'చెక్‌పోస్టులు' ఏర్పాటు చేసుకున్నారు.పరిస్థితి పరిశీలిస్తే బుచ్చినాయుడుకండ్రిగలో తొట్టంబేడు మండలానికి సంబంధించి న వ్యవసాయ మార్కెట్ కమిటి చెక్ పోస్టు ఉండగా ఒరెండు కిలో మీటర్ల దూరంలోనే శ్రీకాళహస్తివ్యవసాయమార్కెట్ కమిటి చెక్‌పోస్టుఉ ంది.చెక్‌పోస్టులను పరిశీలిస్తే పల్లమాల,ఎంజిఎం సర్కిల్ వద్ద, బసవయ్య పాళెం ఫ్లైఓవర్ కింద,మేర్లపాక, ఏర్పేడు, మల్లవరం, రేణిగుంట వద్ద ఏర్పాటు చేసుకున్నారు. ఈ చెక్‌పోస్టుల వద్దఆటోకు రూ.100 లు,లారీకి రూ.500లు మామూళ్ళు వసూలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని వాపోతున్నారు. కమిటి(ప్రభుత్వానికి సెస్సు మాట దేవుడెరుగు అక్కడ పని చేసే వారికి మాత్రం రోజూ కాసుల పంట పండుతుందనే విమర్శలున్నాయి. శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటికి పాలకమండలి నియామకం ఎంతో అవసరం. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచాయి.అయితే ఈ కమిటి పగ్గాలను రిజర్వేషన్ల నేపథ్యంలో మహిళలకు కేటాయించినట్లు సమాచారం.మరో దశలో మార్కెట్ కమిటి నియామకం జరగనున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి



పాలకమండలి లేక గాడితప్పుతున్న పాలన! బూజుపట్టిన చైర్మెన్ ఛాంబర్: ఆవరణలో మద్యం బాటిల్స్

# తుమ్మా విజయకుమార్‌రెడ్డి విచారణకు సహకరించకపోయినా చర్యలు తీసుకోవచ్చు

### - ఎసిబి అధికారులకు స్వేచ్ఛనిచ్చిన హైకోర్టు

విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి: ఐ అండ్ పీ ఆర్ పూర్వ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డిపై అవినీతి ఆరోపణలతో ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తుకు సహకరించకపోతేడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు ఆ శాఖ అధికారులకు స్వేచ్ఛనిస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది. ఎప్పుడు అవసరమైతే అప్పుడు దర్యాప్తునకు సహకరిస్తానని విజయకుమార్‌రెడ్డి తరపు న్యాయవాది ఇచ్చిన హామీని నమోదు చేసింది.ముందస్తు బెయిలు పిటీషన్‌ను పరిష్కరించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లిఖార్జునరావు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. వైకాపా హయాంలో ప్రకటనల జారీ,బిల్లుల చెల్లింపుల్లో ఒక ప్రచురణ, ప్రసార సంస్థకు దోచిపెట్టేలా తుమ్మా విజయకుమార్‌రెడ్డి వ్యవహరించారంటూ ఏపీ మీడియా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఢిల్లీబాబు రెడ్డి ఏసిబీకి ఫిర్యాదు చేశారు. ప్రాథమిక విచారణ .జరిపిన ఏసిపి విజయ్‌కుమార్‌రెడ్డిని ప్రధాన నిందితునిగా పేర్కొంటూ కేసు నమోదు చేసింది.ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో ఏసిబీ తరపున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ,దర్యాప్తునకు సహకరించేలా పిటీషనర్‌ను ఆదేశించాలన్నారు. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి.ముందస్తు బెయిలు పిటీషన్‌ను పరిష్కరిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

# ప్రధాని అమరావతి సభకు వైద్య ఆరోగ్య శాఖ విస్తృత వైద్య సేవలు

**ప్రధాని అమరావతి సభకు వైద్య ఆరోగ్య శాఖ విస్తృత వైద్య సేవలు** విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి: వైద్య సేవల ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఇతర ఉన్నతాధికారులతో వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ సమీక్షను నిర్వమించారు.ఈ సందర్భంగా అధికారులకు మంత్రికి పలు అంశాలు వివరించారు.పర్యటన ఏర్పాట్లులో భాగంగా 30 వైద్య బృందాలు, అంబులెన్సులు, 3 తాత్కాలిక ఆసుపత్రులుఎమెర్జెన్సీ స్పందనకు పూర్తి స్థాయి ఏర్పాట్లుచేసామన్నారు. సభకు హాజరయ్యే ప్రముఖులు, అతిథులు, ప్రజానీకం కోసం వైద్య సేవలందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసిన వైద్య,ఆరోగ్య శాఖ వివిధ ప్రాంతాల్లో సూపర్ స్పెషాలిటీ, స్పెషాలిటీ వైద్యులతో కూడిన 30 వైద్య బృందాల ఏర్పాటుపలు చోట్ల అందుబాటులో అడ్వాన్స్‌డ్ లైఫ్ సిస్టమ్స్ తో కూడిన 6 అంబులెన్సులు, బేసిక్ లైఫ్ సిస్టమ్స్ కూడిన మరో 21 అంబులెన్సులువిమానాశ్రయం, హెలీప్యాడ్, కాన్వాయ్ మార్గం, గ్యాలరీలు,పార్కింగ్ ప్రాంతాల్లో అంబులెన్సులతో కూడిన వైద్య బృందాలుసభాస్థలి ప్రాంతంలో ఒక్కోటి 10 పడకలతో కూడిన 3 తాత్కాలిక ఆసుపత్రులు అదనంగా అందుబాటులో 20 మెడికల్ క్యాంపులు 10 పడకల ఈ ఆసుపత్రులలో కార్డియాక్ డిఫిబ్రిలేటర్, గ్లూకో మీటరు, ఇసిజి మెషీన్, ఆక్సిజన్ సిలిండర్, నెబ్యులైజర్ వంటి 11 పరికరాలతో పాటు అందుబాటులో మందులు సభకు హాజరయ్యే వారికి మజ్జిగ, ఒఆర్‌యస్ ద్రావకం ప్యాకెట్లను అందించడానికి ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లతో కూడిన 31 బృందాల నియామకం చేసినట్లు అధికారులు వివరించారు

# భద్రత మరింత పటిష్టం! అలిపిరి వద్ద ప్రత్యేకంగా ఎపిఎస్‌పి చెక్‌పోస్టు


### తిరుమలకొచ్చే అన్ని మార్గాల్లో నిరంతర తనిఖీ - ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ యాత్రాస్థలంగా, ఆధ్యాత్మిక్షేత్రంగా విరాజిల్లుతున్న తిరుపతినగరంతోబాటు హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో భద్రతను మరింతగా పటిష్టంచేసేదిశగా తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చే అన్ని ప్రవేశ మార్గాల్లో వాహనాలను, భక్తును క్షుణ్ణంగా నిరంతరం తనిఖీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే తిరుపతి అలిపిరిలో సప్తగిరి తనిఖీ కేంద్రం ఉండగా అదనంగా కొత్తగా ఏపిఎస్‌పి చెక్‌పోస్టును ఏర్పాటుచేయాలని కూలంకుషంగా చర్చించి నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల తిరుమలకు అసాంఘిక శక్తులు, నిషేధిత పదార్థాలు తీసుకురాకుండా నియంత్రించడమేగాక పూర్తిగా తిరుమలను భద్రతావలయంలో ఉంచేందుకు దోహదపడుతుంది. ప్రస్తుత పరిణామాలు, పరిస్థితుల్లో తిరుపతి,తిరుమల భద్రతపై జిల్లా పోలీసుయంత్రాంగం కఠినమైన నిర్ణయాలు తీసుకుని అమలుచేయాలని భావించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆధ్వర్యంలో అదనపు ఎస్పీలు ఐ.రామకృష్ణ, రవిమనోహరచారి, డిఎస్పీలు భక్తవత్సలం, రామకృష్ణాచారి, రవీంద్రారెడ్డి, సిఐలు పిఎస్ రామకిశోర్, మురళీమోహన్‌రావు, ఇంటెలిజెన్స్,విజిలెన్స్ అధికారులుతో సమావేశమయ్యారు. అందరి అభిప్రాయాలుతో భద్రతావిషయంలో ముందుకు వెళ్ళనున్నారు. ఇప్పటికే తిరుమల,తిరుపతిలో భద్రతను పటిష్టంచేసి 24గంటలూ డేగకళ్ళతో పహారాకాస్తున్నారు. ఇంకా తిరుపతిలో 24గంటలూ యాత్రికుల రాకపోకలతో కిటకిటలాడుతోంది. అయితే ఇకపై అర్ధరాత్రి దాటిన తరువాత అనుమానాస్పదంగా సంచరించే, కొత్తవ్యక్తులపై మరింత నిఘా ఉంచి వారి వేలిముద్రలు తీసుకునేందుకు పోలీసులు అడుగులు వేస్తున్నారు. తిరుపతి,తిరుమలలో నిత్యం తనిఖీలు చేయాలని, అనధికారిహాకర్ల భరతం పట్టాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశించారు. తిరుమలకొండదిగువన 3 సిసికెమెరాలు, కొండకు వేళ్ళేమార్గంలో 3 సిసికెమెరాలు ఏర్పాటుచేసి 24గంటలూ పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాల మధ్య సమాచారం ఉంటే నేరస్తుల కదలికలను పసిగట్టి పట్టుకోవడం సులభమవుతుందన్నారు. కీలక ప్రదేశాల్లో నిరంతరం తనిఖీలు తప్పవన్నారు.

# నల్లమలలో అనారోగ్యంతో పెద్దపులి మృతి

## పులిమృతిపై అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తాం

### ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ



**ఆత్మకూరు,మే01,ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు రేంజ్‌లో గుమ్మడాపురం బీట్ సమీపంలో ఆనారోగ్యంతో పెద్దపులి మృతి చెందడం జరిగిందని ఆత్మకూరు వన్యప్రాని డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ గురువారం వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా డిప్యూటి డైరెక్టర్ మాట్లాడుతూ పెద్దపులి మృతిపై అన్ని విదాలుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఫోర్ఎక్స్ ల్యాబ్ ద్వారా వివరాలను వెల్లడిస్తామని మీడియాకు తెలిపారు. ఈ పులి నెలరోజుల క్రితం మృతి చెందిన్నట్లు తెలిపారు. 30వతేది సాయంత్రం పులి మృతి చెందిన సమాచారం రావడంతో వెంటనే తమ సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకోవడం జరిగిందని గుర్తు చేశారు. వెంటనే ఈ విషయాని రాష్ట్ర అటవీశాఖ ఉన్నతాధికారులకు ఎన్‌టిసిఎ పెద్దపులుల సంరక్షణ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. పెద్దపులి మృతి చెందిన ప్రదేశానికి వెళ్లి పులి యొక్క ఎముకలు, గోర్లు వాటికి సంబందించిన చర్మం స్వాదీనం చేసుకోని వన్యప్రానుల వెటర్నరి సిబ్బందితో కలసి వాటి నమునాలను సేకరించి ఫోర్ఎక్స్ ల్యాబ్‌కు పంపించే విదంగా చొరవ తీసుకున్నామన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతిపై అన్ని విదాలుగా దర్యాప్తు చేసి ఫోర్ ఎక్స్ వివరాలను పూర్తి స్థాయిల అందిస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు రూ.17లక్షలు విరాళం



**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. గురువారం ఉదయం టిటిడి ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన వారాహి చలనచిత్రం వ్యవస్థాపకుడు, సినీనిర్మాత సాయికూరపాటి 17లక్షలు రూపాయలు డిడిలను విరాళంగా ఇచ్చారు. ఈ విరాళాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి దాత అందించారు. భక్తులకు మధ్యాహ్నం భోజనం వడ్డించేందుకు వినియోగించాలని దాత కోరారు. కాగా తిరుమలలో అన్నప్రసాదం భవనంలో భక్తులకు ఒకరోజు వితరణకు 44లక్షలు రూపాయలు టిటిడి వెచ్చిస్తోంది. ఈ ఖర్చును కొందరుదాతలు తమ పుట్టినరోజు, పెళ్ళిరోజు, ఇంకా వారికి ఇష్టమైన రోజు వారివారి ఆర్థిక స్థోమతను బట్టి ఒకపూటకు అయ్యే ఖర్చును విరాళాల రూపంలో అందిస్తుండటం అభినందనీయం.

## వెంకన్న దర్శనంతో అందరికీ మంచి జరగాలి



**తిరుమల,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం తెలంగాణ ఎంఎల్‌సి సుంకరిరాజు, ఎంపి అప్పలనాయుడు వేర్వేరుగా తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కొబ్బరికాయలు నాణ్యత బావుందా?

### - డాలర్లు,అగరబత్తుల అమ్మకాలు ఎలా ఉన్నాయి!

### - భక్తులతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనం కోసం వచ్చిన మీరు ఆలయం వెలుపల అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకోవడం ఉంటుందని, కౌంటర్లో విక్రయిస్తున్న కొబ్బరికాయలు నాణ్యత బావున్నాయా అంటూ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భక్తులను పలకరించారు. కొబ్బరికాయలు పరిమాణం, నాణ్యతను ఆయన ఆకస్మికంగా గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. ఆలయానికి ఎదురుగా ఉన్న టిటిడి ప్రచురణల విక్రయశాలను తనిఖీ చేశారు. ఇక్కడ కొబ్బరికాయల విక్రయాల కౌంటర్‌లో కొబ్బరికాయల నాణ్యత పరిశీలించారు. ఇటీవల కొబ్బరికాయలు చిన్నవిగా ఉండటం, అఖిలాండం వద్ద సమర్పించుకున్న కొన్ని లోపల కుళ్ళిపోయినట్లు ఉండటంతో భక్తుల ఫిర్యాదుతో ఆయన తనిఖీలు చేపట్టారు. కొబ్బరికాయలు నిర్ధేశిత పరిమాణంలో ఉన్నాయా అనేది స్వయంగా పరిశీలించడంతో కౌంటర్లో సిబ్బంది మరింత అప్రమత్తమయ్యారు. ఇక్కడే భక్తులను పలకరించి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అలాగే టిటిడి అగరబత్తీల విక్రయాలు, పంచగవ్యఉత్పత్తుల విక్రయాలుపై కూడా గమనించారు. డాలర్ల కౌంటర్‌లను తనిఖీ చేసి అమ్మకాలపై ఆరా తీశారు. భక్తులకు సంయమనంతో సేవలందించి,ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, ఏదేని సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో విఎస్ఒ అల్లంసురేంద్ర, అదనపు ఇఒ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. కొబ్బరికాయల నిల్వను పరిశీలించారు. వేసవిసెలవుల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లుచేసుకోవాలన్నారు.

## తిరుపతిలో ఆన్‌లైన్ మోసం

**తిరుపతి,మే 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆన్‌లైన్‌లో స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడి పెడితే రెండింతలు అవుతుందని నమ్మించిన మోసగాళ్ళు ఓ బిటెక్ విద్యార్థి సైబర్‌నేరస్తుల వలలో పడ్డాడు. ఏకంగా తన తల్లిఅకౌంట్‌నుండి 6లక్షలు రూపాయలు పెట్టుబడిగా పెట్టి మోసపోయాడు. దీనిపై తిరుపతి రూరల్ ఎంఆర్‌పల్లి సిఐ చిన్నగోవిందు కేసునమోదు చేశారు. చంద్రగిరి కొప్పరవాండ్లపల్లికి చెందిన మెకానికల్ డిప్లొమో విద్యార్థి స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడి పెడితే అదిక లాభాలు వస్తాయని ఫేక్‌యాప్ ద్వారా వాట్సాప్‌లింక్ కు అతని తల్లి అకౌంట్ నుండి 6,56,607రూపాయలు లావాదేవీలుగా పెట్టుబడి పెట్టాడు. లాబాలు వచ్చిన సొమ్మును డ్రా చేసుకోవడానికి మరో 10లక్షలు రూపాయలు జమచేయాలని సైబర్‌నేరస్తుడు నమ్మించాడు. అప్పటికే మోసపోయినట్లు గుర్తించిన విద్యార్థి 1930కి ఫిర్యాదు చేయడంతో బాగోతం వెలుగుచూసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పుణ్యక్షేత్రాల్లో భద్రతా లోపాలపై కేంద్ర హోం మంత్రికి ఎంపి గురుమూర్తి ఫిర్యాదు



ఎంపీ మద్దెలగురుమూర్తి

**వెంకటగిరి, మే 1, ప్రభాతవార్త** రాష్ట్రంలోని ముఖ్యమైన దేవాలయాల్లో పరిపాలన లోపాలు, తరచూ జరుగుతున్న భద్రతా వైఫల్యాలపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని ఎంపీ డా.మద్దిల గురుమూర్తి కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి మరోసారి లేఖ రాశారు. విశాఖపట్నం జిల్లా సింహాచలం దేవాలయంలో చందనోత్సవం సందర్భంగా గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని గూర్చి ఆయనకి ఈ లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. గోడ నిర్మాణంలో సరైన ఇంజనీరింగ్ పద్ధతులు పాటించకపోవడం, నాణ్యత లేని మెటీరియల్ ఉపయోగించడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎంపీ ఈ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు పుణ్యక్షేత్రాలలో ఇటీవల జరిగిన సంఘటనలని ఈ లేఖ ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

శ్రీకాకుళం జిల్లా శ్రీకూర్మంలోని శ్రీ కూర్మనాథ స్వామి ఆలయంలో భక్తులు పవిత్రంగా బావించే అరుదైన నక్షత్ర తాబేళ్ల అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం, పోస్టుమార్టం చేయకుండానే వీటి దహనం చేయడం చట్టాలను, సంప్రదాయాలను ఉల్లంఘించడమే అని తెలిపారు. తిరుమలలో భద్రతా వ్యవస్థ పూర్తిగా తలకిందులైందని, జనవరి 8న వైకుంఠ ద్వార దర్శన కౌంటర్ల క్యూ లైన్లలో జరిగిన దురదృష్టకరమైన తొక్కిసలాట తర్వాత కూడా టీటీడీ పరిపాలనలో ఎలాంటి మార్పు రాకపోవడం బాధాకరం అన్నారు. ఇటీవల కాలంలో మూడంచెల భద్రతా వ్యవస్థను దాటి ఒక భక్తుడు పాద రక్షలతో సింహ ద్వారం వరకు వెళ్లడం వ్యవస్థ లోని లోపాలు కొట్టొచ్చి నట్లు కనపడుతున్నాయని తెలిపారు. అలాగే టిటిడి గోశాలలో 100 కంటే ఎక్కువ గోవులు మరణించిన ఘటన గురించి ప్రస్థావిస్తూ గోశాల నిర్వహణలో నిర్లక్ష్యం, గోవులకి నాణ్యతలేని దాణా అందించడం, వైద్య సేవల లోపం, అజాగ్రత్త వెరసి గోవుల మరణానికి కారణమయ్యాయని ఇవన్నీ కూడా పాలనా విఫలమయింది అనేందుకు నిదర్శనాలని ఈ లేఖలో పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో భద్రతా వైఫల్యాలపై వెంటనే ప్రత్యేక విచారకు ఆదేశించాలని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు, భద్రతను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరమని ఎంపీ కోరారు.

త భారత దేశం యొక్క ఆధ్యాత్మిక వారసత్వాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని ఈ సందర్భంగా ఎంపీ గురుమూర్తి తెలియజేశారు.

# జింబాబ్వేపై బాంగ్లాదేశ్ ప్రతీకారం

### రెండో టెస్టులో 106 పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో తొలి టెస్టులో ఎదురైన ఓటమికి బంగ్లాదేశ్ ప్రతీకారం తీర్చుకుంది. ఛటోగ్రామ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో జింబాబ్వేను ఇన్నింగ్స్ 106 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ జట్టును చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే తమ మొదటి ఇన్నింగ్స్‌లో 227 పరుగులకు ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో సీన్ విలియమ్స్ 67 పరుగులు, నిక్ వెల్చ్ 54 పరుగులతో అర్థ సెంచరీలు చేసి రాణించారు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో స్పిన్నర్ తైజుల్ ఇస్లాం 6 వికెట్లు పడగొట్టి జింబాబ్వే పతనాన్ని శాసించాడు. అతడితో పాటు, నయీమ్ హసన్ 2 వికెట్లు, తాంజిమ్ ఒక్క వికెట్‌ను సాధించారు. అనంతరం బంగ్లాదేశ్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 444



పరుగుల భారీ స్కోరు సాధించింది. బాంగ్లా బ్యాటర్లలో షాద్మాన్ ఇస్లాం 120 పరుగులు, మెహిదీ హసన్ మీరాజ్ 104 పరుగులతో అద్భుతమైన సెంచరీలు సాధించి చెలరేగిపోయారు. వారిద్దరితో పాటు, ముష్ఫికర్ రహీం 40 పరుగులు, మోనిమల్ 33 పరుగులు, షకీబ్ 41 పరుగులతో రాణించారు. జింబాబ్వే బౌలర్లలో విన్సెంట్ మసెకేసా 5 వికెట్లు పడగొట్టగా, ముజారబానీ, వెల్లింగ్టన్ మసకడ్జా బెన్నట్ తలా వికెట్ సాధించారు. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా జింబాబ్వే ఆట తీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. బంగ్లా బౌలర్ల ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 111 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా బౌలర్లలో మెహదీ హసన్ 5 వికెట్లుతో రెచ్చిపోగా, తైజుల్ ఇస్లాం 3 వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే బ్యాటర్లలో బెన్ కుర్రాన్ 46 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ విషయంతో రెండు టెస్టుల సిరీస్‌ను 1-1తో బంగ్లాదేశ్ సమం చేసింది.

ఆట



# జూన్ 12 నుండి మహిళల వరల్డ్ కప్

### మొత్తం 12 జట్లు, 33 మ్యాచ్‌లు.. లండన్‌లో ఫైనల్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది జరుగనున్న వుమెన్స్ టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌ను జులై 5న చారిత్రాత్మక లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరుగనున్నది. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గురువారం ప్రకటించింది. ఈ టోర్నీలో 12 జట్లు పాల్గొంటాయి. జూన్ 12 నుంచి మొదలయ్యే వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో మొత్తం 33 మ్యాచులు జరుగనున్నాయి. 2017 వుమెన్స్ వన్డే ప్రపంచ కప్ ఫైనల్ సైతం లార్డ్స్‌లో జరిగింది. టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఓల్డ్ ట్రాఫోర్డ్, హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్, ఓవల్, హాంప్‌షైర్ బౌల్, బ్రిస్టల్‌కౌంటీ గ్రౌండ్‌లలో జరుగనున్నాయి.టోర్నమెంట్‌లోని జట్లను రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్ రౌండ్ మ్యాచ్‌ల తర్వాత నాకౌట్ మ్యాచులు జరుగుతాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌తో సహా ఎనిమిదిజట్లు అర్హత టీ20 ప్రపంచకప్‌కి అర్హత సాధించాయి. మిగతా నాలుగు జట్లకు క్వాలిఫైయర్ పోటీలు నిర్వహించనున్నారు. ఐసీసీ అధ్యక్షుడు జై షా మాట్లాడుతూ అన్ని జట్లకు బ్రిటన్‌లో అభిమానుల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. 2017లో లార్డ్స్‌లో జరిగిన మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లో స్టేడియం కిక్కిరిసిపోయిందని ఫైనల్‌కు ఇంతకంటే మంచి వేదిక లేదన్నారు. టోర్నమెంట్‌కు సిద్ధమవడంపైనే దృష్టిని కేంద్రీకరించినట్లు తెలిపారు. ఆస్ట్రేలియాఇంగ్లాండ్ మధ్య జరిగిన 2020 టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌ను చూసేందుకు మెల్‌బోర్న్‌లో రికార్డు స్థాయిలో 86,174 మంది ప్రేక్షకులు వచ్చారు. ఆ తర్వాత కేప్ టౌన్ (2023), దుబాయి (2024) టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లల సమయంలోనూ స్టేడియాలు ప్రేక్షకులతో నిండిపోయాయి. కాగా ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఇంగ్లాండ్ మహిళల జట్టు కెప్టెన్‌గా నాట్ సివర్ బ్రంట్‌ను ఎంపిక చేసింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో నాట్ సివర్ ముంబయి ఇండియన్స్ తరఫున బరిలోకి దిగింది. హీథర్ నైట్ స్థానంలో మహిళల ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది. తొమ్మిది సంవత్సరాలు జట్టు కెప్టెన్‌గా కొనసాగింది.

# ప్లేఆఫ్స్ నుంచి చెన్నై ఔట్

### ఆర్‌సిబి, కెకెఆర్, రాజస్థాన్, గుజరాత్‌లకు కొత్త టెన్షన్






**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, 18వ సీజన్‌లో అధికారికంగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్లేఆఫ్స్ రేసుకు దూరమైంది. ఇప్పటి వరకు చెన్నై 10 మ్యాచ్‌లు ఆడగా కేవలం రెండు మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. లీగ్ దశలో చెన్నై మరో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచినా, ఓడినా కూడా ఇప్పుడు చెన్నైకి వచ్చిన నష్టం లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఉంటామా ఉండమా అన్న టెన్షన్ ఇప్పుడు చెన్నైకి లేదు. ఈ సమయంలో మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన చేసే ఛాన్స్ ఉంది. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి దూరం కావడంతో కనీసం మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో గెలవాలనే పట్టుదలతో ఉంది. అదే జరిగితే అప్పుడు మిగిలిన జట్ల ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు దెబ్బతింటాయి. ఈ నెల 3న ఆర్‌సీబీతో, 7న కేకేఆర్‌తో, 12న రాజస్థాన్‌తో, 18న గుజరాత్‌తో చెన్నై సూపర్ కింగ్స్ ఆడనుంది. ఈ మ్యాచ్‌ల్లో గనుక చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధిస్తే అది ఆయా జట్ల ప్లేఆఫ్స్ అవకాశాల పై ప్రభావం చూపించవచ్చు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడింది. 7 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. 14 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇంకో నాలుగు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో కనీసం రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా కూడా ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ప్లేఆఫ్స్‌కు చేరుకుంటుంది. అయితే ఇక్కడ ఆర్‌సీబీకి చెన్నైతో మ్యాచ్ కీలకం కానుంది. ఫైనల్ చేరుకునేందుకు టాప్2 జట్లకు రెండు అవకాశాలు ఉంటాయి. అదే 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లకు ఇలాంటి అవకాశం ఉండదు. టాప్2తో ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టాలంటే చెన్నైని ఆర్‌సీబీ ఓడించాల్సి ఉంటుంది. ఇక కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడింది. కేవలం నాలుగు మ్యాచ్‌ల్లోనే గెలిచింది. ఓ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా ఆ జట్టు ఖాతాలో 9 పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశలో మరో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనే విజయం సాధిస్తేనే ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. ఇందులో చెన్నైతో మ్యాచ్ కూడా ఉంది. చెన్నైతో మ్యాచ్‌లో కేకేఆర్ ఓడిపోతే ఆజట్టు ప్లేఆఫ్స్ అవకాశాలను గట్టిగానే ప్రభావితం చేస్తుంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు రాజస్థాన్ 10 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌ల్లోనే గెలిచింది. ఆ జట్టు ఖాతాలో ఆరు పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశలో ఆ జట్టు ఇంకో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో గెలిస్తే ఆ జట్టు ప్లేఆఫ్స్ రేసులో ఉంటుంది. అయితే అది మిగిలిన జట్ల సమీకరణాలపై ఆధారపడి ఉంది. చెన్నైతో మ్యాచ్‌లో ఆర్ఆర్ ఓడిపోతే ఆ జట్టు ఇంటి ముఖం పట్టాల్సిందే. గుజరాత్ టైటాన్స్ ఇప్పటి వరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఇంకో 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో కనీసం మూడు మ్యాచ్‌లు గెలిస్తే ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ఆ జట్టు ప్లేఆఫ్స్‌లో అడుగుపెడుతుంది. అయితే టాప్2లో నిలవాలంటే మాత్రం చెన్నైతో మ్యాచ్ కూడా గుజరాత్ కు కీలకమే.

# బాక్సింగ్ టోర్నీలో ఛాంపియన్‌గా భారత్

**న్యూఢిల్లీ:** ఆసియా జూనియర్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా భారత్ నలిచింది. టోర్నీలో అండర్-15 విభాగంలో భారత్ బాక్సర్లు ఏకంగా 25 పతకాలతో అదరగొట్టారు. ఇందులో 11 సర్వర్ణాలు, 3 రజతాలు, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. ఫలితంగా ఈ విభాగంలో భారత్ ఓవరాల్‌గా ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. బాలికల విభాగంలో భారత్ బాక్సర్లు కోమల్ (33 కేజీలు), ఖుషీ (35 కేజీలు), తమన్నా (37 కేజీలు), సువీ (40 కేజీలు), మిల్కీ (43 కేజీలు), ప్రిన్సీ (52 కేజీలు), నవ్య (58 కేజీలు), సునైనా (61 కేజీలు), తృష్ణ (67 కేజీలు), వన్షిక (ప్లస్ 70 కేజీలు)తో బంగారు పతకాలు సంపాదించుకున్నారు. బాలుర విభాగంలో సంస్కార్ వనోద్ (35 కేజీలు) స్వర్ణ పతకాన్ని సాధించాడు. అలాగే బాలుర విభాగంలో రుద్రాక్ష్ (46 కేజీలు), అభిజిత్ (61 కేజీలు), లక్ష్యయ్ (64 కేజీలు) ఫైనల్లో ఓడపోయి రజత పతకాలు దక్కించుకున్నారు.



# టైటిల్ రేస్‌లో గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** సూపర్బెట్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నీలో ఇండియా గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద టైటిల్ రేసులో నిలిచాడు. పోలాండ్‌లోని వార్సా వేదికగా జరగుతున్న బ్లిట్జ్ సెక్షన్లో ఆరంభంలో నిరాశపరిచినా తర్వాత మెరుగ్గా ఆడిన ప్రజ్ఞా ఫస్ట్ ఆఫ్ ముగిసే సరికి 9 గేమ్స్‌లో 5.5 పాయింట్లు సాధించాడు. దాంతో మొత్తంగా 15.5 పాయింట్లతో ఓవరాల్ జాబితాలో రెండో స్థానానికి దూసుకొచ్చాడు. ఈ మెగా టోర్నీలో తొలి రెండు రోజులు ర్యాపిడ్ గేమ్స్‌లో ఇండియా గ్రాండ్ మాస్టర్ బాగా ఆడలేకపోయినా తదుపరి మొదలైన బ్లిట్జ్ విభాగంలో మాత్రం తన మార్కు ఎత్తులు వేస్తూ ప్రత్యర్థులపై పైచేయి సాధించాడు. బ్లిట్జ్ తొలి రెండు గేమ్స్‌లో డేక్స్ బొగ్డాన్ (రొమేనియా), లెవోన్ అరోనియన్ (అమెరికా) చేతిలో ఓడినప్పటికీ తర్వాత వరుసగా అలీరెజా ఫిరౌజా (ఫ్రాన్స్), మ్యాగ్జిమ్ లాగ్రావ్ (ఫ్రాన్స్), వాసెలిన్ తొపలోవ్ (బల్గేరియా), తన టీమ్ మేట్ అరవింద్ చిదంబరం, డేవిడ్ గావ్రిలెస్కు (రొమేనియా)పై విజయం సాధించాడు.



మరోవైపు ర్యాపిడ్‌లో సంయుక్త ఆధిక్యంలో నిలిచిన అరవింద్ బ్లిట్జ్ మొదటి నాలుగు రౌండ్లలో 2.5 పాయింట్లు నెగ్గి ఆకట్టుకున్నాడు. కానీ, తర్వాతి ఐదు గేమ్స్‌లో కేవలం ఒక పాయింట్తోనే పరిమితమయ్యాడు. దాంతో 14.5 పాయింట్లతో మరో ఇద్దరితో కలిసి సంయుక్తంగా మూడో స్థానంలో ఉన్నాడు.

# జిఎస్‌టి వసూళ్లు ఆల్‌టైమ్ రికార్డు

**న్యూఢిల్లీ, మే 1:** వస్తు, సేవల పన్ను 'జిఎస్‌టి' వసూళ్లలో సరికొత్త రికార్డు నమోదైంది. ఏప్రిల్ నెలలో రూ.2.37 లక్షల కోట్లు జిఎస్‌టి రూపంలో వసూలైనట్లు కేంద్రం గురువారం వెల్లడించింది. గతేడాది ఏప్రిల్ నెలలో ఈ మొత్తంగా రూ.2.10 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం కాగా, తాజాగా ఆ రికార్డు బద్దలైంది. 2017 జులై 1 నుంచి జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తర్వాత అత్యధిక వసూళ్లు నమోదైన నెలగా 2025 ఏప్రిల్ నిలిచింది. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే జిఎస్‌టి వసూళ్లు 12.6 శాతం మేర పెరగడం విశేషం. అంతకుముందు నెలలో జిఎస్‌టి వసూళ్లు 1.96 లక్షల కోట్లుగా నమోద య్యాయి. ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా రూ.1.9 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ మొత్తం 10.7 శాతం



మేర పెరిగింది. దిగుమతైన వస్తువులపై వేసే జిఎస్‌టి ద్వారా వచ్చే ఆదాయం 20.8 శాతం మేర పెరిగి రూ.46,913 కోట్లకు పెరిగింది. రూ.27,341 కోట్ల రిఫండ్లు జారీ తర్వాత నికర జిఎస్‌టి వసూళ్లు 9.1 శాతం వృద్ధితో రూ.2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

# టెస్లాకు కొత్త సిఇఒ! స్పందించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మే 1:** ట్రంప్ ప్రభుత్వంలో కీలకంగా మారిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ను టెస్లా సిఇఒ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోంది. కొత్త వ్యక్తి నియామకం కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో దిగ్గజ వ్యాపారవేత్తగా ఎదిగిన ఎలాన్ మస్క్ ట్రంప్ ప్రభుత్వంలో సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన 'డోజ్' సారథిగా పని చేస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నిల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం కోసం శ్రమించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు కీలక పదవి దక్కింది. అయితే ట్రంప్ పరిపాలనలో మస్క్ అధిక ప్రమేయం ఉందనే వాదనలతో పెద్దఎత్తున విమర్శలు ఎదుర్కొన్నారు. ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ ట్రంప్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నారని, ఇందులో మస్క్ కీలక పాత్ర పోషించారని విమర్శలు వచ్చాయి. రాజకీ యాల్లో అధిక జోక్యంతో ఈ కుబేరుడు తన



వ్యాపారాలను పట్టించుకోవడం లేదని పెట్టుబడి దారులపై ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఫలితంగా టెస్లా విక్రయాలు గణనీయంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో మస్క్‌ను తప్పించి వేరొకరికి ఆ బాధ్యతలు అప్పగించాలని బోర్డు సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. టెస్లా ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాల్లో పెద్దఎత్తున నష్టాల్ని మూటగట్టుకుంది. లాభంలో 71శాతం క్షీణత నమోదు చేసుకుంది. టెస్లా ఆదాయ వ్యవహారాలపై నిర్వహించిన సమావేశంలో కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. ట్రంప్ పరిపాలనకు తాను కేటాయించే సమయాన్ని గణనీయంగా తగ్గించుకుంటానని, తన కంపెనీలు నడిపేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తానని మస్క్ తెలిపినట్లు తెలిసింది. టెస్లా సంస్థకు వేరొక సిఇఒను నియమించాలని బోర్డు భావిస్తోందని, అందుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయన్న వార్తలను ఎలాన్ మస్క్ కొట్టిపారేశారు.

# కమర్షియల్ సిలిండర్ ధర తగ్గింపు..

**న్యూఢిల్లీ, మే 1:** హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర తగ్గింది. ఒక్కోసిలిండర్‌పై రూ.14.50 తగ్గిస్తున్నట్లు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ప్రకటించాయి. అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా ఈ సవరణ చేపట్టాయి. ఇంట్లో వినియోగించే సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పూ లేదు. మరోవైపు విమాన ఇంధన ధరలనూ చమురు కంపెనీలు తగ్గించాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో లీటరుకు 4.4 శాతం మేర తగ్గించాయి. అంటే



రూ.3,954 మేర తగ్గింది. దీంతో కిలోలీటర్ 85,486.80కు దిగొచ్చింది. ఏప్రిల్ 1న కూడా ఎటిఎఫ్ ధరల్ని 6.15 శాతం మేర చమురు కంపెనీలు తగ్గించాయి. ఎటిఎఫ్ ధరలు తగ్గడం వరుసగా ఇది రెండోసారి. తగ్గిన ధరలతో ఆ మేర విమానయాన సంస్థలకు ప్రయోజనం చేకూరనుంది.

# రూ.2వేలు తగ్గిన పసిడి ధరలు

**ముంబై, మే 1:** అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్లో ఆల్‌టైమ్ గరిష్టానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. గురువారం ఒక్క రోజు 10 గ్రాముల పసిడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. దీంతో 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర



రూ.2,180 తగ్గి రూ.95,730గా పలికింది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. అటు అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడయింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కనిపించడం, డాలర్ విలువ బలపడుతుండడంతో బంగారం గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడనున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ మార్కెట్లో బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12వేల కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4వేల కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16వేల కోట్లుగా ఉండొచ్చని ఆలిండియా జ్యుయెల్లర్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.

# వోక్స్‌వ్యాగన్ నుంచి 7వేల ఉద్యోగులు ఔట్!

**న్యూఢిల్లీ, మే 1:** యూరప్‌లోని అతిపెద్ద వాహన తయారీ సంస్థగా పేరున్న వోక్స్‌వ్యాగన్ పునర్నిర్మాణ ప్రయత్నంలో భాగంగా 7వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటిం చింది. కంపెనీకి అనుబంధ సంస్థగా ఉన్న కారియాడ్ సాఫ్ట్‌వేర్ విభాగంలో అధికంగా ఈ లేఆఫ్స్ ప్రభావం పడనుంది. దిగుమతి చేసుకున్న వాహనాలపై అమెరికా సుంకాలు, యూరోపియన్ యూనియన్ కర్బన ఉద్గారాల లక్ష్యాలకు సంబంధించిన జరిమానాల కారణంగా 2025 మొదటి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 40శాతం తగ్గిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. దిగుమతి చేసుకున్న ఆటోమొబైల్స్‌పై అమెరికా 25శాతం సుంకం విధించింది. ఇది వోక్స్‌వ్యాగన్ మెక్సికో యూనిట్‌లో తయారవుతున్న వాహనాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఇవి దాని యుఎస్ అమ్మకాలలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంది. సుంకాలు పెరగడంతో ఖర్చులు అధిక మయ్యాయి. డిమాండ్ తగ్గిపోయింది. ఇది లాభాలమార్జిన్లపై ప్రభావంచూపింది.




వోక్స్‌వ్యాగన్ కఠినమైన యూరోపియన్ యూనియన్ కర్బన ఉద్గారాల లక్ష్యాలను చేరుకోవడం సవాలుగా మారు తుంది. నిబంధనలు పాటించనం దుకు విధించే జరిమానాల కోసం కంపెనీ 600మిలియన్ యూరోలను కేటాయించింది. ఇది దాని ఆర్థిక దృక్పథాన్ని మరింత దెబ్బతీసింది. ఎలక్ట్రిక్ వెహికల్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో కంపెనీ అనుబంధ సంస్థ కారియాడ్ నిరంతరం జాప్యం చేస్తోంది. ఇది వోక్స్‌వ్యాగన్ ఈవీ లక్ష్యాలను ప్రభావితం చేసింది. ఈ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించడానికి కంపెనీ 200 మిలియన్ యూరోలను కేటాయించింది. ఇది ఉద్యోగాల కోతకు, కార్యాచరణ మార్పులకు దారితీసింది.

# వాణిజ్యం

## అమూల్ పాల ధరలు పైపైకి..

**ముంబై, మే 1:** ప్రతిరోజు ప్రతి ఇంట్లో పాలు అనేది అందరు ఉపయోగించేది. అయితే పసి పిల్లల నుండి ప్రతి ఒక్క వ్యక్తి వరకు పాలు తాగే అలవాటు ఉంటుంది. తాజాగా అమూల్ పాల ధరలు సవరించింది. దీంతో ప్రస్తుతం అముల్ పాలు కొనడానికి మరో 2 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అవును, మదర్ డెయిరీ తర్వాత అమూల్ కంపెనీ కూడా పాల ధరను లీటరుకు రూ.2 పెంచింది. మదర్ డెయిరీ ఏప్రిల్ 30 నుండి పాల ధరలను లీటరుకు రూ.2 సవరించింది ఇంకా మే 1 నుండి కొత్త అముల్ పాల ధరలు అమల్లో ఉంటాయి. అమూల్ బ్రాండ్ పాలను విక్రయించే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్, కంపెనీ పాల కొత్త ధరలు గురువారం అంటే 1 మే 2025 నుండి వర్తిస్తాయని తెలిపింది. దీనికి కంపెనీ కారణం ఏం చెబుతుందని అనే దానిపై వివరణ కూడా ఇచ్చింది. ఢిల్లీఎన్‌సిఆర్, ఉత్తరప్రదేశ్, హర్యానా సహా ఉత్తరాఖండ్, తెలంగాణ మార్కెట్లలో అముల్ పాల కొత్త ధరలు ప్రస్తుతం వర్తిస్తాయని కంపెనీ ప్రతినిధి




తెలిపారు. ఉత్పత్తి ఖర్చులు పెరగడం వల్ల పాల ధరలు పెంచినట్లు పేర్కొంది. గత ఏడాది కూడా ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా పెరిగాయి, దీని వలన పాల ధరలు పెరగాల్సి వచ్చింది. ఈసారి సమ్మర్ కాలం ముందుగానే ప్రారంభమైంది దింతో వేడిగాలులు కూడా మొదలయ్యాయి, ఈ కారణంగా పాడి పాల ఉత్పత్తి తగ్గడం ప్రారంభమైంది. ప్రస్తుతం లీటరు పాల ధర ఎంతకు అమ్ముతున్నారంటే :ఈ రోజు మే 1 నుండి కొత్త రేట్లు అమల్లోకి వచ్చిన తర్వాత అముల్ స్టాండర్డ్, అముల్ బఫెలో మిల్క్, అముల్ గోల్డ్, అముల్ స్లిమ్ ట్రిమ్, అముల్ చాయ్ మజా, అముల్ తాజా అలాగే అముల్ కౌ మిల్క్ ధరలు రూ.2 పెరిగాయి. నేటి నుండి అముల్ ఫుల్ క్రీమ్ పాల ధర లీటరుకు రూ.65 నుండి రూ.67కి పెరిగింది. బల్క్‌వెండెడ్ పాలు (టోన్డ్) ధర లీటరుకు రూ.53 నుండి రూ.55కి పెరిగింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.